నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
1
ఆదివారం | డిసెంబర్ 24, 2023 | www.navatelangana.com

ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ



నవతెలంగాణ-అంబర్‌పేట:
ప్రజలంతా సంతోషంగా ఉండాలని హర్యాన గవర్నర్ బంగారు దత్తాత్రేయ అన్నారు. అనంతరం వైకుంత ఏకాదశి సంధర్భంగా హైదరాబాద్ నగరంలోని పలు దేవాలయాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుని ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని దత్తాత్రేయ కోరుకున్నానన్నారు. భారతదేశం మరియు తెలంగాణ రాష్ట్రం సిరిసంపదలతో వెల్లసిల్లాలని ఆయన కోరుకున్నారు.

నగర ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ విశ్వప్రసాద్‌కు శుభాకాంక్షలు





నవతెలంగాణ-సుల్తాన్ బజార్
నగర ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన విశ్వ ప్రసాద్‌ను ఆయన కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియ జేస్తున్న ట్రాఫిక్ ఏసిపి రత్నం, అబిడ్స్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ఎల్ రవికుమార్ తదితరులు

ముదిరాజులకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్



నవతెలంగాణ-అంబర్‌పేట:
రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం హైదర్ గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందిన వాకిటి శ్రీహరి ముదిరాజ్‌కి మంత్రివర్గంలో చోటు కల్పించి ముదిరాజులకు తగిన న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రంలో 54 శాతం ఉన్న బీసీలకు గత ప్రభుత్వం, కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వక పోవడం శోచనీయమన్నారు. గత ప్రభుత్వ హాయంలో రాజకీయంగా నిర్లక్ష్యానికి గురి కాబడిన ముదిరాజులు బీఆర్ఎస్ పార్టీని ఓడించి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎంతో కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. తమ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇస్తే రానున్న పార్లమెంట్ ఎన్నికలో సైతం కాంగ్రెస్ పార్టీకే మద్దతు పలుకుతామని ఆయన వెల్లడించారు. ముదిరాజ్ యువత సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి రూ. 10వేల కోట్ల నిధులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బిగ్‌బాస్ విన్నర్ పల్లవి ప్రశాంత్‌పై పోలీసులు పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి ఆ ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోళ్ల కరుణాకర్ ముదిరాజ్, అధికార ప్రతినిధి కోటిక రామ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

'హరితహారం పథకంపై విచారణ జరిపించాలి'

ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ అధ్యక్షులు సీహెచ్.రంగయ్య



నవతెలంగాణ-హిమాయత్‌నగర్
గత బీఆర్ఎస్ సర్కార్ పథకాల వైఫల్యాలపై సీఎం ఎ.రేవంత్‌రెడ్డి సర్కార్ దృష్టి సారించిన నేపథ్యంలో బీఆర్ ఎస్ ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసుకున్న "హరితహారం పథకం"పై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ అధ్యక్షులు సిహెచ్. రంగయ్య శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. వందల కోట్ల మొక్కలు నాటామని చెప్పుకుంటున్న గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ స్థాయిలో మొక్కలు నాటి సంరక్షించిన దాఖలా ఎక్కడ కనిపించడం లేదని విమర్శించారు. గడ్డి మొక్కలను హరితహారం మొక్కల లెక్కల్లో చూపారనే ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో హరితహారం పథకం నిజా నిజాలు నిగ్గుతేల్చాలని ఆయన డిమాండ్ చేశారు. హరితహారం కోసం ఖర్చు చేసిన నిధులు, జరిగిన ప్రయోజనంపై ఒక కమిటీ వేసి విచారణ చేపట్టాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ అడ్వైజరీ ప్యానెల్ మెంబర్‌గా అక్కల సుధాకర్

నవతెలంగాణ-హైదరాబాద్
సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ అడ్వైజరీ ప్యానెల్ మెంబర్‌గా అక్కల సుధాకర్ మంచిర్యాల జిల్లాకు చెందిన అక్కల సుధాకర్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ అడ్వైజరీ ప్యానెల్ మెంబర్‌గా నియామకం అయ్యారు. హైదరాబాద్ రీజియన్‌లోని సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేయబడిన ఈ నియామక పత్రాన్ని అక్కల సుధాకర్ అందుకున్నారు. రెండు సంవత్సరాల కాలం పాటు ఈ పదవిలో కొనసాగుతారని ఆ నియామక పత్రంలో పేర్కొన్నారు. ఈసందర్భంగా పలువురు ప్రముఖులు, బంధు మిత్రులు, జర్నలిస్టులు, హైదరాబాద్ తెలంగాణ ఫిలిం ఛాంబర్ కమిటీ అభినందించారు.

'ది డెక్కన్ ఫ్లీ ఎక్సిబిషన్' ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో
బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 1లోని లేబుల్స్ పాప్‌అప్ స్పేస్‌లో 'ది డెక్కన్ ఫ్లీ ఎక్సిబిషన్'ను బిగ్ బాస్ ఫేమ్ ఇనాయ సుల్తానా ప్రారంభించి మాట్లాడారు. డెక్కన్ ఫ్లీ కేవలం ఫ్యాషన్స్‌లోనే కాకుండా నగలు, ఫాబ్రిక్, కొవ్వొత్తుల తయారీ, పాదరక్షలు, ఈవెంట్ డెకర్, ఆహారం, గహాలంకరణ, మరెన్నో డిజైనర్‌లకు గొప్ప దశ్యమానతను అందించాలనే చిన్న ఆలోచనతో పుట్టిందన్నారు. వస్తువులపై మంచి దష్టి ఉన్న వ్యక్తులకు అంటే వారి స్వంత ఉత్పత్తి లేని వ్యక్తులు, కానీ నేత కార్మికులు, డిజైనర్లు, సాధారణ మార్కెట్ నుంచి అద్భుతమైన అంశాలను ఎంచుకునే సామర్థ్యాన్ని కలిగి ఉంటారని తెలిపారు. ఫ్యాషన్ డిజైనర్, ఫాబ్రిక్ స్టోర్స్ వ్యవస్థాపకురాలు రూపారెడ్డి మాట్లాడుతూ రెండు వారాల గొప్ప ప్రయత్నాల తర్వాత, ఈ దక్కన్ ఫ్లీ లేబుల్స్- పాప్ అప్ స్పేస్‌లో దాని డిజైనర్లను ప్రదర్శిస్తోందన్నారు. ప్రజల నుంచి గొప్ప స్పందన వస్తుందని, గొప్ప ప్రయత్నాలతో కూడిన గొప్ప ఆలోచనకు ఇది ఒక ఉదాహర ణగా చెప్పవచ్చున్నారు. ఇది గొప్ప, అద్భుత మైన ఫలితాలను ఇస్తుంది లేదా విజయాన్ని ఇస్తుందని, తద్వారా ప్రతికూల ఆలోచనలు లేవని లేదా వెనుకడుగు వేయకుండా చూసుకోవాలన్నారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్
జిహెచ్ఎంసి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జేఏసీ చైర్మెన్ ప్రొఫెసర్ కోదండరాం, సహకార్ మజూత్ర్ యూనియన్ (ఎఐటీయుసీ) ప్రెసిడెంట్ అదిల్ షరీఫ్ మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ ఉద్యోగులు, కార్మికులకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు అందజేయడంతో పాటు శానిటరీ వర్కర్స్, ఎంటమాలజీ వర్కర్స్, ట్రాన్స్‌పోర్ట్‌వర్కర్స్, వెటర్నరీ వర్కర్స్, యూ బీడీ వర్కర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, జీహెచ్ఎంసీలోని అన్ని విభాగాల కార్మిక ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. త్వరలోనే జీహెచ్ఎంసీ కార్మికుల తరఫున రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు విజయ్ కుమార్ యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, నరసింహారెడ్డి, మంద రవి జగన్మోహన్ రెడ్డి ,రఫీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు వినాలని సీఎం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్
జ్యోతిరావుపూలే భవన్‌లో ప్రజావాణి పేరుతో నేరుగా ప్రజలు సమస్యలు వినాలని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని జాతీయ ఎంబీ సీ సంఘాల సమితి హర్షం వ్యక్తం చేసింది. శనివారం ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ తాజాగా ఓ ప్రకటన చేశారు. ప్రజాభవన్‌కు ప్రజలు అష్టకష్టాలు పడి వివిధ జిల్లాలు నుంచి వెల్లువలా దరఖాస్తులు వస్తున్నా రని తెలిపారు. ప్రజావాణికి ప్రజలు వచ్చే విధంగా జిల్లాలు, నియోజకవర్గాల వారీగా తేదీలు ప్రకటించాలని, దీంతో ఆ తేదీల సందర్భంగా ఆయా జిల్లాల మంత్రులు ప్రజావాణిలో ఉంటే ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని సూచించారు. స్థానికంగా ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్లకు అధికారం ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీరంగనాథ స్వామి దేవాలయ పురానాపూల్ ఆలయంలో విష్ణుమూర్తిని దర్శించుకొని పత్యేక పూజలు నిర్వహించిన టీజీవో హైదరాబాద్ డిస్ట్రిక్ ప్రెసిడెంట్ ఎంబి కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-అంబర్‌పేట



వైకుంఠ ముక్కోటి ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న అనంతరం ఎంపీ జి.రంజిత్ రెడ్డి, టీటీడీ బోర్డు మెంబర్ సీత రంజిత్ రెడ్డి లను సన్మానిస్తున్న ఏఎంసీ డైరెక్టర్ మాణిక్ రావు తదితరులు
నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఏరియా డెంటల్ చారిటబుల్ హాస్పిటల్‌లో తక్కువ ధరకే దంత వైద్యం..







అత్యాధునిక యంత్రాల ద్వారా చికిత్స.. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ కుమార్

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్
దంత వైద్యం ఎంతో ఖరీదైనది దంతాలు తీయాలన్నా, ఇంప్లాంట్ చేయాలన్న ఎంతో ఖర్చుతో కూడుకున్నది. నగరంలో దంత పరీక్షల వైద్యం చేయిం చుకోవాలంటే ఉస్మా నియా దంత కళాశాలలో మాత్రమే ఉచితంగా అందిస్తారు. మిగతా ప్రైవేట్ ఆస్పత్రులలో దంత వైద్యం పొందాలంటే ఎంతో ఖర్చుతో కూడుకున్నది. అయితే ఉస్మానియా దంత వైద్య కళాశాలలో విద్యను పూర్తి చేసుకున్న డాక్టర్ సునీల్ కుమార్, ఆయన సతీమణి డాక్టర్ శ్రీదేవిలు పేదలు పడుతున్న బాధలను చూసిన వారు తక్కువ ఖర్చుతో పేదలకు అన్ని రకాల దంత వైద్య సేవలు అందించాలని నిర్ణయించుకున్నారు. ఏరియా డెంటల్ చారి టబుల్ హాస్పిటల్‌ను నెలకొల్పారు. రూట్ కెనాల్ ట్రీట్మెంట్ నుంచి మొదలుకొని నూతన దంతాలను అమర్చడం, పుచ్చిపోయిన దంతాలను తొలగించడం వంటి వైద్య సేవలను అందిస్తున్నారు. ఆహార భద్రత కార్డు ఉన్నవారికి తక్కువ ధరకే వైద్యం అందిస్తున్నా మని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ కుమార్ చెప్పారు. హనుమాన్ టెక్డిలో 2012లో ఏరియా డెంటల్ చారిటబుల్ హాస్పిటల్‌ను ఏర్పాటు చేశామన్నారు. అత్యాధు నిక యంత్రాల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలని ఉద్దేశంతో హాస్పటల్ ఏర్పాటు చేశామన్నారు. రూట్ కెనాల్ ట్రీట్ మెం ట్, దంతాలను అమర్చటం, దంతాల ఎక్స్ రే, దంతాల సిటీ స్కాన్, సీబీసీటీ వంటి దంతాల పరీక్షలు, అత్యధిక యంత్రాల ద్వారా అతి తక్కువ ధరకే వైద్యం అందిస్తున్నామన్నారు. డెంటల్ ఇంప్లాంట్ ట్రీట్మెంట్ అందిస్తున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ గోషామహల్ నియోజకవర్గం ఇన్‌చార్జీగా సునీతా రావు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్
గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జీగా సునీతారావు నియమితుల య్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సునీతరావును గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ చార్జీగా నియమించారు. ఈ సందర్భంగా సునీత రావు మాట్లాడుతూ.. గోషామహల్ నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందిస్తామన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న తనను సంప్రదించవచ్చుని చెప్పారు. ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండి పార్టీని బలోపేతం చేస్తానన్నారు. నియోజకవర్గంలో ఆరు డివిజన్‌లలో పార్టీ కార్య క్రమాలు ప్రజల వద్దకు తీసుకెళ్లాలని ప్రతి కార్యకర్తకు పిలుపునిచ్చారు. ఇప్పటికే ప్రభుత్వం రెండు పథకాలను అమలు చేస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులోకి రానున్నా యని తెలిపారు.

'రైతు బాంధవుడు చౌదరి చరణ్ సింగ్'

భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు

నవతెలంగాణ-హిమాయత్ నగర్
రైతు బాంధవుడు, లోక్ దళ్ పార్టీ వ్యవస్థావ క అధ్యక్షులు చౌదరి చరణ్ సింగ్ ఆశయాలకు ప్రభుత్వా లు కృషి చేయాలని భారత లోక్ దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు సూచించారు. మాజీ ప్రధాని, రైతు బాంధవుడు, లోక్‌దళ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు చౌదరి చరణ్ సింగ్ జయంతి కార్యక్రమాన్ని శనివారం హిమాయత్ నగర్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహిం చారు. చౌదరి చరణ్ సింగ్ చిత్రపటానికి ఆయన పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పించారు. చౌదరి చరణ్ సింగ్ రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేసి రైతు బాంధవుడిగా పేరుగాంచారని కొని యాడారు. చరణ్ సింగ్‌ను ఆదర్శం గా తీసుకుని ఆశయాల సాధనకు, రైతుల సంక్షేమం కోసం అన్ని ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు.

భక్తి శ్రద్ధలతో ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి పూజలు



నవతెలంగాణ-ముషీరాబాద్
ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి పర్వదిన సందర్భంగా చిక్కడపల్లి లోని వెంకటేశ్వర స్వామి వారిని భక్తులతో కలిసి ఉత్తర ద్వారం ద్వార దర్శించుకొనీ ప్రత్యేక పూజలు నిర్వహించిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, సరోజ దంపతులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముక్కోటి దేవతలు శ్రీ మహా విష్ణువునీ దర్శించుకునే పవిత్ర పర్వదినం, కోటి పుణ్యాలకు నిలవైన రోజే ముక్కోటి ఏకాదశి, ఆ శ్రీమన్నా రాయణని దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ ముక్కో టి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-ముషీరాబాద్
ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ముషీరాబాద్ నియోజక వర్గం గాంధీనగర్ డివిజన్ లోనీ పలు వైష్ణవ ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ. పావని వినయ్ కుమార్ , ఉత్తర ద్వారం నుండి శ్రీ మహా విష్ణువు స్వామి వారిని దర్శించుకున్నారు.

వైకుంఠ ఏకాదశి పర్వదినాన టీటీడీ ఆలయంలో భక్తుల కిటకిట



నవతెలంగాణ-హిమాయత్ నగర్
హిమాయత్ నగర్, లిబర్టీ వద్ద గల టీటీడీ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం శనివారం తెల్లవారు జామున ఉదయం 7 గంటల నుంచి రాత్రి వరకు వేలాది మంది భక్తులతో కిటకిటలాడింది. వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని శుక్రవారం అర్ధరాత్రి నుంచే భక్తులు క్యూలైన్‌లో నిలబడ్డారు. తెల్లవారు జామున 1 గంటల నుంచి 3 గంటల వరకు శ్రీవారికి ధనుర్మాస కైంకర్యాలు, తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం ఏకాంత సేవలను అర్చకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు 3.30 గంటల నుంచి సర్వదర్శనం ప్రారంభమైంది. చలిని సైతం లెక్క చేయకుండా భక్తులు క్యూలైన్‌లో నిలబడి వైకుంఠ ద్వారా దర్శనం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారిని దర్శించుకుని మహా ఆనందం పొందారు. దేవాలయం సిబ్బంది, పోలీసులు, వాలంటీర్లు భక్తులను కంట్రోల్ చేయడం కష్టమైంది. తెల్లవారే సరికి భక్తులు తండోప తండోలుగా తరలివచ్చారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించు కుని దేవాలయం సిబ్బంది భక్తులకు అన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యంగా క్యూలైన్స్ ఏర్పాట్లు చేశారు. క్యూలైన్‌లో ఉన్న భక్తులు 'గోవింద, గోవింద' అంటూ పెద్ద ఎత్తున దేవాలయం ప్రాంగణమంతా గోవింద నామాలతో మారుమోగింది. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని టీటీడీ నూతన సంవత్సరం క్యాలెండర్లు, డైరీలు, శ్రీవారి లడ్డు ప్రసాదాల విక్రయం జరిగింది. దేవాలయంలో శ్రీవారిని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ, కుటుంబ సభ్యులు, పలువురు బీజేపీ, కాంగ్రెస్ నాయకులు దర్శించుకున్నారు.



వైకుంఠ ఏకాదశి సందర్భంగా అంబర్‌పేట డివిజన్ పరిధిలోని రామాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు, డివిజన్ అధ్యక్షులు నాగభూషణం చారి, సీనియర్ నాయకులు యశ్వంతు, శ్రీకాంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-అంబర్‌పేట:



వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్, నగర బీజేపీ నాయకుడు దినేష్ అంబా రే తదితర నాయకులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-అంబర్‌పేట



వైకుంఠ ఏకాదశి సందర్భంగా చే నెంబర్ చౌరస్తా వద్ద గల శ్రీ వెంకటేశ్వర ఆలయంలో స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ దంపతులు కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి దంపతులు నాయకులు కృష్ణంరాజు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-అంబర్‌పేట:

'పర్యావరణంపై ప్రజలకు అవగాహన కల్పించాలి'

ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షులు డాక్టర్ సీహెచ్.భద్ర



నవతెలంగాణ-హిమాయత్ నగర్
నేడు ప్రపంచ మానవాళి ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలపై ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రజలకు అవగాహన కల్పించి, చైతన్య పరచాలని ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్.భద్ర అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో లీడ్ ఫౌండేషన్ గ్లోబల్ యూఎస్ఎ చైర్మెన్, ప్రపంచ పర్యావరణ సంస్థ చీఫ్ అడ్వైజర్ డాక్టర్ హరి ఇప్పనపల్లి సూచనల మేరకు ఇటీవల దుబాయ్‌లో ప్రీమియర్ ఇన్ దుబాయ్ ఇన్వెస్ట్మెంట్ పార్క్ హెూటల్లో ప్రపంచ పర్యావరణ సంస్థ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసుకుని భవిష్యత్తు కార్యాచరణ రూపొందించామని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి చెందిన, చెందని, చెందుతున్న దేశాల మధ్య పర్యావరణ కాలుష్యం చాలా వ్యత్యాసం ఉందన్నారు. రోజు రోజుకీ పెరిగిపోతున్న గ్లోబల్ వార్మింగ్ క్లోరో, ఫ్లోరా, కార్బన్స్ ఎమిషన్స్ పై అన్ని దేశాలు కేవలం పత్రికలు, ప్రకటనలకే పరిమితం అవుతున్నాయని, అందుకోసం దుబాయ్‌లోని వివిధ సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపి భవిష్యత్తులో కనీసం 100పై చిలుకు దేశాలలో పర్యటించి ఆ దేశాలలోని పర్యావరణ సమస్యలను, అధ్యయనం చేసి, ఆ దేశ అధినేతలు, ప్రభుత్వాలతో చర్చలు జరిపి ప్రజల సంక్షేమం, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం నిరంతరం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ సంస్థ పని చేస్తుందని ఆయన వెల్లడించారు. అనంతరం సంస్థ ప్రధాన కార్యదర్శి నికెల్, ఉపాధ్యక్షులు, ప్రశాంత్, సహాయ కార్యదర్శి రాజేష్ గౌడ్, జాయింట్ సెక్రటరీ చందు, డిజిటల్ మీడియా ఇంచార్జ్ కలారాజ్, టాక్స్ ఫిల్లింగ్ ఇండియా సీఈఓ శ్రీనివాస్, భారత ప్రభుత్వ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా బోర్డ్ నెంబర్ రెజ్వాన్ అహ్మద్, రచ్చ రాము, తదితరులు పాల్గొని భవిష్యత్తు కార్యాచరణ రూపొందిచడం జరిగిందని చెప్పారు.

కష్టపడి చదివితే విజయం సిద్ధిస్తుంది

అంబర్‌పేట తహసీల్దార్ బిక్షపతి



నవతెలంగాణ-అంబర్‌పేట
ప్రతి వ్యక్తి జీవితంలో పాఠశాల విద్య అత్యంత ముఖ్యమైనదని పాఠశాల స్థాయిలో కష్టపడి చదవడం, క్రమశిక్షణ అలవర్చుకోవడం చేసుకుంటేనే భవిష్యత్తులో వారు ఉన్నత స్థితిలోకి ఎదగగలరని అంబర్‌పేట మండల ఎమ్మార్వో బిక్షపతి అభిప్రాయపడ్డారు. అంబర్‌పేట ప్రేమ్ నగర్ లోని హైమావతి పాఠశాలలో నిర్వహించిన ఎడ్యుఫెస్ట్ 23-24 కార్యక్రమానికి బహుమతి ప్రధానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాల స్థాయిలోని విద్యార్థులకు ఎక్కువగా నేర్చుకునే అవకాశం ఉంటుందని విద్యార్థి భవిష్యత్తులో ఏం కావాలో నిర్ణయించేటువంటి దశ పాఠశాల దశ అని, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లలకు సరైన మార్గదర్శనం చేయాలని అప్పుడే వారు జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోగలుగుతారని అభిప్రాయపడ్డారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఎడ్యుకేషన్ అకాడమీ వారు పాఠశాల స్థాయి విద్యార్థులకు ఎడ్యుఫెస్ట్ పేరుతో పూల అలంకరణ, కూరగాయలతో వివిధ ఆకృతుల కటింగ్, పెయింటింగ్, డ్రాయింగ్ చేతి వ్రాతలిశ్లోకాల పోటీ మొదలైన అంశాలలో పాఠశాల స్థాయి విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మేనేజర్ యాదగిరి , పాఠశాల ప్రిన్సిపల్ ఆవుల నిరంజన్ , కరస్పాండెంట్ హైమావతి ,వైస్ ప్రిన్సిపల్ సబితా పాల్గొన్నారు.

బల్కంపేట అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

వైకుంఠ ఏకాదశి సందర్భంగా మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శనివారం బల్కంపేటలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. స్వామివారికి పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ పండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషు కుమారి, ఆలయ ఈఓ నరేందర్‌రెడ్డి, నాయకులు అశోక్ యాదవ్, ఉత్తమ్ కుమార్ సింగ్ రాజ్ పురోహిత్ తదితరులు పాల్గొన్నారు..

నవతెలంగాణ

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

ఆదివారం | డిసెంబర్ 24 2023 | www.navatelangana.com



వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని హిమాయత్ నగర్ టీటీడీ ఆలయంతో మొదలుకొని జూబ్లీహిల్స్ మినీ టీటీడీ, బంజారాహిల్స్ సత్యసాయి నిఘా మంలో కొలువైన వెంకటేశ్వర స్వామి ఆలయంలో పలువురు భక్తులు పూజలు నిర్వహించారు. కానీ జాగ్రత్తలు తీసుకోకుండా కోవిడ్ నిబంధనలు పాటిస్తున్నామని తెలియజేస్తూనే ప్రసాదాలు తయారు చేసేటప్పుడు చేతులకి కనీసం సేఫ్టీ వేసుకోకుండా ఇష్టానుసారంగా కలియబెడుతూ ప్రజలకు అందజేస్తున్నారు. అనేకమార్లు ఈ ప్రసాద తీర్థాలతో ఫుడ్ పాయిజన్ జరిగి అనేకమంది అనారోగ్యాలబారిన పడిన ఘటనలు చూస్తున్న అధికారులు ఆలయకర్తలు దీనిపై నిశ్శబ్దం పాటిస్తున్నారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఉద్యమ నాయకులని ఎలా అంటారు?



- గజ్జల కాంతం

నవతెలంగాణ-బంజారాహిల్స్

మాజీ సీఎం కేసీఆర్ అసలైన ఉద్యమకారులను పక్కనపెట్టి కుటుంబంలో ఉన్నవారందరికీ పదవులిచ్చి ఉద్యమకారుడినంటే ఎట్లాగని తెలంగాణ రాష్ట్ర ప్రజ సంఘాల జేఏసీ చైర్మెన్ గజ్జల కాంతం అన్నారు. ఈ మేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఉద్యమకారులు ఎలా అవుతారని, ఆయన ఎన్ని మార్లు తెలంగాణ రాష్ట్రం కోసం జైలుకు వెళ్లారో చెప్పాలని ప్రశ్నించారు. ఉద్యమానికి సారథ్యం వహించిన వారందరూ జైలుకు వెళ్లి ప్రాణాలు వదిలిన వారు చరిత్రలో ఎందరో ఉన్నారన్నారు. కేసీఆర్ కుటుంబంలో ఎవరు ఉద్యమంలో జైలుకు వెళ్లి ప్రాణత్యాగం చేశారో చెప్పాలన్నారు. అందరి సమష్టి కృషితో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఉద్యమ స్ఫూర్తితో ఏర్పడ్డ రాష్ట్రంలో ఎంఐఎం, అక్బరుద్దీన్ ఓవైసీ సోదరుల పాత్ర ఏముందని ప్రశ్నించారు. చదువుకున్న డాక్టర్ అయినా. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దళిత ఎమ్మెల్యేనూ దూషించడం అహంకార పూరితమైన వ్యాఖ్య అని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం మూడు ఒక్కటే అన్నారు. దళితుల జోలికొస్తే ఊరుకునేది లేదని 25కుపైగా ఉన్న దళిత ఎమ్మెల్యేలు తిరుగుబాటు బావుటా ఎగుర వేస్తే మీ పరిస్థితి ఏంటో ఆలోచించాలని అవసరమైతే మీఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. దేశంలో దాదాపు అన్ని రాష్ట్రాల్లో ఈడీ, సీబీఐ, ఐటీ దాడులు చేస్తున్నారు. కానీ వేల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని పేదలకు అందాల్సిన వాటిని దోచుకొని దాచుకున్న ఎంఐఎం పార్టీ నాయకులపై ఎందుకు జరగట్లేదో దేశ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు.

యూనివర్సిటీ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నిరసన

నవతెలంగాణ-ఓయూ

ఎస్ఎఫ్ఐ ఓయూ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ యూనివర్సిటీల సమస్యల పైన శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి మాట్లాడుతూ యూనివర్సిటీలో కామన్ రిక్రూట్మెంట్ బోర్డును తక్షణం రద్దుచేసి యూనివర్సిటీలు స్వయంగా నియామకాలు జరపాని, ప్రభుత్వ యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, ఓయూ భూములను భూ కబ్జాదారుల నుండి పరిరక్షించాలని ఓయూ భూముల పైన శ్వేత పత్రం విడుదల చేయాలని అధికారులను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలానే ఓయు అభివృద్ధికి 1000 కోట్లు కేటా యించాలని కోరారు. ఎస్ఎఫ్ఐ ఓయూ అధ్యక్షులు, కార్యదర్శి ఆంజనేయులు, రవి నాయక్ మాట్లాడుతూ ఓయూలో పీజీ, పీహెచ్‌డీ పెంచిన ఫీజులను తక్షణం వెనక్కి తీసుకోవాలని అలానే హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కేజీ టు పీజీ



వరకు పెండింగ్‌లోఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణం విడుదల చేయాలి. ప్రస్తుత ధరలకు అనుగుణంగా మెస్‌చార్జీలు పెంచాలని అలానే క్యాంపస్‌లో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు సాయి కిరణ్, రమాటేంకి శ్రీను, సహాయక కార్యదర్శి కృష్ణ,రాజు, నాయకులు శ్రీకాంత్, స్వాతి, యాతంత్రీ,సందీప్,యశ్వంత్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

నాడు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ సీఈవో.. నేడు సీఎం ఓఎస్‌డి



నవతెలంగాణ-కంటోన్మెంట్

గత సంవత్స రం క్రితం సికిం ద్రాబాద్ కంటో న్మెంట్ బోర్డ్ సీఈవో పనిచేసిన అజిత్‌రెడ్డి ఇప్పుడు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఓఎస్‌డీగా మిత్రులయ్యారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఐఏఎస్ అధికారులను బదిలీ చేసిన తరుణంలో అజితరెడ్డికి ఈ అవకాశం లభించిందని తెలి పారు. పది రోజుల క్రితం వరకు బెంగళూరు కంటోన్మెంట్‌లో సీఈఓగా పనిచేస్తుండగా ఈ అవకాశం ఆయనకు లభించిందని తెలిపారు. కేంద్ర రక్షణశాఖ ఉద్యోగ అయిన అజిత్‌రెడ్డి డిప్యూటేషన్ మీద ఐదేళ్లపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓఎస్‌డి ఉండనున్నారు. ఎంతో మంది సీఈవోలు ఉన్న అప్పటికి కేవలం 2010 బ్యాచకు చెందిన అజిత్‌రెడ్డికి ఈ అరుదైన అవకాశాలు లభించటం పట్ల కంటోన్మెంట్ ఉద్యోగులు నాయకులు కూడా ఆశిస్తున్నారు.

కిడ్నీ వ్యాధులపై అవగాహన లేమితో కోల్పోతున్న ప్రాణాలు

- వైద్యులు సలహాలు సూచనలు ఎంతో అవసరం
- ప్రముఖ వైద్యులు అరుణ్‌కుమార్



నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్రం నుండి సిడ్నీ వ్యాధిగ్రస్తులకు అందించిన సేవలకు గాను ప్రముఖ వైద్యులు ఒమేగా డైరెక్టర్ ఆఫ్ నేఫ్రాలజీ మరియు ట్రాన్స్‌ప్లంట్ సర్వీస్ డాక్టర్ అరుణ్ కుమార్ ఈనెల 12న ఢిల్లీలో ప్రముఖ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ నామినేషన్ ప్రక్రియలో కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రొఫెసర్ డాక్టర్ బదల్ సింగ్ చేతుల మీదుగా సర్టిఫికెట్ సీల్డ్ అందుకున్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ బెస్ట్ నేఫ్రలాజి అవార్డును అందుకోవడం చాలా సంతోసంగా ఉందన్నారు. కొంత మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఇష్టను సారంగా మందులు వాడటం మంచిది కాదని, వైద్యులను సంప్రదించడం శ్రేయస్కరమని, లేని యెడల ప్రమాదాల పారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. వైద్యుల సలహా సూచనల మేరకు కిడ్నీ వ్యాది .గ్రస్తులు అందరికీ అన్ని రకాల మెడిసిన్ ఉపయోగపడని వారు సంవత్సరానికి ఒక మారు లేదా రెండు మార్లు వైద్య, రక్త పరీక్షలు, అన్ని వయసులవారు తప్పనిసరిగా చేసుకొని వైద్యుల సహకారంతోనే మెడిసిన్ వినియోగించాలని సూచించారు. నెఫ్రో ప్లస్ సంస్థ సిఒఓ, రోహిత్ సింగ్ గ్రామీణ ప్రాంతాలలో డయాలసిస్ రోగులకు వసతులు కల్పిం చడం కోసం కృషి చేస్తున్నరని అందుకు ఆయననూ అభినదిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ప్రముఖ నటుడు విరాట్ అశ్విన్ పాల్గొని ఈ అవార్డు తెలంగాణ రాష్ట్ర వైద్యునికి రావడం ఎంతో గర్వకారణమని తెలిపారు.

కేసీఆర్ చేసింది అప్పులే..తెలంగాణ అభివృద్ధి కాదు



- కేసీఆర్ చేసిన దోపిడీపై విచారణ జరిపించాలి
- ఓయూలో ప్రొఫెసర్స్, విద్యార్థుల డిమాండ్

నవతెలంగాణ-ఓయూ

కేసీఆర్ పదేండ్ల కాలంలో చేసింది అప్పులే తప్ప తెలంగాణఅభివృద్ధి కాదని ఓయూ ప్రొఫెసర్లు, విద్యార్థులు పేర్కొన్నారు. టీపీసీసీ అధికార ప్రతినిధి, ఓయూ పరిశోధక విద్యార్థి చనగాని దయాకర్ ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట శనివారం కేసీఆర్ చేసిన అప్పులపై చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓయూ సోషల్ సైన్స్‌డీన్ ప్రొ.అర్జున్ రావు కుతాడి ఓయూ తెలుగు శాఖ హెడ్ ప్రొ. సి.ఖాసిం, ఓయూ సివిల్ సర్వీసెస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కొండా.నాగేశ్వరరావు లతోపాటు ఏఐఎస్ఎఫ్ ఓయూ నాయకులు నెల్లి సత్య, ఉద య్, ఎన్ఎస్‌యుఐ ఓయూ ప్రెసిడెంట్ మేడ శ్రీనివాస్, విద్యార్థి నాయకులు బొమ్మెర సమ్మయ్య, సుమన్ తదితరులు పాల్గొ న్నారు. వారు మాట్లాడుతూ. గత బీఆర్ ఎస్ ప్రభుత్వం అప్పులు కుప్పలుగా చేసి కమిషన్ల కోసం అనవసర ఖర్చులు చేశారని విమర్శించారు. ప్రాజెక్టులు, విద్యుత్ ఒప్పందాల పేరుతో లక్షల కోట్ల రూపాయలను కొల్లగొట్టి రాష్ట్ర ఆర్థిక వ్యవ స్థను చిన్నాభిన్నం చేశారని వివరించారు. ప్రత్యేకించి విశ్వవిద్యాలయాల్లో నిధులు కేటాయించకుండా, నియా మకాలు చేపట్టకుండా విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు.కేసీఆర్ చేసిన ఆర్థిక దోపిడీపై ఉన్నత న్యాయమూర్తులచే విచారణ జరిపించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. టీపీసీసీ అధికార ప్రతినిధి, ఓయూ పరిశోధక విద్యార్థి చనగాని దయాకర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలను పునర్ నిర్మించుకునేందుకు, విద్యా పరిశోధనలు పెంచుకుని సమాజానికి దేశ ప్రగతికి దోహదపడేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆశాభావా వ్యక్తం చేశారు. సామాజిక న్యాయంతో కూడిన అభివృద్ధి అలాగే సుస్థిరమైన అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన చెప్పారు.

ఓయూలో వణికిస్తున్న చలి

- చలి మంటలతో ఉపశమనం..ఆలస్యంగా వాకింగ్‌కు వస్తున్న వాకర్స్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వ విద్యాలయం దట్టమైన ఆటవిక ప్రాంతాలతో విస్తరించి ఉండటంతో చలి ప్రభావం రోజురోజుకు పెరగడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందరు విద్యార్థులు ఇక వసతి గృహాల ఆరుబయట చలి మంటలతో కాస్త చలి తీవ్రత నుండి ఉపశమనం పొందుతున్నారు. పలు వసతి గృహాల్లో కిటికీల అద్దాలు లేక, కొన్ని డోర్స్ కూడా పగిలి పోయి హోల్స్ పడటంతో విద్యార్థులు ప్రత్యామ్నాయంగా వాటికి స్టడీ ఫ్యాడ్స్, ఫ్లెక్సీలు అడ్డు పెట్టుకొని చలితో ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇక ఓయూకు నిత్యం తెల్లవారు జామున 4-30 నుండే వాకింగ్, వివిధ వ్యాయామం చేసేందుకు ఓయూలో పలు గ్రౌండ్స్, ఆట వీక ప్రాంతాల్లోకి వచ్చే వాకర్స్ కూడా పొద్దేకేవరకు వాకింగ్ రావడం జరుగుతుంది. మరి కొంతమంది సాయంత్రం నాలుగు గంటలకు వాకింగ్ వస్తున్నారు.

ఘనంగా ముగిసిన జంతుశాస్త్ర అంతర్జాతీయ సదస్సు



- పలు అంశాలపై ప్రజెంటేషన్

నవతెలంగాణ-ఓయూ

ఓయూ సైన్సు కళశాల జంతుశాస్త్ర విభాగం శత జయంతి ఉత్సవాల సందర్భంగా జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "రీసెంట్ ట్రెండ్స్ ఇన్ జువాలజీ -ఇన్నో వేషన్స్ ఛాలెంజస్ అండ్ అప ర్చునిటీస్ " అనే అం శాలపై కళశాల సెమినార్ హాల్లో గత 3రోజుల జాతీయ సదస్సు ఘనంగా ముగిసింది. ముఖ్యఅతిథిగా హాజరైన హెచ్‌సీయూ లైఫ్‌సైన్స్ మాజీ హెడ్ ప్రొ.అనిత జగోటా అల్జీమర్ అండ్ పార్కిమ్ సన్ డిసిస్ జకల్ రిథమ్‌పై ప్రసంగించారు. టీఎస్ అండ్ ఏపీ రీజినల్ డైరెక్టర్ ఫర్ హెల్త్ డా.అనురాధ మేడోజు బయో సెక్యూరిటీ బయలాజికల్ వేపన్స్ లేజీ ఏషన్ అండ్ బయాజికల్‌యాక్ట్ అనే అంశంపై ప్రసంగించారు. సీడీఎఫ్డీ మాజీ డైరెక్టర్ డా.తంగారాజన్, ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మీ నారా యణ, యూజీసీ డీన్ ప్రొ.జి.మల్లేశం, సైన్సు డీన్ ప్రొ.కరుణ సాగర్‌లు ప్రసంగించారు. జువాలజీ విభాగం హెడ్, ఆర్గనైజింగ్ సేకరేటరీ డా.ఎం.మాధవి, కో జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొ.ఎవి.రాజా శేఖర్‌లు మాట్లాడుతూ ఈ అంతర్జాతీయ సెమి నార్‌లో 43 పోస్టర్ ప్రజంటేషన్స్, 23 ఓవరల్ ప్రజెంటేషన్స్ చేసినట్లు చెప్పారు. పీహెచ్డీ,పీజీ విద్యార్థులు, సబ్జెక్ట్ నిపుణులు ఈ సదస్సులో 4 టెక్నికల్ షెషన్స్‌గా విభజించి పరిశోధకులు వారి వారి పరిశోధన పత్రలు సమర్పించారు. విభాగం బిఓఎస్ అండ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సీనియర్ ప్రొ.ఎస్.జితేందర్ నాయక్, ప్రిన్సిపాల్ ప్రొ.వీరయ్య, ప్రొ.శ్రీనివాసులు, ప్రొ.పద్మజ, ప్రొ.చిత్ర, ప్రొ.ఎ. నాగేశ్వరరావు, విభాగం అధ్యాపకులు, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



వైకుంఠ ఏకాదశి సందర్భంగా అద్దాల మండపంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వేంచేసి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అనువంశిక వ్యవస్థాపక ధర్మకర్త గుమిడెల్లి శ్రీనివాస్, గుమిడెల్లి రవిందర్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి పి. కొమ్మాలు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

నవతెలంగాణ-బేగంపేట

అవగాహన లేమితో ఆరోగ్య అనార్థాలే ఎక్కువ

- ఆరోగ్యంగా ఉండడానికి వైద్యుల సూచనలు ముఖ్యం
- ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ కాంచన లక్ష్మి



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఆయుర్వేదంపై అవగాహన ఎంతో అవసరమని, అలోపతి, ఆయుర్వేద హెూమియపతి లకు ఉన్న తేడాలు తప్పకుండా తెలుసుకోవాలని అవగాహన లేమితో ఆరోగ్య అనార్థాలే ఎక్కువగా సంభవిస్తున్నాయని డాక్టర్ కాంచన లక్ష్మి తెలిపారు. నవ తెలంగాణ విలేకరితో ముఖాముఖి సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.

విలేకరి: అలోపతి అంటే ఏమిటి?

డాక్టర్ : కాంచన లక్ష్మి :

అనుపతి అంటే ప్రస్తుతం మనం వెళుతున్న లేదా తీసుకుంటున్న వైద్య సేవలను అలోపతి లోకి వస్తాయి వెం టనే ఉపశమనం లభించడం తోపాటు ఆరోగ్యంగా కూడా ఉంటాం కానీ అందరికీ అన్ని రకాల మెడిసిన్ మందులు కచ్చితంగా ఉపశమనం కలిగించే గ్యారెంటీ ఉండదు వీట వల్ల సమస్యలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉం టుంది. వైద్యుల సలహాలు సూచనలు పాటించకుండా తీసుకుంటే ప్రాణాలకే ప్రమాదం

విలేకరి.. అయుర్వేద హెూమియోపతి అంటే ఏమిటి...

డాక్టర్ : అయుర్వేదంపై అవగాహన లేమితో ఆరోగ్య ంగా ఉండడం అటు ఉంచితే అనారోగ్యంగా మారడానికి ఎక్కువగా అవకాశం ఉందని, అందువల్ల ఆరోగ్య నష్టం ఎక్కువ జరుగుతుందన్నారు. ఆయుర్వేదం పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. ప్రస్తుతం ప్రతి ఒక్క రూ వివిధ సామాజిక మాధ్యమాలను చూసి పాటిం చ డం వల్ల అవగాహన లేని తోనే అనర్థాలు ఎక్కువగా సంభవి స్తున్నాయన్నారు. వైద్యులను సాంప్రదించకుండా వారి సలహాలు సూచనలు పాటించకుండా సామాజిక మాధ్య మాలను నమ్మి మోసపోవద్దని తప్పకుండా వైద్యుల సలహాలు సూచనలు తీసుకునే ఆయుర్వేద హెూమి యోపతిలను వాడాలన్నారు.

విలేకరి : ఆయుర్వేదంలో ముఖ్యంగా తెరేపి చర్మవ్యాధులను అరికట్టడం అలాగే ఇతర వ్యాధులను అరికట్టడానికి సంవ త్సరాల తరబడి సమయం ఎందుకు తీసుకుంటారు.దీనివల్లే ఆయుర్వేదంకు చాలా మంది దూరంగా ఉంటున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి.

డాక్టర్ :చర్మ వ్యాధులను అరికట్టడం అంత సులువేమి కాదు ఎందుకంటే ప్రస్తుత జీవనశైలిలో తీసుకుని ఆహారపు అలవాట్లు నిద్రలేమి మానసిక ఒత్తిడి వలన అలాగే వాతావరణ కాలుష్యం చలి తీవ్రత పెరగడం వల్ల సాధారణంగానే చలికాలంలో చర్మం పొడిబారడం "ఎగ్జిమా దార్మటైటిస్"వంటి వ్యాధుల బారిన పడడం సాధారణమన్నారు. కానీ దశలోని వీటిని గుర్తిస్తే అరికట్టడానికి సులువుగా ఉంటుందన్నారు. అలాగే సామాజిక మధ్య మాలను నమ్మి సొంతగా వైద్యం తీసుకోవడం మార్కెట్లో దొరుకుతున్న వివిధ రకాల క్రీములు ఇష్టాను సారంగా వినియోగించడం వల్ల కూడా చర్మవ్యాధులు పెరుగుతున్నాయని కనీస అవగాహన లేని తోనే ఈ నష్టానికి బాధ్యులవుతున్నవారు లెక్క చెప్పడం కూడా కష్టమని వారందరికీ తాను సూచించేది ఒక్కటే వైద్యుల సలహాలు సూచనలు లేకుండా ఇటువంటి ప్రక్రియలు చేయవ ద్దని విజ్ఞప్తి చేశారు.నవీన యుగంలో వారి జీవన శైలి ఆహారపు అలవాట్లు ఇతరత్రా కారణాల వల్లే సమ స్యలు కొని తెచ్చుకుంటున్నారని విమర్శలకు కారణం కూడా ఇదేనని ఆయుర్వేద దీర్ఘకాలిక ఉపశమనాన్ని అంది స్తుందన్నారు. సోరియాసిస్ నిర్లక్ష్యం చేయకుండా ఆరం భంలోనే వైద్య పరీక్షల ద్వారా గుర్తించి ఆయుర్వేద చికిత్స తీసుకొని ఉపశమనం పొందవచ్చన్నారు.

విలేకరి :

అసలు ఈ వ్యాధి లక్షణాలు దీనికి గల కారణాలు ఏమిటి?

డాక్టర్ :

ఈ వ్యాధి ఎక్కువగా ముంబౌతి వెనుక భాగం, మోకాలు ముందు భాగం, తల,విపు, ముఖం, చేతులు, పాదాల ద ఎక్కువగా కనిపిస్తుందనీ కొన్ని రకాల ఇన్ఫెక్షన్స్ వలన, వంశపారప ర్యంగా, మానసిక ఒత్తిడి వలన, చర్మం పొడిబారడాన్ని నిర్లక్ష్యం చేయడంవలన, అధికంగా ఆల్కా హా లు, పొగత్రాగడం వలన,వ్యాధి నిరోధక శక్తి తగ్గి సోరి యాసిస్ అశోకవచ్చని తెలిపారు.లక్షణాలు...ఈ వ్యాధి సోకిన వారిలో చర్మం పొలుసుల మదిరిగా రాలిపోవడం, చర్మం దళసరిగా మారిపో వడం,నొప్పి రావడంతో పాటు నీటి బుడగల వంటి పొక్కు లు వచ్చి నీరు వంటి ద్రవం కారడం దురద, మంట రాత్రి వేళల్లో అధికంగా ఉంటుం దన్నారు. తలలో చేప పొలుసుల వలె చుండ్రు, దురద, వెంట్రుకలు రాలడం చెవి వెనుక, చెవి లోపల లేక చెవితమ్మెలపై, నుదిటీపై మానని పుండ్లు పొట్టు రాలడం మోకాళ్ళ నొప్పి రూపు, మోకాళ్ళ కదలిక తల్లి, మోకాళ్ళు వంకర పోవడం కొం దరిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు గోళ్ళ పుచ్చు కోవడం వంటి లక్షణాలు గమనించవచ్చున్నారు. దీనికి కారణాలు ఎక్కువగా మద్యం పొగ చేయనీ గుట్కా ఫాస్ట్ ఫుడ్ బయట తినడం నూనె పదార్థాలు వంటివి వినియోగించడమే కారణం అన్నారు.

విలేకరి :

వీటిని అదుపు చేయడం అరికట్టడానికి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి ?

డాక్టర్ కాంచన : ముందు నుంచి చెబుతుంది ఒక్కటే సంవత్సరానికి ఒకసారి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు మాత్రం సమస్యరానికి రెండుసార్లు తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని, కేవలం వైద్యుల సూచన మేరకే మందులు,మెడిసిన్ వినియోగించాలని తెలిపారు. సామాజిక మాధ్యమాలను పక్కనపెట్టి వైద్యుల సూచనలు తప్పకుండా పాటిస్తే 50 నుంచి 100శాతం వ్యాధిని అదుపు చేసినట్లేనని అలోపతి ద్వారా అప్పటికప్పుడే ఉపశమనం లభించిన తప్పకుండా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం కొందరికి మాత్రం ఉంటుందన్నారు. ఆయుర్వేదంలో దీర్ఘకాలికంగా ఉపశమనం లభించడంతోపాటు ఆరోగ్య సమస్యలు మాత్రం కచ్చితంగా ఏ ఒక్కరికి ఉండవని చెప్పారు. నిత్యం కనీస కాలినడక యోగ వ్యాయామం అలాగే కచ్చితంగా నిత్యం కాలకృత్యాలు అన్ని చేసుకుని తప్పకుండా స్నానం చేసిన తర్వాతే ఆహారం భుజించాలని వేడివేడిగా కొంచెం కొంచెమే తీసుకోవాలి ఎక్కువగా మాంసాహారాన్ని వినియోగించవద్దని సూచించారు. అత్యధికంగా పోషకాలు ఉండే ఆకుకూరలు తప్పుదినుసులు డ్రై ఫ్రూట్స్ అలాగే చాప గుడ్డు తో పాటు రాత్రిపూట తక్కువగా తొందరగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకొని ప్రస్తుత జీవనశైలిలో మెట్రో నగరాలు జీవిస్తున్న ప్రజలైతే ఎలక్ట్రికల్ వస్తువులను తక్కువగా వినియోగించడంతోపాటు 8 గంటలకూ తగ్గకుండా నిద్ర తప్పనిసరిగా పోవాలని అప్పుడే ఈ వ్యాధి నుండి పూర్తి జాగ్రత్తలు తీసుకున్న వారిమి అనారోగ్యాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండే విధంగా జీవించగలుగుతామని సూచించారు.

పిల్లలకు అందుబాటులో జాతీయ స్థాయి ప్లే స్కూల్

- గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

ఇండియాస్ ఫాస్టెస్ట్ గ్రోయింగ్ ప్రీస్కూల్ చైన్‌ప్లే గ్రూప్‌లో భాగంగా లండన్ కిడ్స్ ప్లే స్కూల్ ను బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి, చర్చపాస్టర్ ఆధ్వర్యంలో గ్రేటర్ హైద రాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డి ప్రారంభించారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ లండన్‌కిడ్స్ ప్లే స్కూల్ ద్వారా 2-6 వయసు గల పిల్లలు చేర్చవచ్చు అని, ప్లే స్కూల్ ద్వారా పసిపిల్లల ఆరోగ్యం, శారీరికంగా, మాన సికంగా మంచిగా ఉంటుందని అలాగే తల్లిదండ్రులు ఈ మధ్య ప్లే స్కూల్లోనే చేర్చే ఆసక్తి చూపిస్తున్నారన్నారు. ఈ కార్యక్ర మంలో లండన్ కిడ్స్ ప్లే స్కూల్ యగమన్యం సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు మేడి పాపయ్య ఆధ్వర్యంలో హైదరాబాదు నగర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బోడ రవి కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా మేడి పాపయ్య కు కృతజ్ఞతలు తెలుపుతూ, ఏబిసిడి వర్గీకరణ సాధించేవరకు ప్రతి ఉద్యమంలో తన వంతు కృషి చేస్తానని, ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు.

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బాధితుడికి ఆర్థిక సాయం అందజేత



నవ తెలంగాణ-బేగంపేట్

గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా సరైన వైద్యం చేయించుకోలేక ఇబ్బంది పడుతున్న నిరుపేద కుటుంబానికి మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అండగా నిలిచారు. బాధితుడి వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి ఆర్థిక సహాయం నుండి మంజూరైన రూ.2 లక్షల ఆర్థిక సాయాన్ని మంజూరు పత్రాన్ని తలసాని శ్రీనివాస్ యాదవ్ శనివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద బాధితుడి కుటుంబ సభ్యు లకు అందజేశారు. అమీర్‌పేట డివిజన్ బీజేఆర్ నగర్‌కు చెందిన నిమ్మ అనిల్ కొంత కాలంగా గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ వైద్యుల వద్దకు చికిత్స కోసం వెళ్లారు. అనిల్ కు పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆపరేషన్ చేయాలని, అందుకు భారీగానే ఖర్చు అవుతుందని చెప్పారు. దీంతో అనిల్ కుటుంబ సభ్యులు మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి సహకారంతో మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిసి తమ పరిస్థితిని వివరించి వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. స్పం దించిన శ్రీనివాస్ యాదవ్ చొరవతో ముఖ్యమంత్రి స హాయ నిధి నుండి రూ.2 లక్షలను మంజూరు చేయిం చారు. మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, బీజేజేఆర్ నగర్‌కు చెందిన శంకర్ తదితరులు ఉన్నారు.



జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసన సభ్యులు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీ నాథ్ వైకుంట ఏకాదశి పర్వదిన సందర్భంగ, శనివారం తిరుమల లో మిత్రులతో కలిసి శ్రీ వేంక టేశ్వర స్వామి వారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. అనంతరం జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజాలందరికి వైకుంట ఏకాదశి శుభాకాంశలు తెలియజేశారు.

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఓయూ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో సుపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-ఓయూ

మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారీ వాజ్‌పేయి పుట్టినరోజు సందర్భంగా సుపరిపాలన దినోత్సవంగా "సివిల్ సర్వీసెస్ ఆస్పిరెంట్స్ క్లబ్" శనివారం అడ్మినిస్ట్రేషన్ విభాగం ఆర్ట్స్ కాలేజీ లో హెఫ్ ప్రొఫెసర్ సి.అరుణజ్యోతి, అసిస్టెంట్ ప్రొ.టి.ప్రేమ య్యల అధ్వ ర్యంలో నిర్వ హిం చారు. ఈ సమావేశానికి ప్రిన్సిపాల్ ప్రొ. చింతా గణేష్ ముఖ్య అతిథిగా హాజరై సుపరిపాలన దినోత్సవ ఆవశ్యకతను వివరిస్తు వాజ్‌పేయి సేవలను నెమరువేసుకున్నారు. సభాధ్యక్షులు డా.టి.ప్రేమయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరి ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రజాస్వామ్య పరిరక్షణకు, పీడిత-తాడిత ప్రజల అభ్యున్నతికి పాటుపడాలని కోరారు. అనంతరం విద్యార్థులు "గుడ్ గవర్నెన్స్" పై పీపీటీ ప్రెజెంటేషన్ చేశారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
మేడ్చల్-ఉప్పల్
ఆదివారం | డిసెంబర్ 24, 2023 | www.navatelangana.com

క్రైస్తవ సోదరులకు బట్టల పంపిణీ

నవతెలంగాణ-ఘట్కేసర్

క్రైస్తవుల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని ఘట్కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని శనివారం నారాయణ గార్డెన్‌లో క్రైస్తవులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కుల మత భేదాలు లేకుండా పండుగ లు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్ రెడ్డి, సల్లూరి నాగ జ్యోతి, కో-ఆప్షన్ సభ్యులు బొట్టు అరుణ కప



నిది, మాజీ సర్పంచి మెర్సీ భాయ్ మాజీ ఎంఏటీసీ గోపాల్ రెడ్డి, చర్చ్ పాస్టర్లు, క్రైస్తవ సోదరులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో కార్పొరేటర్ ప్రత్యేక పూజాలు

నవతెలంగాణ-ఉప్పల్

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్‌లోని బీరప్ప గడ్డ తేనె లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కుటుంబ సమేతంగా దేవాలయ ఉత్తర ద్వారా దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్ ను శాలువా పూలమాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఆ వైకుంఠ నాధుని కప కటాక్షాలు రాష్ట్ర ప్రజల అందరిపై ఉండాలని, కరోనా



లాంటి మహామారిని ప్రపంచంలో రాకుండా కాపాడాలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో బన్నాల ప్రవీణ్ , వాణి, సాయి రామకష్ణ, సాయి అక్షయ్,ఆలయ కమిటీ సభ్యులు కిరణ్ అన్నా, పిటాల శ్రీనివాస్, ఇంద్రసేనారెడ్డి, కుమా ర్ తదితరులు పాల్గొన్నారు.

'అక్షర ఇంటర్నేషనల్'లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడలోని అక్షర ఇంటర్నేషనల్ విద్యాసంస్థలో శనివారం ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు శాంటా తాత వేషధారణలో అలరించారు. తోటి విద్యార్థులతో కలిసి పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు క్రీస్తు జననానికి సంబంధించిన లఘు నాటికను ప్రదర్శించారు. ఈ నాటిక పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని, తల్లిదండ్రులను ఆకర్షించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రిస్మస్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. క్రిస్మస్‌ను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు ఎంతో పవిత్రంగా భావిస్తారన్నారు. ప్రేమ, త్యాగ నిరతికి చిహ్నం క్రిస్మస్ పండుగ అని.. కుల మత భేదంలేకుండా అందరూ క్రిస్మస్ వేడుకలను జరుపుకోవాల న్నారు. కులమతాలకు అతీతంగా, శాంతి సార్వభౌమత్వా నికి ప్రతీకగా జరుపుకునేదే క్రిస్మస్ అన్నారు. అలాగే పాఠశాలలో కూడా విద్యార్థులు అందరూ కలిసికట్టుగా ఉండాలని



సూచించారు. యేసు జననం ప్రపంచానికి ఒక మార్గదర్శనమని, ఆయన అడుగుజాడల్లో నడిచి శాంతికి చిహ్నంగా విద్యార్థులు నిలవాలని కోరారు. అనంతరం విద్యార్థుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రితిక, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రెవెన్యూ వ్యవస్థను భ్రష్టుపట్టించిన కేసీఆర్

- ప్రొఫెసర్ కోదండరాం
- రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించాలి
- ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి
- రెవెన్యూ ఉద్యోగులకు అండగా ట్రెసా
- ట్రెసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్



నవతెలంగాణ-శామీర్ పేట

స్వార్థ చింతనతో రెవెన్యూ వ్యవస్థను మాజీ సీఎం కేసీఆర్ భ్రష్టుపట్టించారని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. మేడ్చల్ జిల్లా తుంకుంట మున్సిపాలిటీ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శనివారం ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సేవల అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కోదండరాం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల విలువ అమాంతం పెరగడంతో అడిగేవారు ఉండొద్దని గత ప్రభుత్వం వీఆర్‌ఓ, వీఆర్‌ఏ వ్యవస్థను రద్దు చేసి ఇష్టమొచ్చినట్లు రికార్డులు మార్చుకున్నారని ఆరోపించారు. అధికారులు ఏమి చేసినా నిజం కాలం నుంచి ప్రజలు బరిస్తున్నారని మౌనంగా ప్రజాస్వామ్యంలో ప్రజలందరూ సమిష్టిగా రాజ్యాంగ బద్ధంగా ఏర్పర్చుకున్న ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉంటారు. రెవెన్యూ రికార్డు కరెక్ట్‌గా ఉంటే మీ జీవితాలు సంతోషంగా ఉంటుంది. మౌనంగా ఉంటే ముర్ఖాపు పాలనకు కారణం ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు రాజ్యాంగం ప్రకారం చట్టానికి లోబడి పని చేయాలని సూచించారు. వీఆర్‌ఏ, వీఆర్‌ఓల జీవితం బాగు చేద్దామని ఈ సమావేశానికి వచ్చానని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులకు తోడ్పాటు అందిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికి అధికారం చేలాయించే అవకాశం ఉంటుందని దానికి కొన్ని పరిమితులున్నాయని పేర్కొన్నారు. ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. రెవెన్యూ శాఖను పటిష్టం చేసిన పార్టీ ప్రభుత్వంలోకి రావడం సంతోషదాయకమని సీఎం రేవంత్ రెడ్డికి, ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. 1984 వరకు రెవెన్యూ రికార్డులు పక్కాగా ఉండేవి. ఎన్టీఆర్ వచ్చాక పటేల్, పట్వారీ వ్యవస్థ తీసేశాక రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమయ్యింది. నేదురుమల్లి హయాంలో గాడిన పడ్డ రెవెన్యూ రికార్డులు, మళ్ళీ టీడీపీ వచ్చి వీఆర్‌ఓ వ్యవస్థ తీసేస్తే వైఎస్ హయాంలో వీఆర్‌ఓ వ్యవస్థను పునరుద్దరించారని కేసీఆర్ సీఎం అయ్యాక తన స్వార్థం తో రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించారని గ్రామ పరిపాలన, రెవెన్యూ పాలన బాగుండాలంటే వీఆర్‌ఓ, వీఆర్‌ఏ వ్యవస్థ ఉండాలని రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ట్రెసాతో ప్రమాదం పొంచి ఉందని మన సంఘాన్ని గుర్తించి కేసీఆర్ పిలిపించుకుని మాట్లాడారని రెవెన్యూ వ్యవస్థను కొంత వరకు ట్రెసా కాపాడిందన్నారు. గత ప్రభుత్వం వీఆర్‌ఓ, వీఆర్‌ఏ వ్యవస్థ రద్దు చేశాక అడ్డగోలుగా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని పేర్కొన్నారు. రెవెన్యూశాఖ బాగుంటేనే ప్రభుత్వం బాగుంటదని ధరణి ఆపరేటర్లను కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ట్రెసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... రెవెన్యూ ఉద్యోగులకు ట్రెసా అండగా ఉంటుందన్నారు. అనంతరం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గౌతమ్ కుమార్, మేడ్చల్ జిల్లా డిప్యూటీ కలెక్టర్ ఏనుగు నర్సింహ రెడ్డి, ధరణి నర్సింహ రెడ్డి, రాజ్ కుమార్, నాగం రెడ్డి, శైలజ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రెడ్డి, వివిధ జిల్లాల ట్రెసా అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యం

ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఉప్పల్

బడుగు బలహీన అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళతానని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపునకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. శనివారం ఉప్పల్ నియోజకవర్గం కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కురుమలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా రుమాలు శాలువా గొర్రె పిల్లతో ఎమ్మెల్యేను సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కురుమలకు ఏ ఆపద వచ్చినా ఆదుకుంటానని, పేద విద్యార్థులు ఎవరైనా ఉంటే తన వంతు సాయం చేస్తానని చెప్పారు. కురుమలు రాజకీయంగా ఎదుగాలన్నారు. ఉప్పల్ జోన్ కురుమ డాక్టర్ లకు ముఖ్య అతిథులు పాశం యాదగిరికి, ఎంసెట్ కన్వీనర్ నర్రి యాదయ్యకు ఓయూ



ప్రొఫెసర్ రాములుకు, ఏసీపీ కురువ రమేష్, యాదాద్రి ఎంపీపీ శీరా శ్రీశైలంకు 12 మంది కురుమ డాక్టర్లకు సన్మానం చేశారు. కురుమసంఘం నాయకులు మాట్లాడుతూ బీర్ల ఐలయ్య నాయకుడు కాదు, ప్రజా సేవకుడిని అని అన్నారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గొరిగే రమేష్, సంఘం రాష్ట్ర కార్యదర్శి గోరిగే మల్లేష్, ఉప్పల్ జోన్ అధ్యక్షులు రేపు కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి చౌదరపల్లి పర్వతాలు, పెద్ద మల్లేష్, బేల్లం గట్టయ్య, హమాలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కృష్ణానగర్ కాలనీ సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని కష్ణానగర్ కాలనీ సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ బిల్డింగులో ఉపాధ్యక్షులు రామచంద్రమూర్తి అధ్యక్షతన వారి స్వాగతోపాన్యాసంతో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గత సంవత్సరం వార్షిక నివేదిక సెక్రటరీ ఎస్.రామకష్ణ సమర్పించగా, వార్షిక ఆదాయ వ్యయాలు అసోసియేషన్ సభ్యులందరికీ ఫైనాన్స్ సెక్రటరీ పీవీ రమణ సభ్యులకు తెలియజేశారు. ఈ సమావేశంలో నూతన కార్యవ ర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎం.వి. రామచంద్రమూర్తి, కార్యదర్శు లుగా బి.దేవ్ రాజ్, సేనాపతి, ఏ.బాలయ్య ఏ.అంజయ్య గౌడ్, ఉపాధ్య క్షులుగా గాలయ్య, ఎస్. రామకష్ణ, పివి రమణ, ఫైనాన్స్ సెక్రటరీ పి వెంకట్ రెడ్డి, సలహాదారు పి.లక్ష్మారెడ్డి, డి.ఆదిరెడ్డి, హనుమంత రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ గణేష్, దయానంద్, జ్ఞానేశ్వర్, కల్చరల్ సెక్రటరీ డి.సాయన్న, ఎండీ అంకుస్‌లను ఎన్నుకున్నారు. సలహాదారు లక్ష్మారెడ్డి ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 70 ఏండ్ల నుంచి 85 ఏండ్ల వయసున్న ఆరుగు రు అసోసియేషన్ సభ్యులు ఏ.కోటేశ్వర రావు ,పి.వెంకట్ రెడ్డి, కె.వీరేశం,ఆనంద్ రావు, డి.రాజమ్మ, కె.పాండు రంగలను సన్మానించారు. ఈ సమావేశం కార్యదర్శి బి రాజు వందన సమర్పణతో ముగిసింది.

అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షుడిగా వీరోజు నరేష్

నవతెలంగాణ-జవహర్‌నగర్

అయ్యప్ప ఆలయ అభివద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆలయ కమిటీ అధ్యక్షుడు వీరోజు నరేష్ గురుస్వామి అన్నారు. శనివారం జవహర్‌నగర్‌లోని హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో సలహాదారులు మేకల భార్గవ్, జిట్టా శ్రీనివాస్ రెడ్డి, శాగ నర్సింహా ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ జవహర్ నగర్ అయప్ప ఆలయానికి గొప్ప చరిత్ర ఉందని, గత 7సంవత్సరాలుగా ఆలయ అభివద్ధికి తోడ్పడుతున్నానని తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక వ్వడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. నూతన కమిటీలో వైస్ చైర్మెన్‌లుగా రాజశేఖర్‌చారి, పాండురంగ, పీవీఎం రమేష్, జనరల్ సెక్రటరీగా బిర్రు ఎల్లస్వామి, ముఖ్య సలహాదారుడిగా ఉన్న యి కష్ణబ్ నంబూత్రి, సెక్రటరీ రవిగౌడ్, కోశాధి కారిగా నర్రా మహేశ్, కార్యవర్గ సభ్యులు బ్రహ్మాచారి, మహేందర్యాదవ్, మహేందర్‌రెడ్డి, కూన మహేష్, వేణుబారి, చిన్న, అల్వసుదామను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో భారత స్వాతంత్రోద్యమంపై సదస్సు

నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో భారత స్వాతంత్రోద్యమం అనే అంశం పై సదస్సు కమలానగర్ ఆఫీసులో శనివారం నిర్వహించారు. సదస్సుకు స్ఫూర్తి గ్రూప్ సీనియర్ నాయకులు శ్రీమన్నా రాయణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ రచయిత పి. జయ ప్రకాష్ హాజరై



ప్రసంగించారు. భారత స్వాతంత్ర పోరాటం కాంగ్రెస్ ద్వారా వచ్చిందని చాలామంది చెబుతుంటారు కానీ కాంగ్రెస్ కన్నా ముందే అనేక పోరాటాలు జరిగాయని చెప్పారు. బ్రిటిష్ వాళ్ళు ముందు ఈస్ట్ ఇండియా కంపెనీ పేరు మీద వచ్చి వివిధ రాజులను పన్నాగాలతో మోసగించి ఆక్రమించారని అలాగే పానిపట్టు యుద్ధం ఇలాంటివి చేసి భారతదేశంలో సింహభాగం ఆక్రమించారని చెప్పారు.

అయినప్పటికీ అనేక సంస్థానాలు కొనసాగాయని చెప్పారు. మొదటి స్వాతంత్ర పోరాటం వివిధ సంస్థానాదుశులు కలిసి చివరి మొగల్ చక్రవర్తి బహదూర్ షా నాయకత్వాన పోరాటం చేశారని చెప్పారు. ఆ పోరాటం ఓడిపోయినప్పటికీ ఈస్ట్ ఇండియా కంపెనీ నుంచి బ్రిటిష్ రాణి చేతిలోకి భారతదేశం వెళ్లిందని కొన్ని సంస్కరణలు వచ్చాయని చెప్పారు. ఆ తర్వాత కాలంలో కాంగ్రెస్ ఏర్పడినప్పటికీ శాంతియుత పద్ధతులు ప్రేరేపించిన పోరాట పంధాన కొనసాగించవలసి వచ్చిందన్నారు. బాలగంగాధర్ తిలక్ పోరాటం తర్వాత కాలంలో వచ్చిన గాంధీ ప్రభావం, సుభాష్ చంద్రబోస్ భగత్ సింగ్, కమ్యూనిస్టుల పోరాటాలు రైతు పోరాటాలు సంస్థానాల్లో తిరుగుబాట్లు ఇవన్నీ కలిసి స్వాతంత్ర్యం రావడానికి ఉపయోగపడ్డాయని తెలిపారు. స్వాతంత్ర పోరాటంలో హిందూ సంస్థ ఆర్ఎస్ఎస్ పుట్టి బ్రిటిష్ వాళ్లకు ఉపయోగపడిందని అన్నారు. శ్రీమన్నారాయణ స్వాతంత్ర పోరాట దక్పథాన్ని వివరించారు. కోమటి రవి, నాగయ్య , శారద ప్రసంగించారు. సదస్సును స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు సమన్వయపరిచారు. ఈ కార్యక్రమంలో జి శివరామకష్ణ, కేకే ప్రసాద్ బాబు, శివ, రుక్మయ్య, పి.బి చారి, గౌసియా తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం... ప్రపంచాన్ని రక్షించుకుందాం



జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య

నవతెలంగాణ-జవహర్ నగర్

ప్లాస్టిక్ మహమ్మరితో ఆరోగ్య సమస్యలు పుట్టుకొస్తున్నాయని.. ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం ప్రపంచాన్ని రక్షించుకుందామని జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య పిలుపునిచ్చారు. శనివారం కార్పొరేషన్‌లోని అరుణోదయ ట్రస్టు చైర్మెన్ వెంకట్రావు ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధిద్దాం... పర్యవరణాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మేయర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్లాస్టిక్ వాడటంతో మానవ శరీరంలో సంవత్సరానికి 18 లక్షల మైక్రోప్లాస్టిక్ కణాలు చేరుతున్నాయని, రకరకాల రోగాలతో మనిషి జీవితం చిన్నాభిన్నమౌతున్నదని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి పర్యవరణాన్ని కాపాడుకుందామని అన్నారు. ఫైరింగ్ కట్ట నుంచి మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీసు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌అధికారులు, కార్పొరేటర్ సంగీతా రాజశేఖర్, కోఆప్షన్ సభ్యురాలు శోభారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

యాసంగి పంటకు నీరు విడుదల

నవతెలంగాణ-శామీర్ పేట

రైతు బాగుంటే అందరూ బాగుంటారని శామీర్‌పేట ఎంపీపీ దాసరి ఎల్లూభాయిబాబు అన్నారు. యాసంగి పంటకు గాను శనివారం ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో శామీర్ పేట పెద్ద చెరువు తూము నుంచి పొలాలకు ఎంపీపీ నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అలియబాద్ సర్పంచ్ గురక కుమార్ యాదవ్, సొసైటీ డైరెక్టర్ భూమి రెడ్డి, ఇరిగేషన్ వర్క్ ఇన్‌స్పెక్టర్ వాసు , నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోర్టు ఆవరణలో ప్రీ లోక్ అదాలత్

నవతెలంగాణ-కాప్రా

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కోర్ట్ ఆవరణలో వివిధ కోర్టుల న్యాయ మూర్తులు న్యాయవాదుల సమక్షంలో ప్రీ లోక్ అదాలత్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా, కక్షిదారులు పరస్పర రాజీ కుదుర్చుకొని సత్వర న్యాయం పొందేందుకు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బి.ఆర్ మధుసూదన్ రావు పేర్కొన్నారు. ఈ నెల 30న జరగ బోయే జాతీయ లోక్ అదాలత్ ను పురస్కరించుకొని ముందస్తుగా 23న జిల్లా కోర్ట్ ఆవరణలో వివిధ కోర్టుల న్యాయ మూర్తులు న్యాయ వాదుల సమక్షంలో ప్రీ లోక్ అదాలత్ ను నిర్వహించారు. ఈ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 2351 కేసులు పరిష్కరించారు. అదనపు జిల్లా న్యాయ మూర్తి జె.విక్రమ్ అధ్యక్షత వహించారు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మేడ్చల్ మల్కాజ్ గిరి ఇన్‌చార్జి కార్యదర్శి మహేష్ నాథ్ , న్యాయ మూర్తులు అరుణ్ తేజ్, దేవి మానస, చిరాగ్ మెహతా , లక్ష్మి కళ ,డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ జానకి , అడిషనల్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎన్. వెంకట రమణ, కుషాయిగూడ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, రవీందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





కాప్రా గాంధీనగర్‌లోని ఎంపీయూపీఎస్(హెచ్.డబ్ల్యూ) పాఠశాలలో శుక్రవారం తెలంగాణ అమెరికా తెలుగు సంఘం వారు సేవా డేస్ 2023లో భాగంగా విద్యార్థులకు స్వెట్టర్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు టీటీఏ అడ్వైసరీ కౌన్సిల్ చైర్ డా హమర్నాథ్ పొలిచెర్ల, టీటీఏ అడ్వైసరీ మెంబెర్ శ్రీనివాస మనప్రగడ, రాంప్రసాద్ శీర్ల పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామ పెద్దలు ఎన్ మహేష్ , జి. కిష్టయ్య, టి.నర్సింగ్ రావ్ గాంధీనార్ యూత్ సభ్యులు జి హరి, జి.బాలయ్య , జి. కార్తీక్ , రాంచందర్, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా



వైకుంఠ ఏకాదశి సందర్భంగా మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలో గల మంగాపురం కాలనీలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, ఆలయ ఇ.ఓ రవీందర్ రెడ్డి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.

నవతెలంగాణ-కాప్రా



మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ కాలనీలో భూగర్భ డ్రయినేజీ సమస్య శాశ్వత పరిష్కారం దిశగా హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ ఆధ్వర్యంలో జరుగుతున్న డ్రయినేజ్ పనుల లెవెలింగ్ నాణ్యత ప్రమాణాలను కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు డీజీఎం సతీష్, మేనేజర్ సందీప్, స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

మెరీడియన్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-బోడుప్పల్

ప్రస్తుత కాలానికి అనుగుణంగా విద్యా ప్రమాణాలను మార్చి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే బాధ్యతను పాఠశాలలు తీసుకోవాలని జస్టిస్ బి.విజయసేన్ రెడ్డి అన్నారు. శనివారం మెరిడియన్ పాఠశాలలో (ఉప్పల్) జరిగిన ద్వీతియ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థుల ప్రమాణాలు పెంచేలా పాఠశాల యాజమాన్యం చోరువ తీసుకోవాలన్నారు. భారతదేశం నేడు ప్రపంచ స్థాయిలో అన్ని రంగాలలో అభివద్ధి చెందాలంటే విద్యా వ్యవస్థలో కూడా సమూలమైన మార్పులు అవసర మని అ విధమైన ఏర్పాట్లు మెరిడియన్ పాఠశాల చేస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు అహుతులను ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ పెసరు మాదురి రెడ్డి, ప్రిన్సిపాల్ రోజా పాల్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





దాతృత్వం చాటిన విద్యార్థులు

నవతెలంగాణ-కీసర

నాగారం సెరినిటి మోడల్ హైస్కూల్ విద్యార్థులు దాతృత్వం చాటారు. పాఠశాలలో శనివారం ఘనంగా క్రిస్మస్ ఉత్సవాలు జరపడంతో పాటు అనాధ బాలురకు, అనాధ వద్దులకు విద్యార్థులు తమ చిట్టి చేతులతో సహాయాన్ని అందించారు. తమ తోటి విద్యార్థులతో కలిసి నిత్యావసర వస్తువులైన సబ్బులు, కొబ్బరి నూనె, టూత్ పేస్టలను, బ్రష్‌లను, జండూ బాం, వాజ్ లైన్, షాంపులు, సర్ఫ్ పాకెట్స్, బిస్కెట్ పాకెట్స్‌తో పాటు చలికి తట్టు కునేందుకు దుప్పట్లు ను కూడా సేకరించి తమ దగ్గరలో ఉన్న కరుణా స్వచ్ఛంద సేవాసంస్థలోని బాలురకు, ఐకా మ్ సంస్థ దగ్గర ఉన్న లూర్దుమాత అనాధ ఆశ్రమంలో, ఆర్ఎల్ నగర్ లో కల ఎల్డర్స్ వద్ధాశ్రమంలోని అనాధ వద్దులకు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు. మంచి ఆలోచనతో ముందుకు వచ్చిన విద్యార్థులను, ఉపాధ్యాయులను కరెస్పాండెంట్ నోముల జంగిరెడ్డి అభినందించారు .



క్రీడా పోటీల్లో సత్తా చాటిన విద్యాజ్యోతి విద్యార్థులు

నవతెలంగాణ-బోడుప్పల్

మేడిపల్లి మండలం పరిధిలోని ప్రయివేటు స్కూల్స్ ఆధ్వర్యంలో ఉప్పల్ మున్సిపల్ గ్రౌండ్‌లో నిర్వహించిన వివిధ తరగతుల ఆట పోటీల్లో విద్యాజ్యోతి పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. సీనియర్ బాలురు ఖోఖో విభాగంలో ప్రథమ బహుమతి, సీనియర్ బాలురు కబడ్డీ విభాగంలో మొదటి బహుమతి, సీనియర్ బాలికల కబడ్డీ విభాగంలో మొదటి బహుమతి విద్యాజ్యోతి పాఠశాల విద్యార్థులు గెలు పొందారు. అలాగే బాలుర జూనియర్ కబడ్డీ పొట్టిల్లో విద్యా జ్యోతి విద్యార్థుల సత్తా చాటి ప్రథమ బహుమతి గెలు పొందారు. ఈ సందర్భంగా విద్యాజ్యోతి పాఠశాల డైరెక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి, అనిల్ అయ్యం, వరప్రసాద్‌లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి విద్యా జ్యోతి పాఠశాల ప్రతిభ చూపించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నీలిమ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



స్పీకర్‌ను కలిసిన కె.యం ప్రతాప్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

నూతనంగా నియమితులైన రాష్ట్ర శాసనసభాపతి (స్పీకర్) శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్‌ను, రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, పెద్దలు,శ్రీ కె.యం.ప్రతాప్ కలిసి, శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కె.పి. విశాల్ గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రాచనోల లక్ష్మి, బిజిలి కృష్ణ, మహమ్మద్ పాషా, మహ్మద్ రషీద్, నక్క ప్రకాష్, మాద రమేష్, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కారు డ్రైవర్ అదృశ్యం



నవతెలంగాణ-బాలానగర్

కారు డ్రైవర్ అదృశ్యమైన సంఘటన బాలానగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ కె. భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం... ఐడీపీఎల్ కాలనీ కిశోర్ పరిసర ప్రాతంలో నివాసముండే కిశోర్ కారు డ్రైవర్‌గా పని చేస్తుంటాడు. గురువారం సాయంత్రం ఏపీహెచ్ ఆర్కేలనీ పార్కింగ్ స్థలం వద్ద కేఏ 56 4988 నంబర్ గల కారును పార్క్ చేసి కారులో కూర్చొని ఉన్నాడు. తదనంతరం కారు అక్కడే ఉంది కానీ కిశోర్ కనిపించలేదు. కిశోర్ స్నేహితుడు విశాల్ అతడికి ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. కిషోర్ ఆచూకీ కోసం పరిసర ప్రాంతాలు, బంధువుల వద్ద గాలించినా ఫలితం లేదు. దీంతో కిశోర్ సోదరుడు రాజశేఖర్ బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ముగిసిన వర్క్ షాప్



నవతెలంగాణ-దుండిగల్

గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధి మైసమ్మ గూడలోని నర్సింహరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సొసైటి అప్లికేషన్, ఏఐ అండ్ ఎంల్ ఇన్ సివిల్ అండ్ మెకానికల్ ఇంజినీరింగ్ అంశంపై భారత ప్రభుత్వ సంస్థ విజ్ఞాన సాంకేతిక శాఖ సంశోధన సంస్థ విజ్ఞాన, సాంకేతిక శాఖ శాస్త్ర శాఖ భారత ప్రభుత్వం (సిఎస్ఐఆర్) సహకారంతో వారం రోజులపాటు నిర్వహించిన వర్కషాప్ శనివారంతో ముగిసింది. ఈ వర్క్ షాప్ సాంకేతిక, సామాజిక అభివృద్ధిని ప్రోత్సహించడం కోసం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా కళాశాల కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ ఇలాంటి వర్కషాప్ వల్ల కొత్త కొత్త సాంకేతికతను భావి తరాలకు అందించేందుకు ఉపయోగపడతాయన్నారు. రాబోయె రోజులలో ఇలాంటి వర్కషాప్ నిర్వహించి తద్వారా సమాజానికి హితం చేకూరాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని వారం రోజులుగా నిర్వహించిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. ఎవిఎల్ ఎన్ సుజిత్, డీన్ రాంశుభారెడ్డిలను కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.లోకనాథం, డా.పి.దిలీప్ రెడ్డిలు వారిని అభినందించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా డా.పి.దిలీప్ రెడ్డి నిర్వహించారు. ఈ వర్కషాప్‌లో పాల్గొన్న అధ్యాపకులందరికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్.లోకనాథం సర్టిఫికెట్స్ అందచేశారు. ఈ కార్యక్రమానికి వివిధ విభాగాధిపతులు, పలు కళాశాలల నుంచి అధ్యాపకులు తదితరులు హాజరయ్యారు.

టీవీఆర్ హై స్కూల్‌లో జాతీయ రైతు దినోత్సవం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

దేశానికి అన్నంపెట్టేది రైతన్నేనని అటువంటి రైతు లేనిదే ఏ రాజ్యం లేదని, రైతన్నకు అండగా నిలిచేందకు సమాజంలో ప్రతి ఒక్కరు తమవంతు పాత్ర పోషించాలని టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ రెడ్డి అన్నారు. వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం అపురూప కాలనీలోని టీవీఆర్ మోడల్ హై స్కూల్ లో జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ రెడ్డి... భారతదేశపు 5వ ప్రధానమంత్రి "భారతదేశపు రైతు విజేత"గుర్తింపు పొందిన 'చౌదరి చరణ్ సింగ్' జన్మదినం సందర్భంగ "కిసాన్ దివాస్" జరుపుకుంటామని తెలిపారు. టీవీఆర్ విద్యార్థులు రైతు కష్టాన్ని శ్రమను పండించే విధానాన్ని నృత్య రూపకం ద్వారా చక్కగా వివరించారు. రైతు ఎప్పటికైనా "రారాజు"అని రైతు గౌరవాన్ని పెంపొందించే విధంగా ప్రదర్శనలు నిర్వహించారు. ఒక రైతుకు సామాన్యుడు అందించే ప్రోత్సాహం, ధైర్యం, రైతుకు మనో నిబ్బరం చేకూరుతుంది. కనుమరుగవుతున్న కాల గమనాన్ని మననం చేసుకున్నట్లు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

పలు ప్రాంతాల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



పాస్టర్లకు క్రిస్మస్ కానుకగా నూతన వస్త్రాలను అందించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్...

నవతెలంగాణ-కూకట్‌పల్లి

క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలో ఉన్న పాస్టర్లకు, ఆయన చేతులమీదుగా నూతన వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. లోక రక్షకుడు, కరుణామయుడు ఏసుక్రీస్తు పుట్టిన పవిత్రమైన రోజున జరుపుకునే క్రిస్మస్ పండుగ అందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్‌లోని ప్రజలందరూ కుల, మతాలకు అతీతంగా అన్ని పండుగలు కలిసిమెలిసి చేసుకోవడం ఆనందించదగ్గ విషయం అని అన్నారు. డివిజన్‌లో ఉన్న క్రైస్తవ సోదర సోదరీమణులు అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, పోశెట్టిగౌడ్, వాసుదేవరావు, పాస్టర్స్ ఎమ్. రాజు, ఎమ్.ఎమ్. సురేష్ కుమార్, ఎమ్. సత్యరాజు, ఎ. గోపి తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి: క్రీస్తు జన్మదినం అందరికీ పవిత్రమని యేసు లోకాన్ని ఉద్ధరించడానికి అవతరించాడని, ప్రభువైన యేసు మానవాళికి ఆదర్శనీయుడని, అలాంటి క్రీస్తు జన్మదినం రోజున పాఠశాలలోని విద్యార్థులు బైబిల్ పఠనం, జీసస్ గీతాలాపనలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను పాఠశాల యాజమాన్యం వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ సురభి రవీందర్ రావు, ఆయన సతీమణి సురభి దుర్గా వాణి, డైరెక్టర్ చెన్నమనేని స్రవంతి, ప్రిన్సిపాల్ సురభి తేజస్విని, ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



యస్‌యస్‌డి గ్రామర్ హైస్కూల్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు...

మల్కాజిగిరి : రామకృష్ణాపురంలోని హెలెన్ కెల్లర్స్ స్కూల్ నందు మీనీ కిస్మస్ వేడుకలను పిల్లలు చాలా చక్కగ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షులు లైన్ పటాన్ ఉమరాన్ విచ్చేసినారు. ప్రత్యేక అతిథిగా పాస్టర్ విజయరాజు, వారి బృందంతో విచ్చేసి విద్యార్థులకు సువార్తను ప్రకటించారు. జీసస్ క్రైస్ట్ పుట్టుక జీసస్ సందేశాన్ని ఆటపాటలతో సైకలతో విద్యార్థులు ఎంతో ఉత్సాహాన్ని వ్యక్తపరుస్తూ పండుగ వాతావరణం కలిగించారు. లైన్ పటాన్ ఉమరాన్ మాట్లాడుతూ జీసస్ మన అందరిని రక్షించుటకై భూలోకంలో జన్మించారన్నారు. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం మనకు ఎంతో సంతోషాన్ని తెలియపరుస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ సెల్ఫీ స్టూడెంట్స్ కూడా ఉత్సాహంతో పాల్గొని బధిర విద్యార్థులతో కలిసి క్రిస్మస్ పండుగను చక్కగా చేసుకోవడం హెలెన్ కెల్లర్స్ మేనేజ్‌మెంట్‌కు, ఉపాధ్యాయ బృందానికి చాలా మంచిగా అనిపించిందని కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ముగం తెలిపారు. అదే విధంగా కార్యక్రమాన్ని ఇంత చక్కగా నిర్వహించిన శైలజ, విమల, ఉపాధ్యాయులను అభినందించారు.



హెలెన్ కెల్లర్ స్కూల్లో ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు ...

నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది



- కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జగదీశ్వర్ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ప్రజా పాలనకు నిదర్శనంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను సాగిస్తుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రతి బస్తీలో పర్యటించి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అన్ని విధాలుగా అందేలా చూస్తామని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ బస్తీలో ఇంటింటికి పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కోటిగా పరిష్కారం చూపే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్, నాయకులు సాంబశివరావు, డివిజన్ నాయకులు గోపాల్, ప్రభాకర్, లింగం, రవి, శశిధర్, నాగయ్య గౌడ్, కరుణాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దుతాం



- మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని జై సంతోష్ నగర్‌లో నెలకొన్న అంతర్గత డ్రయినేజీ, రోడ్డు సమస్యలను బస్తీ వాసులు వినాయక్ రెడ్డి, సురేష్ నాగరాజు, మాజీ కార్పొరేటర్ జి.సురేష్ రెడ్డిని కార్పొరేట్ కార్యాలయంలో శనివారం కలిసి అంతర్గత డ్రయినేజీ, రోడ్డు పలు సమస్యలను కాలనీ వాసులు సురేష్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. త్వరితగతిన చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి ఆదేశించారు. వీలైనంత త్వరగా అంతర్గత డ్రయినేజీ వ్యవస్థను మెరుగుపరచి రోడ్లను వెంటనే పునరుద్ధించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమస్యలు లేని డివిజన్‌గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని కాలనీలో ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరిస్తానని సూచించారు.

అక్రమ నిర్మాణాలు తొలగింపు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని ఎల్లమ్మబండ షంషీగూడ వద్ద హెచ్‌టీ లైన్ కింద నిర్మించిన అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు శనివారం కూల్చివేశారు. కూకట్‌పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు హెచ్‌టీ లైన్ కింద నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ సుస్మిత, టీపీఎస్ సోమేశ్వర్, టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుమల, తిరుపతి దేవస్థానంలో మర్రి

నవతెలంగాణ-మల్కాజిగిరి/నేరేడ్‌మెట్



మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, తన సతీమణి మమత రెడ్డి, మిత్రుడు గోగినేని శ్రీనివాస్ దంపతులతో కలిసి ముక్కోటి ఏకాదశి సందర్భంగా తిరుమల కొండపై వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలకు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించారు.

ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని రామకృష్ణాపురంలో గల హెలెన్ కెల్లర్స్ స్కూల్‌లో శనివారం మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా పాఠశాల స్థాపక అధ్యక్షులు లయన్ పటాన్ ఉమర్ ఖాన్, ప్రత్యేక అతిథిగా పాస్టర్ విజయరాజు వారి బృందం హాజరైనారు. ఈ సందర్భంగా వారు, విద్యార్థులకు ఏసు సందే శం, సువార్తను అందచేశారు. జీసస్ క్రైస్ట్ పుట్టుక, జీసస్ సందేశాన్ని వినిపించారు.బధిర విద్యార్థుల ఆట పాటల తో ఎంతో ఉత్సాహ పూరిత వాతావరణంలో ఈ వేడుక కన్నుల పండుగగా జరిగింది.

ఎమ్మెల్యే గాంధీకి అభినందనల వెల్లువ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించిన శుభ సందర్భంగా, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని వివేకానంద నగర్‌లోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చాంద్ పాషా, సాయి బాబు చౌదరి, గంగాధర్ కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, అభిమానులు, తదితరులు కలిసి హర్షం వ్యక్తం చేస్తూ, శాలవతో సత్కరిస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ నా మీద విశ్వాసం ఉంచి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. శేరిలింగంపల్లి ప్రజానీకానికి ఎల్లవేళల ఋణపడి ఉంటానని, నన్ను వెన్నంటి నడిపించిన కేసీఆర్ కి, కేటీఆర్‌కి, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, కార్పోరేటర్లకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, ఉద్యమకారులకు, అందరికీ పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. మరింత భాద్యతగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.

ఆరోహి షూవింగ్ అండ్ ఎంబ్రాయిడరీ మిషన్స్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లిలోని ఎటీసీ హెూటల్‌లో ఆరోహి షువింగ్ ఎంటర్‌ప్రైజెస్ ప్రయివేట్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ ఎండి డాక్టర్ శిరీష మల్లాడి ఆధ్వర్యంలో, శనివారం బ్రదర్ షువింగ్ అండ్ ఎంబ్రాయిడరీ మెషన్స్ ఎగ్జిబిషన్ సేల్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా టీవీ ఆర్టిస్టులు, సినీ నటులు, మోడల్స్ పాల్గొని ఈ ఎగ్జిబిషన్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరోహి సేవింగ్ ఎంటర్‌ప్రైజెస్ ప్రయివేట్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ ఎండి.డాక్టర్ శిరీష మల్లాడి మాట్లాడుతూ.. సాధారణ మహిళగా ఉండిపోకుండా అసాధారణ మహిళగా ఎదగాలనే సదుద్దేశంతో, ఈ సంస్థను ఏర్పాటు చేశామన్నారు. సరసమైన ధరలతో, సులువుగా ఆపరేట్ చేసే విధంగా షువింగ్ అండ్ ఎంబ్రాయిడింగ్ మిషన్స్ విక్రయిస్తున్నామని తెలిపారు. ఇంట్లో ఉండే హౌస్ వైఫ్స్‌కు, జీవితం ఇంతే అని ఇంట్లో ఉండిపోయే మహిళలకు ఈ వ్యాపారం ఒక సువర్ణ అవకాశమని అన్నారు. రెండు లక్షలలోపు ఈ మిషన్లు విక్రయిస్తున్నామని అన్నారు. కావున ఈ సదావకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాగిణి, ఉష, వాహిని, గాయత్రి, టివి ఆర్టిస్టులు, మూవీ, ఆర్టిస్టులు, పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అన బోయిన మల్లేష్ యాదవ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు అనబోయిన మల్లేష్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి పోచంపల్లిలోని ఆయన నివాసంలో దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరై తమ ప్రియతమ నాయకుడిని ఘనంగా సత్కరించి వారి భారీ కేక్ కట్ చేసి బాన సంచారాలు పేల్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మల్లేష్ యాదవ్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోనె మల్లారెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీశైలం యాదవ్, మోహన్ రెడ్డి, శ్యామ్ రావు, సీతారాం రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

బండికి శుభాకాంక్షలు తెలిపిన ఉప్పు రాము



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా నియమితులైన బండి రమేష్‌ను తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర సీనియర్ నాయకుడు ఉప్పు రాముకలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం బండి రమేష్‌నీ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొప్పిశెట్టి దినేష్, గంట శ్రీనివాస్ గౌడ్, తూము సంతోష్, గొట్టిముక్కుల వెంకట్, రాఘవేందర్, అనిల్, రామారావు, అచ్చిరెడ్డి, సత్యం తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ కు చెందిన వివిధ పార్టీల నుంచి వాసు మిత్రబృందం సుమారుగా 500 మందితో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కోలన్ హనుమంతు రెడ్డి ,సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిల సమక్షంలో ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. 14 డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభిమానుల పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి పలు కాలనీల నుంచి వచ్చిన ప్రతినిధులు వారి కాలనీలలో ఉన్న సమస్యలు చెప్పారు. పలు డివిజన్ల కార్పొరేటర్ల వారికి ఎదురైన సమస్యను స్పందిస్తూ ప్రతి కాలనీకి ప్రత్యక్షంగా వచ్చి సమస్యలపై మున్సిపల్ అధికారులతో మాట్లాడి పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో వచ్చిన నేపథ్యంలో రానున్న రోజుల్లో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సమస్యలు పరిష్కరించి ప్రజల మన్నలని కాంగ్రెస్ పార్టీ గెలుచుకుని ముందుకు వెళతామనీ కాలనీ వాసులకు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజ శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాపూజీ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట పరిధిలోని, వెంకటేశ్వర నగర్‌లో గల బాపూజీ హైస్కూల్లో "క్రిస్మస్" పురస్కరించుకొని శనివారం క్రిస్మస్ వేడుకలు ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య సందడిగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ నవ్వా ప్రభాకర్ రావు కేక్ కట్ చేసి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులకు ప్రతి పండగ విశిష్టత తెలియజేస్తూ సంస్కృతి, సాంప్రదాయాలు నేర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





జేఎన్‌టీయూ పూర్వ విద్యార్థులను రాజ్‌భవన్‌లో 'ఛాన్సలర్ కనెక్ట్ అలుమ్ని ఇనిషియేటివ్' మెడిల్స్‌తో ఘనంగా సత్కరిం చారు. జేఎన్‌టీయూ పూర్వవిద్యార్థి అయిన ఇఎస్‌సీఐ డైరెక్టర్ డాక్టర్ రామేశ్వర్‌రావును గవర్నర్ తమిళిసై ఘనంగా సత్కరించి, మెడిల్‌ను అంద జేశారు. రామేశ్వర్‌రావు చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు, ప్రముఖులు పాల్గొన్నారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

నూతన సంవత్సర వేడుకలకు కట్టుదిట్టమైన చర్యలు

- డ్రగ్స్ వినియోగం పై ఉక్కుపాదం
- మైనర్లకు మద్యం అమ్మితే కఠిన చర్యలు
- అవుట్ డోర్ ఈవెంట్లలో డీజేకు అనుమతి లేదు
- రాచకొండ సీపీ సుధీర్ బాబు



నవతెలంగాణ-సిటీబ్యూరో

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రాచకొండ పరిధిలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యల గురించి శనివారం రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు రాచకొండ పరిధిలోని పబ్ లు, బార్లు, రెస్టారెంట్స్, ఫామ్ హౌస్‌లు, వైన్ షాపులు, ఈవెంట్ ఆర్గనైజేషన్ నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ పరిధిలోని డీసీపీలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ బాధ్యతాయుతంగా సహకరించాలని కోరారు. ఈ వేడుకలలో ప్రజలు, యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొంటారని, కాబట్టి శాంతి భద్రతల సమస్య రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ట్రాఫిక్, ఎస్‌ఓటి, షీ టీమ్స్, పెట్రోలింగ్ వంటి పోలీసు బృందాలు వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు, నేరాలు జరగకుండా విధుల్లో ఉంటారని పేర్కొన్నారు.

అవుట్ డోర్ కార్యక్రమాలు జరిగే చోట డీజే బాక్సులకు అనుమతి లేదని, ఎటువంటి బాణసంచా కాల్చడానికి వీల్లేదని, పరిమితికి మించి ఈవెంట్ లోకి ప్రేక్షకులను అనుమతించ కూడదని పేర్కొన్నారు. మహిళలపై ఎటువంటి వేధింపులు జరగకుండా నిరోధించడానికి తమ షీ టీమ్ బృందాలు విధుల్లో ఉంటారని పేర్కొన్నారు. న్యూ ఇయర్ వేడుకల్లో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టడానికి తమ బృందాలు తనిఖీలు చేస్తారని, నిషేధిత డ్రగ్స్ సరఫరా చేసే ముఠాల మీద ఉక్కుపాదం మోపుతున్నామని పేర్కొన్నారు. పబ్ లు, బార్లు, వైన్ షాపులు నిర్దేశిత సమయంలోపు మూసి వేయాలని, మైనర్ యువతకు మద్యం అమ్మే దుకాణాలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వాహనాల పార్కింగ్ కు సరైన ఏర్పాట్లు చేయాలని, తమ షాపులు, పబ్‌లు, రెస్టారెంట్ ల పరిసరాల్లో సీసీటీవీ లు ఖచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నగర శివార్లలో ఉండే ఫామ్ హౌస్‌లలో ఏర్పాటు చేసే కార్యక్రమాలు కూడా నిబంధనలకు లోబడి ఉండాలని, ఎటువంటి డ్రగ్స్ వినియోగం జరగకూడదని, మహిళలతో అసభ్యకర డాన్స్ ప్రోగ్రామ్స్ నిర్వహించకూడదన్నారు.

రోడ్ల మీద ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా ట్రాఫిక్ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రంకెన్ డ్రైవింగ్ పరీక్షలు కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే వాహన యజమానుల మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్ధరాత్రి యువకులు నిర్లక్ష్యంగా అధిక వేగంతో వాహనాలు నడపకుండా, ఎటువంటి బైక్ రేసులు చేయకుండా ఉండేందుకు నిర్దేశిత సమయం పాటు తాత్కాలికంగా ఫ్లై ఓవర్ లను మూసివేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ జానకి, యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర, మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్, ఎస్‌ఓటి డీసీపీ గిరిధర్, డీసీపీ అడ్మిన్ ఇందిర, ఎల్బీ నగర్ డీసీపీ సాయి శ్రీ, ఎస్‌ఓటి డీసీపీ మురళీధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వాహనాలు నడుపుతున్న 17 మంది మైనర్ల పట్టివేత

నవతెలంగాణ-సంతోష్ నగర్

సైదాబాద్ డివిజన్ పరిధిలో సౌత్ ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ ఆదేశం మేరకు సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో ఎస్సై వి. సత్యనారాయణ ట్రాఫిక్ పోలీస్ సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ద్విచక్ర వాహనాలు నడుపుతున్న 17 మంది మైనర్లను పోలీసులు పట్టుకున్నారు. కాలనీ ప్రాంతాల్లో ప్రత్యేక దాడులను కొనసాగించారు. 12 ఏండ్ల నుంచి 17 సంవత్సరాల వయసున్న బాలురు వాహనాలు నడుపుతూ 17 మంది పట్టుబడ్డారు.

బాలుర తల్లిదండ్రులతో పాటు వారికి వాహనాలిచ్చిన యజమానులు కౌన్సెలింగ్‌కు హాజరుకావలసి ఉంటుందని ఎస్ఐ చెప్పారు. ఆ తరువాత న్యాయస్థానం ముందు హాజరై జరిమానా కూడా చెల్లించాలన్నారు. తల్లిదండ్రులు, యజమానులు ఎట్టి పరిస్థితుల్లో మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. దాడులు కొనసాగిస్తామని చెప్పారు. నెంబర్ ప్లేట్ మార్పిడి చేస్తే చట్టరీత్యా నేరమని, హెల్మెట్ లేని, డ్రైవింగ్ లైసెన్సులు, ఇతర పత్రాలు లేని పలువురు వాహనదారులపై కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్ నగర్ స్థానిక నాయకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేయాలి

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



నవతెలంగాణ -ఎల్‌బీనగర్

వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేయాలని పార్టీ శ్రేణులకు కాంగ్రెస్ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇన్‌చార్జి, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు, కార్పొరేటర్లు, కంటెస్టడ్ కార్పొరేటర్లతో సచివాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. వచ్చే ఎన్నికలలో ఎలాంటి ఎత్తు గడలు అవలాభించాలి అనే దానిపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తప్పకుండ వచ్చే ఎన్నికలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానం గెలవాలన్నారు. ఇది అతి ముఖ్యమైన స్థానం గా కాంగ్రెస్ భావిస్తోందని చెప్పారు. గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు అన్ని డివిజన్‌లలో పని చేయాలని కోరారు. కాంగ్రెస్ ఇచ్చిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై పెద్ద ఎత్తు న స్పందన వస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం అవినీతి పై, అప్పుల పై ప్రజల కు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జక్కిడి ప్రభాకర్ రెడ్డి, ధర్పలి రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు.



మలక్‌పేట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

నవతెలంగాణ-సంతోష్‌నగర్

ప్రజల సమస్య పరిష్కారానికి అభివృద్ధి లక్ష్యంగా, సంక్షేమ ఫలాన్ని అందించి మలక్ పేట నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. ఓల్డ్ మలక్ పేట్ డివిజన్ కార్పొరేటర్ ఎండీ సైఫుద్దీన్ షఫీ, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఎంఐఎం యాక్టివ్ సభ్యులతో శనివారం కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా అనేక సంక్షేమ పథకాలు, ఉచిత వైద్య శిబిరాన్ని, పనులను ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం స్థానిక నాయకులు కార్పొరేటర్లు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కరోనా సమయంలో పెద్దలు, పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మలక్ పేట నియోజకవర్గం కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- కార్పొరేటర్ జంగం మధుకర్ రెడ్డి

నవతెలంగా- సంతోష్ నగర్

ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం మధుకర్ రెడ్డి సింగరేణి ఆఫీసర్స్ కాలనీలో జరుగుతున్న ఎస్ఎన్‌డీపీ నాలా పనులను శనివారం పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ పనులు వేగవంతంగా, నాణ్యత ప్రణాళికతో పూర్తి చేయాలని ప్రాజెక్ట్ జోన్ ఈస్ట్ డివిజన్ ఈఈ రోహిణి, డీఈ కార్తీక్, ఏఈఈ భరత్ భూషణ్ రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డి, కాలనీ కమిటీ సభ్యులు కె ఆర్ సి రెడ్డి, సర్వేశ్వరరావు, రాజశేఖర్ రెడ్డి, కెఎస్ ఎన్ రెడ్డి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



స్కాలర్‌షిప్ ,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి.శంకర్

నవతెలంగాణ-హయత్‌నగర్

విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న స్కాలర్ షిప్,ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదలయ్యేలా చూడాలని ఎమ్మెల్యే దేవి రెడ్డి సుదీర్ రెడ్డికి ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి.శంకర్ వినతిపత్రం అందజేశారు. అనంతరం శంకర్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న రూ.7 వేల కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వమే నిర్లక్ష్యం చేసిందని ఈ ప్రభుత్వమైనా విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుండె శివకుమార్, స్టాలిన్,అరుణ్, షేక్ షావళి తదితరులు పాల్గొన్నారు.

లార్డ్స్ హై స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-మీర్‌పేట్

జిల్లెలగూడ లార్డ్స్ హైస్కూల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు క్రిస్మస్ తాత, ఏంజిల్ డ్రెస్ వేషధారణతో అందరిని ఆకట్టుకున్నారు. పిల్లలు చేసిన నత్యాలు, పాడిన పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో లార్డ్స్ విద్యాసంస్థల చైర్మెన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ శ్రీలత, డీన్ సతీష్ కుమార్, ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో యువత రాణించాలి

- ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-సంతోష్ నగర్

ఉద్యోగుల కోసం నిరీక్షించకుండా స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని యువత రాణించాలని ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఐ ఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సామ నరసింహ రెడ్డి ఫంక్షన్ హాల్ ఎదురుగా ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటైన ద పవిలియన్ మండి ఆల్ అబౌట్ క్రికెట్ అండ్ ఫుడ్ ను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు నిషికాంత్ రెడ్డి, రవి ముదిరాజ్, గౌతమ్, వినయ్, రాజేష్‌లు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరిస్తూ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన అన్ని రకాల భోజన బండారాలు ప్రత్యేకత ఉండాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన వెరైటీలను అందించి ప్రజల మన్నలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. పరిశుభ్రత, నాణ్యతలో జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఉమా మహేశ్వర్, పెద్దలు అభిమానులు, నాయకులు, సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రపతిని కలిసిన లోటస్ లాప్ విద్యార్థులు



నవతెలంగాణ-తుర్కయంజాల్

హైదరాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో బస చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును లోటస్ లాప్ విద్య సంస్థల చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి పాఠశాల విద్యార్థులతో పాటు శనివారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రథమ పౌరురాలు, భారత సర్వ సైన్యాధ్యక్షురాలైన రాష్ట్రపతిని కలవడం ఎంతో గర్వకారణం అని అన్నారు. రాష్ట్రపతిని కలవడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థి దశలో రాష్ట్రపతిని కలవడం జీవితంలో మరిచిపోని జ్ఞాపకంగా మిగిలిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది శివరామ కష్ణ, నిహారిక, ఆరాధ్య, సహస్ర, మేఘ సంజన, మణికంఠ, లాహిత్య, కార్తీక వర్ధిని, లావణ్య కార్తీక రెడ్డి, అక్షర, హర్ష వీరేంద్ర జోషి, అదితి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీల సస్పెన్షన్ ఎత్తివేయాలి

- సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డి
- హస్తినాపురంలో నందనవనంలో నిరసన కార్యక్రమం



నవతెలంగాణ - హస్తినాపురం

పార్లమెంట్‌లో 146 మంది ఎంపీలపై విధించిన సస్పెన్షన్‌కు ఎత్తివేయాలని సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డి, ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య డిమాండ్ చేశారు. లోక్ సభ ,రాజ్యసభలలో 146 మంది పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేయడానికి నిరసిస్తూ సీపీఐ(ఎం) ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో హస్తినాపురం డివిజన్ పరిధిలోని నందనవనంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి చెందిన ఎంపీ ఇచ్చిన పాస్ ద్వారా ఆగంతకుడు పార్లమెంట్లోకి చొరబడి పొగ బాంబు వేశాడని విపక్ష ఎంపీలు దేశ భద్రతపై నిరసన తెలపడం జరిగిందన్నారు. అయితే దేశానికి భద్రత కల్పించాలని ఇండియా కూటమి సభ్యులు ప్రశ్నించినందుకు 146 మంది పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడం దారుణం అన్నారు. ఎవరైతే ఆగంతకుడు పార్లమెంట్‌లోకి పోవటానికి పాసులు ఎవరు ఇచ్చారో వారిపైన ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఎలా వచ్చారని అడిగిన ప్రతిపక్షల సభ్యులను సస్పెండ్ చేయడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎటువైపు అడుగులేస్తుందో భారత ప్రజానికం ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ కమిటీ సభ్యులు ఎండీ కమర్, ఆర్ పాండు, బి. దుర్గారావు, పురుషోత్తం చారి ,శ్రీను యాదవ్ ,శ్రీనివాస్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నాగోల్‌లో ఘనంగా సింగరేణి దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ -నాగోల్

సింగరేణి సంస్థ ఆవిర్భవించి 134 సంవత్సరాల గడిచిన సందర్భంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం నాగోల్ డివిజన్‌లోని లలిత నగర్ లో గల కమ్యూనిటీ భవనంలో సింగరేణి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి, సీనియర్ సిటిజన్ ఎస్.ఎస్ వి ప్రసాద్‌ను భీష్మ అవార్డుతో సత్కరించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం నూతన కమిటీ లో అధ్యక్షులు గా దండం రాజు, రాంచందర్ రావు, ప్రధాన కార్యదర్శిగా బుపెల్లి బానయ్య, ఉప ప్రధాన కార్యదర్శిగా ఆళవందార్ వేణు మాధవ్, ఉపాధ్యక్షులుగా కుంచె బీరయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎస్.నర్సింగ్ రావు, సంయుక్త కార్యదర్శిగా ఎస్.కె.మీరా, ముఖ్య సలహాదారుగా టి. ఉమాకర్ కోశాధికారిగా యం.విజయబాబులతో పాటు 14 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో వివిధ జిల్లాల్లో నుంచి వచ్చిన ప్రతినిధులు మాట్లాడుతూ వారి సమస్యలను ఏకరువు పెట్టారు. కోల్ మైన్స్ పెన్షన్-1998 పథకంలో పేర్కొన్న నిబంధన ప్రకారం ప్రతీ మూడు సంవత్సరాలకు ఒక సారి సమిక్షించి, కరువు భత్యంతో కూడిన పెన్షన్ చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు అసెంబ్లీ లో తీర్మానించాలని కనీస పెన్షన్ 15,000 రూపాయలు చెల్లించాలని, సీపీఆర్ఎంఎస్ మెడికల్ కార్డు ద్వారా అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా అపరిమితంగా దేశ వ్యాప్తంగా అన్ని హాస్పిటళ్లలో అందించాలని, వారు డిమాండ్ చేశారు. అదే విధంగా విశ్రాంత ఉద్యోగులకు నెలవారి మందులు, సింగరేణి హాస్పిటల్స్‌తో పాటు ముఖ్య నగరాల్లో ఇచ్చే ఏర్పాట్లు చేయాలని, హైదరాబాద్, తెలంగాణ లోని ముఖ్య పట్టణంలో సింగరేణి విశ్రాంత కార్మికులకు విశ్రాంత భవన్ నిర్మించాలని, విశ్రాంత అధికారులకు సింగరేణి గెస్ట్ హౌజ్ లలో వసతి కల్పిస్తున్నట్టుగా విశ్రాంత కార్మికులకు అనుమతి ఇవ్వాలని, వివిధ ఏరియాల్లో ఖాళీగా ఉన్న క్వాటర్స్ లను రిటైర్డ్ కార్మికులకు కేటాయించాలని వారు కోరారు. సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు ప్రత్యేక సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని, తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని, ఆర్.టి.సి బస్సులో వయో వద్దులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని, తక్కువ పెన్షన్ పొందుతున్న వారికి వధ్యాప్య పెన్షన్ చెల్లించాలని, సింగరేణి విశ్రాంత కార్మికుడు మరణిస్తే దహన సంస్కార ఖర్చులు కింద రూ. 10,000 రూపాయలు చెల్లించాలని, బీబీ నగర్ ఎయిమ్స్‌లో ప్రత్యేకంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు వైద్య సౌకర్యం కల్పించాలని, ఇరవై లక్షల గ్రాట్యుటి సీలింగ్ 1-1-2017 నుంచి అమలు పరచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తో పాటు, సింగరేణి యాజమాన్యం తమ డిమాండ్స్ పరిష్కరించాలని కోరుతు తీర్మానించారు.

కాలనీ అభివృద్ధికి సహకరించాలి

- ఎమ్మెల్యేకు, కార్పొరేటర్‌కు రాక్ టౌన్ కాలనీ సంక్షేమ సంఘం కమిటీ సభ్యుల వినతి




నవతెలంగాణ-నాగోల్

నాగోలు డివిజన్‌లోనిరాక్ టౌన్ కాలనీలో అభివద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని కోరుతూ నూతనంగా ఎన్నికైన రాక్ టౌన్ కాలనీ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు శనివారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, నాగోల్ కార్పొరేటర్ చింతల్ అరుణ సురేందర్ యాదవ్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల్లో మరోసారి విజయం సాధించిన ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించారు, అదేవిధంగా కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్ యాదవ్‌లను శాలువాతో సత్కరించారు. అనంతరం కాలనీలో జరిగే అభివద్ధి పనులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ రాక్‌టౌన్ కాలనీ అభివద్ధికి తోడ్పడాలని కోరుతూ రాతపూర్వకంగా వినతి పత్రాన్ని అందజేశారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను రాక్ టౌన్ కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకుంటానని, అదేవిధంగా రాక్ టౌన్ అభివద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్ రెడ్డి, మణిపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సూర్యనారాయణ, సంపత్ కుమార్, మాధవరెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 9 కేసులు నమోదు

నవతెలంగాణ-సంతోష్ నగర్

చంపాపేట్ డివిజన్ చౌరస్తా యాదిరెడ్డి గార్డెన్ వద్ద సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. సౌత్ జోన్ ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ ఆదేశం మేరకు సీఐ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించగా సుమారు 9 కేసులను నమోదు చేసినట్టు ట్రాఫిక్ ఎస్సై సత్యనారాయణ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 8 మంది ద్విచక్రవాహనాదారులు, 1 ఆటో డ్రైవర్‌పై కేసులు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ఎన్ని అవగాహన కార్యక్రమాలను నిర్వహించినా వాహనదారుల్లో మార్పు రావడం లేదన్నారు.

ట్రాఫిక్ విభాగంలో తగ్గిన కేసులు...

- రాచకొండలో ఈ ఏడాది 21,78,708 కేసులు
- మద్యం సేవించి వాహనాలు నడిపి 279 మంది జైలుకు..



నవతెలంగాణ-హాయత్ నగర్

రాచకొండ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ విభాగంలో గతేడాది కంటే ఈ ఏడాది కేసులు తగ్గాయి. ఈ మేరకు ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసులు ఈ ఏడాది వార్షిక నివేదకను విడుదల చేశారు. కమిషనరేట్ పరిధిలో మూడు ట్రాఫిక్ డివిజన్‌లు ఉన్నాయి. మల్కాజిగిరి డివిజన్ పరిధిలో ఉప్పల్, కుషాయిగూడ,మల్కాజిగిరి. భువనగిరి డివిజన్ పరిధిలో చౌటు ప్పల్, భువనగిరి, యాదాద్రి. ఎల్బీనగర్ డివిజన్ పరిధిలో వనస్థలిపురం, ఎల్బీ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లు ఉన్నాయి. అందులో ప్రధానంగా మోటారు వెహికిల్ చట్టవ్యతిరేకమైన నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపిన వారిపై గత ఏడాది మొత్తం 21,95,373కేసులు నమోదవ్వగా వారి నుంచి 78,56,93,231 రూపాయల నగదు వసూలు అయ్యాయి. అయితే ఈ ఏడాది 21,78,708 కేసులు నమోదు అవ్వగా వాటి నుంచి రూ. 68,90,30,755 నగదు వసూలు అయిందని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. అందులో హెల్మెట్ లేకుండా,సీటు బెల్ట్ లేకుండా,రాంగ్ రూట్‌లో, సిగ్నల్ జంప్ చేసి వాహనాలు నడిపిన,నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపిన, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదయ్యాయి. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై గత ఏడాది 14639 కేసులు నమోదవ్వగా 472మంది జైలుకు వెళ్లారు. అయితే ఈ ఏడాది మూడు డివిజన్ లలో 16155 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదవ్వగా 270మంది జైలుకు వెళ్లారు.




ట్రాఫిక్ నియంత్రణ కు సహకరించాలి:డీసీపీ శ్రీనివాసులు ట్రాఫిక్ నియంత్రణ కు ప్రతి ఒక్కరూ సహకరించాలని యల్ బి నగర్ 2 ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసులు సూచించారు. పెరుగుతున్న వాహనాల రాకపోకలతో పాటు భూ విస్తీర్ణం తక్కువగా ఉండడం,గతంలో లాగా భారీగా పెండింగ్ లో చలాన్ లు కల్గిన వాహనాలను సీజ్ చేసే అవకాశం లేకపోవడంతో, నిరంతరం సీసీ కెమెరాల నిఘా తో ట్రాఫిక్ జామ్ కాకుండా చూస్తున్నాం.నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై,డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని అన్నారు.

ముసరాంబాగ్ బ్రిడ్జి పనుల కోసం
ట్రాఫిక్ మళ్లింపు

నవతెలంగాణ-అంబర్‌పేట

మూసారాంబాగ్ వద్ద మూసీనదిపై ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతోంది. దీంతో ఈ మార్గాన్ని తాత్కాలికంగా మూసివేశారు.ప్రాంతంలో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి వస్తాయని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ప్రయాణికులకు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యామ్నాయదారులనుసూచించారు. అంబర్‌పేట నుంచి మూసారాంబాగ్ ఫ్లైఓవర్ మీదుగా మలక్ పేట టీవీ టవర్ వైపు వెళ్లే వాహనదారులు అలీ కేఫ్ క్రాస్ రోడ్డు వద్ద జిందాతిలిస్మాత్, గోల్నాక న్యూబ్రిడ్జి హైటెక్ ఫంక్షన్ హాల్, అఫ్జల్‌నగర్ వైపు మళ్లిస్తున్నట్టుగా తెలిపారు. అక్కడి నుంచి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద కుడి మలుపు తిరిగి పిస్తా హౌస్, మూసారాంబాగ్ జంక్షన్ వైపు వెళ్లాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా వాహనదారులు ఇతర మార్గాల ద్వారా వెళ్లి సహకరించాలని సూచించారు.



PASSPORT MISSNIG

Name: **Thudi Vasumathi,W/O Thudi Srinivas Reddy,** Address: 2-2, Mannevaripally,Achampet Mandal, Mahabubnagar Telangana-509375. Passport NO: **S7377031** Note: That my original Indian valid Passport has been lost while we Painting house. If any body found Please Contact:
Thudi Vasumathi: +91-9966801970.

**IN THE COURT OF IX ADDL. CHIEF JUDGE
CITY CIVIL COURT
AT: HYDERABAD
G.W.O.P. 40 OF 2023**

Between:-
Mrs.Suguna Karedla @ Suguna Tumuluri W/o late Kishore Tumu luri, Age 48 years R/o.Flat No.402, Sunrise Castle, Road. No.1, Fair Field Colony, Neknampur, Mani konda, R.R. District - 89. T.S. Aadhaar 8393 3327 7388.
......Petitioner
Vs
Dr.Silamgari Hema Nandini and others
.....Respondents
To,
All Concerned.
.....Respondent No.3

Take notice that the above named Petitioner filed a Petition under Miority/ Guardians & Wards Act before the Hon'ble IX ADDL Chief Judge City Civil court at Hydera bad, praying the Hon'ble court for a permission to Sell the Un Divided share of the Minor Girl Aarsha Tumuluri in the Petition Schedule property, which is mentioned below.
"All the Residential Flat No. 203 on the Second Floor admeasuring 1080 sft with UDS of land 34 sq yards out of 932.88 sq yards in premises H.No.2-2-186/18/4/3, 2-2-186/18/4/2 & 2-2-186/18/4/1, known as Vijetha Parkside, situated at Ramakrishna Nagar, Amberpet, Hyderabad "
The Said Guardian and Wards O.P.No.40 of 2023 is posted for appearance on **23-01-2024,** Any person or authority having any objection & claims, in the matter, such person or auth authority are hereby informed to be present before the said court on **23-01-2024 at 10.30 A.M** either in person or through an advocate and submit their claims if any in writing, on failure to appear, represent the matter on the said date, the Hon'ble court will pass orders as per law.

**K. PRABHUKUMAR
ADVOCATE,**
HYDERABAD.
Counsel for petitioner
9246506937

**IN THE COURT OF THE HON'BLE IX ADDL.DISTRICT JUDGE R.R. DISTRICT
AT: L.B. NAGAR
O.S.NO.507 Of 2022**

Between:
G.Madhava Reddy and others
......Plaintiffs
AND
Smt M.Anjamma and others
.......Defendants
To,
01.E.Kiran Kumar S/o ESR Anjaneyulu, Aged about 46 years, Occ: Finance Profession, R/O. Flat.No.404, Swapnika Heavens, Kalyan Nagar,Phase 1, S R Nagar, Hyde-500038.
(Proposed Defendant No.30)
02.Vinod Shanth Gopala S/o G.Vasu, Aged about 51 years, Occ:Finance Professional, R/O. H.No.2-3-504/14/B/2, Akash Nagar Amberpet, Hyderabad- 500013.
(Proposed Defendant No.32)
03.M/s Aashray Properties, Rep.by its Partner V.Mahender S/O Late V.Seetha Ram, Aged about 38 years Occ: Business, R/o.Plot.No. 217, Road No.4, Threemurthy Colony, Mahendrahills, Secunderabad-500 026.
(Proposed Defendant No.33)
04.Thirumala Shetty Balasubramanyam S/o T.Harinath, Aged about 47 years, Occ: IT leader, R/o H.No.20-200, Akula Street, Cuddapha, Andhra Pradesh..
(Proposed Defendant No.36)
05.Vunka Shekar Babu S/o V.Krishna Murthy, Aged about 59 years, Occ: Business, R/o Flat.No. 401,B Block, 6-3-1119, Adithya Elite, Somajiguda, Hyderabad-16.
(Proposed Defendant No.37)
Whereas the above Plaintiff has filed the Suit along with Interlocutory application to implead you vide **I.A.No.204 Of 2023** against you. The above suit along with the said I.A is posted to **03-01-2024** for your appearance.You are hereby summoned to appear in person or through your pleader with your defence if any at **10.30 a.m.** on the above said date before this Hon'ble Court, failing which the suit will be heard and determined exparte.

(By order of the Hon'ble Court)
Sd/-
**M.RAMA DASU,
B.MANIKYAM,
B.ANNAPURNA,
Advocates**
Office at: # H.No.3-3- 108/A/1, Opp : Mahadev Sweet house, New Friends Colony, Hyderguda, Attapur, Hyderabad-48,
Mobile: 9848833155,9849247341.
Counsel for plaintiff

**IN THE COURT OF THE HON'BLE IV Addl. JUNIOR CIVIL JUDGE -cum- XV AMM:
Medchal – Malkajgiri district
At: Kukatpally - Court Complex
O.S. NO. 860 OF 2022**

Between:-
Punjab National Bank
Kukatpally Branch, Hyderabad
.....Plaintiff
AND
Mr. Sayed Naseer S/o. Syed Bhasheer, H.no.16-224, Rodamisri Nagar, Gajularamaram Road, IDA Jeedimetla, Hyderabad - 500 055. T.S.
.....Defendant

NOTICE

Please take notice that the Plaintiff FILED BY THE suit for recovery of money under U/S 26 ORDER VII RULE 1 & 2 OF CPC against the defendant/Respondent of you and Hon'ble court Registered the case under O.S. NO. 860 of 2022.
The Hon'ble court was pleased to order notice through paper publication to the Defendant/Respondent and posted to case **02.01.2024** at 10.30 AM for the appearance of the above Defendant/Respondent Mr. Sayed Naseer S/o. Syed Bhasheer. Therefore, the above of you are hereby informed to appear either in person or through Advocate before the Hon'ble IV Addl Junior Civil Judge Court -cum- XV AMM, Medchal – Malkajgiri Dist, at Kukatpally - court complex, Prashanth Nagar I.E, Kukatpally, Hyderabad on the above said date, failing which you will be set ex party and the O.S. No. 860 of 2022 will be preceded against you in your absence.

**Order of the Court.
S.V. RAMAKRISHNA,
ADVOCATE**
F/403, SVsVJ Mansion, KPHB colony, Kukatpally, Hyderabad-72
Mobile: 99408076065

**IN THE COURT OF THE HON'BLE IV Addl. JUNIOR CIVIL JUDGE - cum- XV AMM:
Medchal – Malkajgiri district
At: Kukatpally - Court Complex
OS No. 1181 of 2022**

Between:-
Punjab National Bank
Kukatpally Branch, Hyderabad
.....Plaintiff
AND
D-1. M/s. Unico Support Services Rep. by its Partners :
D-2. Sri Pavan Kumar Chimata &
D- 3. Sri Santosh Kumar Bollepalli
Regd. Office: Flat No.A-6, Plot No-53, Kanaka Durga Mansion,Phase-V, KPHB, Hyderabad-500085.
.....Defendant

NOTICE

Please take notice that the Plaintiff FILED BY THE suit for recovery of money under U/S 26 ORDER VII RULE 1 & 2 OF CPC against the defendant/Respondent of you and Hon'ble court Registered the case under O.S. NO. 1181 of 2022.
The Hon'ble court was pleased to order notice through paper publication to the Defendants/ Respondents 1 to 3 and posted to case 10.01.2024 at 10.30 AM for the appearance of the above Defendant/Respondent D- 1. M/s. Unico Support Services Rep. by its Partners : D- 2. Sri Pavan Kumar Chimata & D- 3. Sri Santosh Kumar Bollepalli.
Therefore, the above of you are hereby informed to appear either in person or through Advocate before the Hon'ble IV Addl Junior Civil Judge Court -cum- XV AMM, Medchal Malkajgiri District, at Kukatpally - court complex, Prashanth Nagar I.E, Kukatpally, Hyderabad on the above said date, failing which you will be set ex party and the O.S. No. 1181 of 2022 will be preceded against you in your absence.

**Order of the Court.
S.V. RAMAKRISHNA,
ADVOCATE**
Mobile: 99408076065
F/403, SVsVJ Mansion, KPHB colony, Kukatpally, Hyderabad-72

**IN THE COURT OF THE HON'BLE XIV ADDL JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT,
AT: HAYATHNAGAR
O.S.No. 927 OF 2023**

Between:-
1.Dontaraju Naga venkata Sirisha w/o. Late Dontaraju Venkata Murali Krishna, aged: 47 years Occ: House wife
2.Suchith Naga Sri Dontaraju S/o/.Late Dontaraju Venkata Murali Krishna, Aged: 20 Years Occ: Student
Both are R/o. H.No. 8-7, Plot No. 12 & 13, Sai Srinivasa Hills, Mathuguda, Nagole, R.R.Dist
.....Plaintiffs
AND
1 The M.R.O., Abdullapurmet
2. All CONCERNED
.....Defendants

Take notice that the Plaintiffs herein have filed the suit for Declaration to declare the Plaintiffs as legal heirs and successors; against the defendant No.2 herein. The above case is posted to 10-01-2024 for your appearance. Hence you are hereby directed to appear before this Hon'ble Court on **10-01-2024 at 10.30 a.m.** personally or through an Advocate, failing which the matter will be decided on merits.

(BY THE ORDER OF THE COURT)
**B. Padmaja Reedy
M. Rajesh Reddy
ADVOCATES**
Plot No.16 & 17, Sai Srinivasa Hills Mathuguda, Nagole R.R.District-500068.

PUBLIC NOTICE

The public is here by informed that **SRI. NARRA RAMAIAH S/O SUBBARAO,** has lost the property documents on 16-12-2023 at 2.30 pm while travelling from Mehdipatnamto Narsingi, whereas, the lost Link documents whose schedule of property shows that Open Plots bearing Nos.95 And 98 of Survey Nos.260/9,260/ 1,260/5,257 /2,257 /6,251/4,254/2,262/5,260 /2,261 /2,262/3,265/8,257/4,260/6,261,262/7,a nd 257/3,261/7.Plot no.95 admeasuring 293 Sq. Yards and Plot no.98 admeasuring 300 Sq. YardsSituated at Bowrampet Village, Qutubullahpur Mandal, Medchal-Malkajgiri District, Telangana State. The Registered Sale Deed Document No.1501/1985, Dated:24/01/1985, of plot no 98 andThe Registered Sale Deed Document No.1902/1985, Dated:25/02/1985, of plot no. 95 Registered at S.R.O. Medchal which was purchased from its absolute owners.Smt.Rukmini w/o Vaidyanathan, and Smt.Anantha Lakshmi w/o K.N.Parmeswaralyer. If anybody find such document, they are requested by our clientSRI. NARRA RAMAIAH S/O SUBBARAO, to return it to the below address and shall be rewarded with Good and Handsome money.

sd-
**M.S LEGAL ASSOCIATES
ADVOCATE
G.VENKAT RAM REDDY
MOHAMMED RAHMAN**
Flat No: 20 Soni,Commercial Complex Kukatpally Hyderabad -500072
mobile no : 9963278477

**PUBLIC NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE,
R. R. DISTRICT,
AT: HAYATH NAGAR
O.S. No. 932 OF 2023**

Between:
1. Laxmi Heerekar
2. Heerekar Akshay
.......Plaintiffs
AND
1. Thasildhar, Abdullapurmet Mandal, R R Dist.
2. To whomsoever it may concern
....Defendants
To,
To Whomsoever it may concern

It is hereby take notice that the plaintiffs herein have filed the above suit in the above mentioned court for declaration of legal heirs and successors of deceased Heerakar Durgesh @ Durgesh Babu who was died on 21-07-2021. The said matter is posted to 10-01-2024 for appearance of any objectionable persons. Therefore it hereby informed that if anybody having interest or claim on the legal heirs of said deceased person may appear in the above-mentioned court by 10: 30 A.M., either in person or through an advocate on the above-mentioned date. If you failed to appear before the court, the Hon'ble Court would be decided the matter in your absence.

SCHEDULE OF PROPERTY

All that plot no.97 (North part), admeasuring 200 Sq. yards equivalent to 167.00 square meters, in survey Nos. 86, 87, 88 and 89 situated at Kuntloor Village, Abdullapurmet Mandal (erstwhile Hayathnagar Mandal) Ranga Reddy District and boundedfollows.
NORTH :: Plot no.98
SOUTH :: Plot No.97 (South Part)
EAST :: 40 Wide Road
WEST :: Plot no.100

**(BY ORDER OF THE COURT)
MEKALA SATISH
ADVOCATE**
Office At: 4-2-86, Old Road, Hayathnagar, R.R District
Cell No.9985771982

**IN THE COURT OF THE HON'BLE II Adll JUNIOR CIVIL JUDGE cum II Addl MM AT: MALKAJIGIRI
O.S. No. 392 OF 2022**

**BETWEEN:
UNION BANK OF INDIA
and having one of the Branch office at Sainikpuri
Rep. by its Authorized officer
J Shankar Rao
S/o J Pandu Ranga Vittal
Age 46 yrs Occ: Chief Manager
....Plaintiff
AND
Pandugullollu Naga Raju
S/o P Narayana Goud
Age Major, Occ Business
H No12-115/1,
Sree Venkateswara Colony
Dammaiguda, Nagaram,
Hyderabad ....Defendants**

Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to **19-01-2024** at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.

**//BY ORDER OF THE COURT//
B. Praveen Kumar
& Florance Mary. Advocates,
Office at 105, Hanmath Reddy Complex, Chittareddy Colony, Tadbund X Road Secunderabad.**

**IN THE COURT OF THE HON'BEL PRINCIPAL JUNIOR CIVIL JUDGE IBRAHIMPATNAM
RANGA REDDY DISTRICT
AT: IBRAHIMPATNAMI
O.S.No. 91 OF 2023**

BETWEEN:
Nakka Yadamma & Others
.....Plaintiff
AND
Nakkanamoni Srisailam & another
.....Defendants
To,
D2.Sirsanagandla Raghavendra Rao S/o.Jaipal Rao, aged about 32 years, Occ: Business, R/o.1-4-423/4, SRL Colony, Kothapet Hyd

NOTICE

Please take notice that the above-mentioned case plaintiffs filed Partition and separate possession: The case is coming for your appearance i.e., Defendant No.2 The Hon'ble Court was directed me to serve Notice to D2, and you are hereby directed to appear before this Hon'ble court **at.10:30.am 27.12.2023** otherwise the suit will be heard in your absence

**// BY ORDER OF THE COURT
M/s.MOHD GULAM HYDER,
J.P.MAHENDER
ADVOCATES**
Plot.No.57, Thirumala Hills colony, Ibrahimpatnam, Municipality, Ranga Reddy dist-501506
Cell:9912546709

**PUBLIC NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE, R. R. DISTRICT,
AT: HAYATH NAGAR
O.S. No. 930 OF 2023**

Between:
Aela Kamalamma and others
.......Plaintiffs
AND
1. Thasildhar, Abdullapurmet Mandal, R R Dist.
2. To whomsoever it may concern
....Defendants
To,
To Whomsoever it may concern

It is hereby take notice that the plaintiff's herein have filed the above suit in the above mentioned court for declaration of legal heirs and successors of deceased Aela Yadaiah was died on 25-08-2020. The said matter is posted to **19-01-2024** for appearance of any objectionable persons. Therefore it hereby informed that if anybody having interest or claim on the legal heirs of said deceased person may appear in the above-mentioned court by 10: 30 A.M., either in person or through an advocate on the above-mentioned date. If you failed to appear before the court, the Hon'ble Court would be decided the matter in your absence.

SCHEDULE OF PROPERTY

All that piece and parcel of the land bearing plots no. 7 and 8, admeasuring 221 and 233 Sq. yards respectively total admeasuring 454 Sq.yards covered in Sy.No. 302 and 304 situated at Pasumamala Village, Abdullapurmet Mandal (erstwhile Hayathnagar Mandal) Ranga Reddy District and bounded follows.
NORTH :: Plot no. 6
SOUTH :: 15' Wide Road
EAST :: 25' Wide Road
WEST :: House of B. Yadaiah

**(BY ORDER OF THE COURT)
BANDI NARESH
ADVOCATE**
Office At: 4-2-86, Old Road, Hayathnagar, R.R District
Cell No.9985771982

PUBLIC NOTICE

The general public are hereby informed that **Sri. K. Kalyana Chakravarthy, S/o K. Narsing Rao**, aged about 38 years, Occ: Advocate, R/o H.No. 1-7-510/10, Harinagar, Zamisthanpur, Hyderabad-500020, Telangana State, has approached M/s Shriram Finance Ltd, Basheerbagh Branch, Hyderabad, for depositing his title deeds vide Registered Gift Deed Doct. No. 2850/2023 dated 25-06-2023, by way of equitable mortgage in respect of schedule property for securing his future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) days from today, failing which the loan amount will be sanctioned to Sri. K. Kalyana Chakravarthy, S/o K Narsing Rao, and no claim or no objection of any nature thereafter will be entertained thereafter
Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that the House bearing GHMC No. 1-7-495/12, (PTIN No. 1090135210) admeasuring 237 Sq. Yds or 198.15 Sq.Mtrs, Situated at Risalgadda, Zamisthanpur, Hyderabad, Telangana State and Bounded as follows:
NORTH: 40'0 Wide Road
SOUTH: Neighbour's Property
EAST: Neighbour's Property
WEST: H.No. 1-7-495/11

**For NomosVistas, The Lawyers,
Govardhan Venu,
Advocate & CEO**
C-701 Skyline & Sterling Residency,
Basheerbagh, Hyderabad 29.
Mob:- 9849091266

**IN THE COURT OF THE HON'BLE Spl JUDICIAL MAGISTRATE OF FIRST CLASS (EXCISE)-CUM-V ADDL JUNIOR CIVIL JUDGE
RANGA REDDY DIST
AT L.B.NAGAR
O.S.NO.526 Of 2021**

Between:-
Ch.Ramesh Chander Reddy S/o Late Ch.Venkat Ram Reddy Aged about 62 Years, Occ: Business, R/o H.No.2-2-18/31, B 27, Flat No.405, D.D.Colony, Amberpet, Hyderabad.
......Plaintiff
A N D
01) Rambha Satyanarayana S/o R.Sivu Naidu, Aged about 63 years, Occ: Retired, R/o H.No.6-3-355, Hindi Nagar Colony, Panjagutta,Hyderabad, Telangana State - 500 002.
.....Defendant

WHEREAS the above named Petitioner/Plaintiff has made an application to this Court.You are hereby required to appear in this court in person or by a pleader duly instructed on the **12 th day of JAN 2024 at 10-30 AM** to show cause of against the Application, failing which the said Application will be heard and determined exparte.

//Order by the Court//
Yours truly
**KVG KRISHNA,
M.RAMADASU,
Advocates,**
Address for service
H.No.3-4-472, Narayana Guda, Hyderabad-27
Cell: 98488 33155

**IN THE COURT OF THE I SENIOR CIVIL JUDGE,
CITY CIVIL COURTS,
AT : HYDERABAD
O.S.NO. 457 OF 2023**

Between:-
B. Vyshnavi
.......Plaintiff
And
All Concerned & others
.... Defendants
To,
All Concerned

Please take notice that the above plaintiff filed suit for declaration of legal heir and the said suit stand posted for your appearance on **19-01-2024** before the above court. Please do appear before the said court on the said date at 10.30 a.m. in person or through counsel, failing which the matter will be decided in your absence.

SUIT SCHEDULE PROPERTY

All that house bearing municipal No. 15-4-128, 15-4-128/2, 15-4-128/3, measuring about 128 Sq. Yds, equivalent to 107 Sq. Mtrs Vittoba Mandir, (Vittoba Nagar) Osmanshahi, Hyderabad bounded by **NORTH** : H.No. 15-4-103, **SOUTH** : H.No. 15-4-127, **EAST** : H.No. 15-4-123, **WEST** : By lane

**By order of the court
M/s JILLELLA RAJESHWAR RAO (AP/1802/92)
M. ANUSHA
ADVOCATES**
H.No. 16-11-1/5/11, Saleemanagar colony, Malakpet, Hyderabad - 36
Mobile No. 9848994225
COUNSEL FOR THE PLAINTIFF

PUBLIC NOTICE

The general public hereby informed that **PITLA RAJA SEKHAR S/o. SATHAIAH,** aged about 46 years, Occ: Business, R/o. Flat No.401, SR's Spellbound, Road No.10, Banjarahills, Hyderabad, has approached the Shriram Finance Ltd., Kukatpally Branch, Hydera bad., by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned **PITLA RAJA SEKHAR S/o. SATHAIAH,** and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Residential Flat No.504, in Fifth Floor of **"BLOOMFIELD ELATION TOWERS",** Bearing Separate GHMC No.2-65/BET/504, (Vide PTIN No.1119975975), admeasuring about 2577.00 Sft, Super Built up area with Undivided Share of land admeasuring 71.00 Sq.Yds., in Survey No.159 Part, Situated at Khajaguda Village, Serilingampally Mandal, Rangareddy district, and bounded by:

BOUNDARIES FOR FLAT NO.504, IN FIFTH FLOOR
NORTH : Open to Sky
SOUTH : Open to Sky
EAST : Open to Sky
WEST : 6'-6' Corridor

BOUNDARIES FOR ENTIRE LAND
NORTH : Land Belongs to M/s. Vasudeva Realtors Pvt. Ltd.
SOUTH : Existing 40' Wide Road.
EAST : 80' Lanco Hills Road.
WEST : Khajaguda Village

**R. VENKATESHWAR RAO
Advocate, & Panel Advocate of SHRIRAM FINANCE LTD.**
5-3-29, Near Ramalayam Temple, Kukatpaly, Hyderabad - 72.
Cell.: 9391093566, 8519985749
Email : Venkateshwarraoadv@gmail.com

PUBLIC NOTICE

The General public hereby informed that pertains to **Smt. EROTHU MEENA W/o. Sri. EROTHU DHARMARAJU,** aged about 26 years, Occ: House Wife, R/o. H. No. 10-5-338/13/1, Tukaramgate, Beside Said Baba Temple, North Lalaguda, Secunderabad, Telangana State., has approached the Secunderabad Branch, Shriram Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Smt. EROTHU MEENA** and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Part and Parcel of Residential House Bearing No. 17-247/1, (PTIN No. 1170501519), admeasuring 48 Sq. yds., or equivalent to 45.12 Sq. mts., with a plinth area of 200 Sft., Situated at J.L.N.S. Nagar, Malkajgiri, Under GHMC, Malkajgiri Circle and Mandal, Medchal-Malakjgiri District, Telangana State and bounded by: **NORTH**: 15' Wide Road, **SOUTH**: Neighbour's House, **EAST**: House No. 17-247, **WEST**: House No. 17-248/A.

**P.SRINIVASA RAO
ADVOCATE**
Flat No. A -14, Ground Floor, Srinivasa Heights Apts, Uppal, Hyderabad-39. Cell: 9346666438

**IN THE COURT OF THE IV ADDL. DISTICT AND SESSIONS JUDGE RANGA REDDY DISTRICT
AT: L.B.NAGAR.
O.S.No.1147 OF 2013**

BETWEEN:
Y.V.Subba Reddy, S/o.
......PLAINTIFF
Vs
Talari Ramulu and others
.....DEFENDANTS
To,
1.Talari Suresh, S/o.Sri.T.Pentaiah about 35 years, Occ: Labourer R/o Gaganpahad village, Rajendra nagar Municipality, Ranga Reddy District (Deft.No.8)
2.Talari Yeshu, S/o.Sri.T.Pentaiah Aged about 34 years, Occ: Labou rer R/o.Gaganpahad village, Rajendranagar Municipality, Ranga Reddy District. (Deft.No.9)
3.Talari Srisailam,S/o SriT.Sandiah Aged about 30 years, Occ: Labou rer R/o.Gaganpahad village, Rajendranagar Municipality, Ranga Reddy District (Deft.No.12)
4.Talari Venkataiah, S/o Sri T.Narsaiah Aged about 53 years, Occ: Labourer R/o.Gaganpahad village, Rajendranagar Municipality Ranga Reddy District. (Deft.No.38)
5.K.Ramana Reddy, S/o.K.Venkat Reddy, Aged about 43 years, Occ: Business, R/o.Rpad No.10, Jubilee Hills, Hyd-33 (Deft.No.43)

Please take notice that the above suit is filed for specific performance of contract for sale deed in respect of the suit schedule property. The above suit is posted to **08-01-2024 at 10-30 AM** for your appearance and objections if any. You can appear either in person or through an advocate before the above said court on the said date and time. Failing which the matter will be decided exparte.

**(K.JANAKIRAMI REDDY)
M.PRATHAP REDDY
Advocates**
R/o.Flat.No.B-112, Himasai Apartments, Attapur, Hyd-48
P.No.8801020320

**IN THE COURT OF THE HON'BLE VI ADDL. JUNIOR CIVIL JUDGE ::S::
AT :LB NAGAR
OS NO.173 /2023**

Between:
State Bank of India
SME Centre Secunderabad, Ist Floor, Administrative Office, Patny Centre, Secunderabad -03 Rep. by its Chief Manager .....Plaintiff
And
Mr. Kaparthy Koteswara Chary
.....Defendants
To
Mr.Kaparthy Koteswara Chary S/o Kaparthy Mallaiah, D.No. 2-1-184, Old Nallakunta, OPP: Old Rama layam, Hyderabad-44
And also at:
3-126/4, Sri Laxmi Nagar Boduppal OPP: OD Ramalayam, Boduppal Ranga Reddy District- 500039

Please take notice that the above named plaintiff instituted the above suit against you for recovery of Rs 4,10,533-00Ps. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on 02-01-2024at 10.30 AM.In default of your appearance the suit will be heard and decided in your absence.

**//BY ORDER OF THE COURT//
D.K. Lakshmi Kumari,**
Advocate
Flat no.304, H.No. 8-90/34/5 & 8-90/35/5 Manikanta Paradise Apart. Dwarakanagar, Phase-II Uppal, Hyderabad, Pin Code- 500 039
Cell No. 99488 68080
Counsel for the Plaintiff

**IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE
AT WANAPARTHY
OS.NO: 133 /2017**

Between:
V.Krupakar Reddy
Plaintiff
And
V. Karthik Goud & another
defendants

కోర్టు వారి నోటీస్

To,
1. V.Karthik Goud S/o V. Raju Goud Plot No. 28-A, Vivekananda Nagar, Near Anjaneya Swamy Temple, Bora Banda, Balanagar, Hyderabad.
2. G.Narendhar Reddy S/o G. Durga Reddy H.No. 13-2-5/1 Kabir Nagar, Bus stop, Mothinagar, Hyderabad.

****

ఇందు మూలముగా పై వ్యక్తులకు తెలియజేయడమేమనగా నీపై పైన వున్న కోర్ట్ లో suit for recovery of amount basing on the promissory note dated: **21-09-2014**, దావా లో ఇరువురికీ కోర్ట్ నుండి చాలా సార్లు నోటీస్ లు పంపి వున్నాము. కానీ మీరు ఉద్దేశ పూర్వకముగా వాటిని తిరస్కరిస్తునారు. కావున కోర్ట్ వారి అనుమతి తో ఈ బహిరంగ ప్రకటన ద్వారా ఇరువురికి సామాన్లు జారీ చేయడం జరిగినది.
పై దావా తేదీ:**26-12-2023** నాడు వాయిదా వేయబడి వున్నది. కావున పై తేదీ రోజున ఉదయం **10:30** ని లకు పైన తెలిపిన కోర్ట్ లో మీరు గాని మీ అనుమతి పొందిన వ్యక్తి గాని హాజరై జవాబు దాకలు చేసుకోవలసి వున్నది. లేని పక్షంలో దావా ను మీకు వ్యతిరేకముగా నిర్ణయించ బడుతుంది.

కోర్ట్ వారి ఉత్తర్వులతో'
ఇట్లు
రావుల హేమవర్ధన్ రెడ్డి
టి. మల్లేశ్వరా చారి
న్యాయవాదులు
వనపర్తిసెల్ నె: 6300539549, 9394733523.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE,
MEDCHAL-MALKAJGIRI DISTRICT :: AT MALKAJGIRI.
O. S.No. 227 Of 2023**

Between:-
Smt. Nukala Swapna and another
.....PLAINTIFFS
AND
Smt. Nukala Ansurya and others
... DEFENDANTS
To
All Concerned

That the above named plaintiffs have filed the above suit for declaration that they (Plaintiffs) and the defendant no.1 are the legal heirs of the deceased Nukala Srinivasa Reddy for the properties i.e. Plots bearing No.5, 6, 15, 16, 70, 71, 72, 73, 74, 74, 200, 264B, 265A and 385, all plots in Phase-II, IV-B & V-C, total admeasuring 3,031 Sq. Yards or 2,534.19 Sq. Mtrs., covered by Survey number's 43(Part), 44, 55, 56, 57, 58, 59, 60 & 64, Situated at Kachwani Singaram Village, Ghatkesar Mandal, RR District (Presently Medchal-Malkajgiri District), and the said matter is now posted to **08-01-2024**. If any person has got any objection for granting the said relief may appear before the Hon'ble court on the above said date at 10.30 AM either in person or through an advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

**(By the order of the court)
S. Madhusudhan Reddy
P. Girivardhan Reddy
Advocates**
H.No.2-4-514, Plot No.2, Road No.4, New Nagole Colony, Hyderabad - 500102.
Mobile: 9440724909
9440322453

**IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE
AT KARIMNAGAR
I.A. No. 152 of 2021
in
O.S. No. 258 of 2007**

Between:-
Kotte Ashok
...Petitioner/ Defendant No.1
AND
1) Aitham Prameela
...Respondent/Plaintiff
2) Kotte Srinivas and others
...Respondents/Defendants
To
R 2) Kotte Srinivas, S/o.Late Kotte Gattaiah, Aged about 44 years, R/o.Plot No.122, Srinivas Nilayam, HIG Alwyn Colony, Hafeez nagar, Hyderabad

Please take notice, where as the above named Petitioners/Plaintiff filed a petition under against you to condone the delay to set aside the expartee decree in the main case. Further the Petitioner/ Defendant No.1 sent several notices through court and register post, but it is report that you are not available. Hence the Hon'ble Court issued notice to you through paper publication. Therefore the above case is posted on **24-01-2024 at 10-30 a.m.** for your appearance, before this Hon'ble Court. Hence you may present on the above said date, by in person or along with your counsel and admit the claim of the petition or oppose the same. In case of default the petition will be heard and determined in your absence.

"By the order of the court"
**Sd/-
J. SATYANARAYANA RAO
Advocate
H.No.3-7-82, Vavilalapally, Karimnagar. 9440517091**

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE,
R. R. DISTRICT,
AT: HAYATH NAGAR
O.S. No. 947 OF 2023**

Between:-
1. Janga Srinivas
2. Janga Mayank
.......Plaintiffs
AND
1. Thasildhar, Hayathnagar Mandal, R R Dist.
2. To whomsoever it may concern
....Defendants
To,
To Whomsoever it may concern

It is hereby take notice that the plaintiff's herein have filed the above suit in the above mentioned court for declaration of legal heirs and successors of deceased Janga Ranjitha who was died on 16-09-2018. The said matter is posted to 24-01-2024 for appearance of any objectionable persons. Therefore it hereby informed that if anybody having interest or claim on the legal heirs of said deceased person may appear in the above-mentioned court by 10: 30 A.M., either in person or through an advocate on the above-mentioned date. If you failed to appear before the court, the Hon'ble Court would be decided the matter in your absence.

SCHEDULE OF PROPERTY

All that open land bearing plot no.22 (Northern Part), admeasuring 146 Sq.yards or its equivalent to 122.07 Sq. Mtrs in Sy.No. 224, situated at Near Information colony in Anmagal Hayathnagar Village, Hayathnagar Mandal Ranga Reddy District and bounded follows.
NORTH :: Plot no.21,
SOUTH :: Plot No.22 (Southern Part)
EAST :: Plot no.27,
WEST :: 25 Feet Wide Road.

**(BY ORDER OF THE COURT)
BANDI NARESH
ADVOCATE**
Office At: 4-2-86, Old Road, Hayathnagar, R.R District
9985771982

**IN THE COURT OF THE 1ST ADDL DIST JUDGE
AT SURYAPET
O.P. No. 128 OF 2019**

BETWEEN:
కుక్కమూడి సోమమ్మ .....పిటీషనరు
మరియు
1. మహ్మద్ అబ్దుల్ అక్బర్
2. మహ్మద్ అబ్దుల్ హమీద్
3. బజాజ్ అలియాజ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపని లిమిటెడ్ .....రెస్పాండెంట్స్

టు, **R1:**
మహ్మద్ అబ్దుల్ అక్బర్ తండ్రి: మహ్మద్ అబ్దుల్ హమీద్ వయస్సు: 28 సంగలు, వృత్తి లారీడ్రైవర్ R/o H.No: 16-2-835/22/359 గాంధీనగర్, అస్మాన్‌ఘడ్, న్యూ మలక్‌పేట, అంబర్‌పేట, హైదరాబాద్

టు, **R2:**
మహ్మద్ అబ్దుల్ హమీద్ తండ్రి: రహీం R/o H.No: 22-3-31, M.G.కిడికీ, మొఘల్‌పురా, చార్మినార్, హైదరాబాద్.

పైన తెలిపిన పిటీషనరు పై గౌరవనీయ కోర్టులో సెక్షన్ 166 యం.వి. యాక్టు 1988 మరియు రూల్స్ 455, ఆంధ్రప్రదేశ్ యం.వి. యాక్టు రూల్స్ 1989 ప్రకారం ప్రమాదనష్టపరిహారం గురించి కేసు వేయడమైనది.

పైకేసులో మీలోని 1,2 వ వారికి కోర్టు ద్వారా, పోస్టుద్వారా పంపిన నోటీసు ముట్టక తిరిగివచ్చినది. పైకేసు మీ హాజరు నిమిత్తం ది: **27-12-2023** న కలదు. కావున మీరు ఆరోజున పై కోర్టు యందు స్వయంగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గాని ఉ॥ 10:30 గంగలకు హాజరు కాగలరు. లేనిచో పైకేసు మీ పరోక్షంలో తీర్పుచెప్పబడును

//కోర్టు వారి అనుమతతో//
ఇట్లు
గోంద్రాల అశోక్,
గాదె వెంకటరెడ్డి,
అడ్వకేట్స్, సూర్యాపేట
సెల్ : 9490569341

**IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE
AT KARIMNAGAR
I.A. No. 151 of 2021
in
O.S. No. 258 of 2007**

Between:-
Kotte Ashok
...Petitioner/ Defendant No.1
AND
1) Aitham Prameela
...Respondent/Plaintiff
2) Kotte Srinivas and others
...Respondents/Defendants
To
R 2) Kotte Srinivas, S/o.Late Kotte Gattaiah, Aged about 44 years, R/o.Plot No.122, Srinivas Nilayam, HIG Alwyn Colony, Hafeez nagar, Hyderabad

Please take notice, where as the above named Petitioners/Plaintiff filed a petition under against you to condone the delay to set aside the expartee decree in the main case. Further the Petitioner/ Defendant No.1 sent several notices through court and register post, but it is report that you are not available. Hence the Hon'ble Court issued notice to you through paper publication. Therefore the above case is posted on **24-01-2024 at 10-30 a.m.** for your appearance, before this Hon'ble Court. Hence you may present on the above said date, by in person or along with your counsel and admit the claim of the petition or oppose the same. In case of default the petition will be heard and determined in your absence.

"By the order of the court"
**Sd/-
J. SATYANARAYANA RAO
Advocate
H.No.3-7-82, Vavilalapally, Karimnagar. Cell: 9440517091**

7

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి

ఆదివారం | డిసెంబర్ 24, 2023 | www.navatelangana.com

పూజలలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని కూకట్‌పల్లి వివేకానందనగర్ కాలనిలోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు, కూకట్‌పల్లి నాయకులకు, కార్యకర్తలకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. వేంకటేశ్వరుని ఆశీర్వాదాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ పూజారులు శాలువాతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందించారు. ఈ పూజలో అనేక మంది భక్తులు పాల్గొన్నారు.



ఘనంగా వైకుంఠ ఏకాదశి పూజలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

వైకుంఠ ఏకాదశి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలో కుత్బుల్లాపూర్ గ్రామం (వేణుగోపాల స్వామి ఆలయం), గోదారమ్స్, దుర్గయ్య ఎస్టేట్స్‌లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైకుంఠ ద్వారము ద్వారా స్వామివారిని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహా రెడ్డి, దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నార్లకంటి దుర్గయ్య, కృష్ణ, ప్రతాప్, పి సాయిలు, శంకర్, నందు గౌడ్, సందీప్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి: వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా, కూకట్ పల్లి ఐడియల్ చెరువు వద్ద ఉన్న శ్రీ రంగథాముని స్వామి వారిని, ఆంజనేయ నగర్ కాలనీ లోగల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని, భరత్ నగర్ కాలనీలోని హరిహర క్షేత్రంలో శ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్, కుటుంబ సమేతంగా, ఉత్తర ద్వారా దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



శ్రీ రంగథాముని స్వామి వారిని మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్, కుటుంబ సమేతంగా, దర్శనం చేసుకున్నారు..

కుత్బుల్లాపూర్ : వైకుంఠ ఏకాదశి సందర్భంగా, 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని, కుత్బుల్లాపూర్ గ్రామంలో, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కె.పి.విశాల్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, పెద్దలు, శ్రీ కె.యం.ప్రతాప్ విచ్చేసి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ.. శ్రీ మహావిష్ణు ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని భగవంతుని వేడుకున్నానన్నారు. ప్రతి ఏటా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు నిరాకటంగా నిర్వహిస్తున్నందుకు, అందులో గ్రామ ప్రజలందరినీ భాగస్వాములు చేస్తూ, యువతను భక్తి మార్గంలో నడిపిస్తున్నందుకు, భావితరాలకు మన సంస్కృతి, సాంప్రదాయాలను అందిస్తున్నందుకు, యువ నేస్తం ఫౌండేషన్స్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్, యువ నేస్తం ఫౌండేషన్స్ సభ్యులు జిట్టా రామేశ్వర్ రెడ్డి, కన్నా, ఉల్ఫీ వెంకటేష్, ఊరడి మల్లికార్జున్, రాజ్ ఠాకూర్, సునీల్, ఫణి తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్‌లో వైకుంఠ ఏకాదశి వేడుకలు మాజీ డీసీసీ అధ్యక్షులు, శ్రీ కె.యం.ప్రతాప్ విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు..

జగద్గిరిగుట్ట: ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని రంగారెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు, ఆదర్శనగర్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య అన్నారు. శనివారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆదర్శనగర్‌లో గల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన వేడుకలకు డైరెక్టర్లు, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి భక్తులు వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు డిఎన్. శ్రీధర్ ఉపాధ్యక్షులు మురళీధర్ శర్మ, ప్రధాన కార్యదర్శి ఎం.ఇందిరా రవీందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి గంటి ఫణి శర్మ, డైరెక్టర్లు, డాక్టర్.పద్మ శ్రీధర్, జి. విజయలక్ష్మి , భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ముక్కోటి ఏకాదశి పూజలో పాల్గొన్న ఏర్వ శంకరయ్య

సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-దుండిగల్

మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె శ్రీలత మాట్లాడుతూ క్రీస్తు పుట్టుక ద్వారా భూలోకానికి శాంతి సమాధానం తీసుకొచ్చారన్నారు. క్రీస్తు చేసిన త్యాగాన్ని గురించి స్టూడెంట్ కౌన్సిల్ ప్రత్యేకంగా అభినందించారు. క్రిస్మస్ అంటేనే ఒకరు ఒకరు ఇచ్చి పుచ్చుకోవడం, సహాయం చేసుకోవడం అని తెలిపారు. అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగం మాట్లాడుతూ 2012 పూర్వ విద్యార్థుల నిర్వహించే తార ఆర్ఫాన్స్ హోంకు విద్యార్థులు కళాశాల సిబ్బంది గ్రోసరీ అందజేసినట్లు తెలిపారు. అకడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి మాట్లాడుతూ థాంక్స్ గివింగ్ లో పాల్గొన్న ప్రతి విద్యార్థి సిబ్బందిని అభినందించారు. క్రిస్మస్ యొక్క విశిష్టతను జీసస్ పుట్టినరోజు గురించి వివరించారు. కళాశాల సెక్రటరీ టి వి రెడ్డి మాట్లాడుతూ జీసస్ పుట్టిన పశువుల పాక తయారు చేసిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. దేవుడు మనిషి రూపంలో పుట్టిన రోజును క్రిస్మస్‌గా జరుపుకుంటున్నామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ, ప్రిన్సిపాల్ డా.కె శ్రీలత అకడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ రెడ్డి, పిఆర్‌ఓ రవి, సుధాకర్, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఎంఎల్ఆర్ఐటీఎం, ఫార్మసీ కళాశాలలో ట్రెడిషనల్ వేడుకలు

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్, ఫార్మసీ కళాశాలలొ శనివారం సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ట్రెడిషనల్ డే ను క్లబ్ 64 ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు రంగు రంగుల సంప్రదాయ దుస్తులు ధరించి, తెలుగు సాంప్రదాయ దుస్తులతో సంబరాలలో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను చాటిచెప్పే విధంగా విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక ప్రదర్శనలతో, సాంప్రదాయిక దుస్తులు ధరించి, ముఖ్యంగా బతుకమ్మ ఆట పాటలతో, కోలాటాలతో, నృత్యాలతో, డీజే స్టెప్పులతో, ఎడ్ల బండి ప్రదర్శన,రాక్ బ్యాండ్ తో అలరించారు. ఈ సందర్భంగా కళాశాల బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ అనుశ్రేయ రెడ్డి మాట్లాడుతూ ఇది ప్రతి ఒక్కరూ తమ సాంప్రదాయ దుస్తులలో లేదా వారు ఎంచుకున్న నిర్దిష్ట సంస్కృతిలో రావడానికి నియమించ బడిన రోజుగా అభివర్ణించారు. ఇన్‌స్టిట్యూట్‌లోని ప్రతి ఒక్కరూ తమ అత్యుత్తమ దుస్తులను ధరించి వచ్చారు. విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది ఎంతో ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ వేడుకను ఘనంగా నిర్వహించడం ఈ యొక్క సంబరాలలో ఆట పాటలలో పాల్గొన్నందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ యొక్క సంబరాలను ఘనంగా నిర్వహించిన విద్యార్థలందరికీ అభినందలు తెలియజేశారు. ఈ యొక్క సంబరాలలో కళాశాల డైరెక్టర్ డా.కె.వెంకటేశ్వర రెడ్డి, ఫార్మసీ ప్రిన్సిపాల్ డా.అర్ణబ్ మాలిక్ పాల్గొన్నారు.



ఘనంగా జాతీయ రైతు దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారం విశ్వకర్మ కాలనీలోని 'స్ప్రింగ్ హిల్స్ మొంటెస్సోరీ స్కూల్' లో శనివారం జాతీయ రైతు దినోత్సవ వేడుకలను ప్రధానోపాధ్యాయురాలు డి. అరుణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతదేశంలో వ్యవసాయ అభివృద్ధికి కృషిచేసిన మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు డి అరుణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు రైతులకు ఉపయోగపడే పలు సైన్సు ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శనకు ఉంచారు. డ్రిప్ ఇరిగేషన్, సేంద్రియ వ్యవసాయం, అంతర పంటలు, పశుపోషణ, వ్యవసాయంలో ఖర్చులు తగ్గించడం ఎలా తదితర పలు అంశాలపై ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శించారు. 'స్ప్రింగ్ హిల్స్ మొంటెస్సోరీ స్కూల్ 'చిన్నారులు జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతు ప్రాముఖ్యతను, గొప్పదనాన్ని తెలిపేలా పలువు నాటికలు, సంభాషణలు, వేషధారణలతో, డాన్సులతో అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



తిరుమల తిరుపతి దేవస్థానంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి పూజలు

నవతెలంగాణ-మల్కాజిగిరి

వైకుంఠ ఏకాదశి సందర్భంగా శనివారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దంపతులు తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
ఆదివారం | డిసెంబర్ 24, 2023 | www.navatelangana.com

ప్రతీ సమస్యను తక్షణమే పరిష్కరిస్తా



ఊట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కూకట్‌పల్లి

బస్తీలోని ప్రతీ సమస్యను గుర్తించి తక్షణమే పరిష్కరింపజేస్తానని కూకట్పల్లి డివిజన్ పాపిరెడ్డినగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి అన్నారు. బస్తీలోని మధ్య రోడ్ లో ఏర్పడ్డ గోతులను గుర్తించిన ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా శనివారం జీ హెచ్ఎంసీ సిబ్బంది చేపడుతున్న తాత్కాలిక మరమ్మత్తు పనులను చంద్రారెడ్డి దగ్గరుండి పరిశీలించారు. కార్యక్రమంలో సిబ్బందితో పాటుగా స్థానిక బస్తీ వాసులు ఆనంతరములు, రాజేశ్వర రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ వెంకటేశ్వర వైభవోత్సవం



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి డివిజన్‌లోని బృందావన్ గార్డెన్స్‌లో శనివారం వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మల్కాజిగిరి ధార్మిక సమితి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర వైభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా భక్తులు సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. సుప్రభాత సేవ, తోమాల సేవ ఊంజల్ సేవ పవళింపు సేవ శ్రీవారి కల్యాణోత్సవం ఘనంగా జరిగాయి. కంచి పీఠాధిపతి శంకరి విజయేంద్ర సరస్వతి స్వామివారు వారి అనుగ్రహం అనుభాషణాన్ని వినిపించారు. అలంకారము అంటే లేని విషయం చెప్పడం కాదు మంచి విషయాన్ని చెప్పడం నమ్మకానికి రూపం ఆంజనేయస్వామి ఆరాధించాలి. హిందూ ధర్మాన్ని అవహేళన చేస్తూ మాట్లాడకూడదు. సినిమాలు కూడా తీయ వద్దు అన్నారు. వ్యక్తిగత గర్వం ఉండకూడదని హిందువుగా భారతీయుడిగా సమిష్య గర్వంగా ఉండాలని అన్నారు. విష్ణు సహస్రనామం లోక కళ్యాణం కోసం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

దళిత క్రైస్తవుల మత స్వేచ్ఛను హరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



నవతెలంగాణ-ఓయూ

క్రైస్తవ మతం మారుతున్న అగ్రకులాలకు 10 శాతం, బీసీలకు 27శాతం ఆదివాసీలకు ఏడు శాతం రిజర్వేషన్లు రద్దు కాకుండా కేవలం దళితులకు మాత్రమే రిజర్వేషన్లు రద్దు చేయడం లేదా బీసీసీ కోటా కింద వారికి రావలసిన 15శాతం ఇవ్వకుండా ఒక శాతం మాత్రమే రిజర్వేషన్లు ఇస్తూ రాజ్యాంగ వివక్షతను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని ఇది వారి పట్ల వివక్షతను చూపడమేనని ఉస్మానియా తెలంగాణ విశ్వవిద్యాలయాల మాజీ డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ లా ప్రొ. డాక్టర్ గాలి వినోద్‌కుమార్ విమర్శించారు. శనివారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.దళిత క్రైస్తవులకు ఎస్సీ హెూదా వారికి ఫైనాన్స్ కార్పొరేషన్‌లో నిధులు ఇవ్వకుండా మైనార్టీ రక్షణ చట్టాన్ని అమలు చేయకుండా క్రిస్మస్ పండుగ పేరుతో మభ్యపెట్టి సమావేశాలు ఏర్పాటు చేసి వారి రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్నాయన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆయన దళిత క్రైస్తవులు వారి రాజ్యాంగ హక్కుల పట్ల అవగాహన పెంచుకోవాలని తమ హక్కుల సాధన కోసం పోరాటం చేయాలని సూచించారు.

కంటోన్మెంట్ నియోజకవర్గం పలు వైష్ణవ దేవాలయాలలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. 150వ డివిజన్ పరిధిలోని శ్రీపెరమళ్ళ వెంకటేశ్వర స్వామి దేవాల యం, పాండురంగస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. వేకువజామునుంచే స్వామిదర్శనం కోసం భక్తులు బారులు తీరారు. కాగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత కుటుంబసమేతంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఉత్తర ద్వారం గుండా పాండు రంగస్వామిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. శ్రీపెరమాల వెంకటేశ్వర దేవాల యంలో కార్పొరేటర్ దీపిక ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా బోయినపల్లి స్వర్ణధామ్‌నగర్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్పెంటర్ ముద్దం నరసింహయాదవ్, మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ జంపన్న విద్యావతి కుటుంబ సమేతంగా శ్రీవెంకటేశ్వర దేవాలయంలో పాల్గొని పూజలు చేశారు. కార్పెంటర్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు కర్రె జంగ య్య , బురి యాదగిరి పాల్గొన్నారు.



నవతెలంగాణ-కంటోన్మెంట్

విద్యార్థుల విన్నపం మేరకు గడువు పెంపు

నవతెలంగాణ-ఓయూ

2017 సంవత్సరం విద్యా సంవత్సర పీహెచ్డీ విద్యార్థుల ప్రీ సబ్మిషన్ గడువు ఈ డిసెంబర్ 15తో ముగిసిన విషయం విధితమే. దీనితో విద్యార్థుల ఉద్యమం మేరకు ఓయూ వీసీ, రిజిస్ట్రార్ లు స్పందించిన శనివారం డీన్స్ అభిప్రాయాలను తీసుకొని గడువు పెంచారు. జనవరి 20 వరకు ప్రి సబ్మిషన్, జనవరి పరీక్షల విభాగంలో అన్ని ధ్రువీకరణ ధ్రువీకరణ పత్రాలు, ప్లాగారిజం సర్టిఫికేట్స్ జత చేసి జనవరి 30 సాయంత్రం 5గంటల వరకు థిసెస్ సమర్పించలని అధికారులు పేర్కొన్నారు.

ముక్కోటి ఏకాదశి సందర్భంగా దేవాలయాలు కిటకిట



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ముక్కోటి ఏకాదశి సందర్భంగా శనివారం పలు దేవాలయాలు భక్త జనంతో కిక్కిరిసాయి. వేకువ జామునే దేవాలయాలను సందర్శించిన భక్తులు, ఉత్తర ద్వారం నుండి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ఆలయ పురోహితులు నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, రాజ్ జితేంద్రనాథ్, సిఐలు ఉపేందర్ రావు, మట్టయ్య సీఐ శంకరయ్య, గంగాధర్, డాక్టర్ ప్రసన్నలక్ష్మి, ఆలయ వంశ పారంపర్య చైర్మెన్ రాజా సంజయ్ గోపాల్ పాల్గొన్నారు.

కూకట్‌పల్లి : ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని వివేకానంద నగర్ కాలనీ లో గల, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో కుటుంబ సమేతంగా స్వామి వారిని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ..శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, ప్రజాప్రతి నిధులకు, బీఆర్ఎస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు పాత్రికేయ మిత్రులకు, అభిమానులకు ముక్కోటి ఏకాదశి పర్వదినం శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా వైకుంఠ ఏకాదశి పండగ మనందరికీ ఎంతో ప్రాముఖ్యమైనది చాలా పవిత్రమైనదన్నారు. చిత్త శుద్ధితో కల్మషం లేకుండా శ్రీ మహా విష్ణువునకు పూజాదికాలు నిర్వహించి ఉపవాసం ఉంటే, మానవ జీవితంలో ఉత్తమ ఆధ్యాత్మిక మార్గం కనుగొనవచ్చు అన్నారు. ఉత్తర ద్వారం గుండా సాక్ష్యత్తు మహా మహావిష్ణువు దర్శించి నట్టే అన్నారు.మోక్షం కలుగుతుందని, సర్వ జనులకు శుభం కలగాలనీ, మహావిష్ణువు అనుగ్రహము అందరికీ కలగాలని అన్నారు.



జగద్గిరిగుట్ట: కలియుగ వైకుంఠ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి పర్వదిన వేడుకలు శనివారం ఉదయం నుండే కుత్బుల్లాపూర్, గాజుల రామారం జంట సర్కిళ్ల పరిధిలోని పలు ప్రాంతాల్లోని వెంకటేశ్వర ఆలయాల్లో ఘనంగా నిర్వహించారు. జగద్గిరిగుట్టలోని శ్రీవారి (దేవాదాయ ధర్మాదాయ శాఖ) దేవాలయంలో ఉదయం నుండే భక్తుల రాకతో ఆలయ పరిసర ప్రాంతాలు కిటకిటలాడాయి. భక్తులు పెద్ద సంఖ్యలో క్యూ లో నిలబడి పూజల్లో పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశామని దేవాలయ (ఈవో) కార్యనిర్వహణాధికారి కృష్ణమాచార్యులు తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి సుమారు వేలాదిమంది భక్తులు హాజర య్యారు. పలు పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు మాడ భూషిని రామాచార్యులు, చైర్మెన్ వేణు యాదవ్, డైరెక్టర్లు రేగురి ప్రవీణ్ కుమార్ గుప్తా, పి.సమ్మయ్య యాదవ్, గుజ్జుల పాపిరెడ్డి, బండ అనిత మహేందర్, ఇర్గదిండ్ల వెంకటేశ్, బీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్ తదితరులు పాల్గొన్నారు.



మలిదశ ఉద్యమానికి ఆదివాసి విద్యార్థులు సిద్ధం కావాలి

- **డాక్టర్ మైపతి అరుణ్‌కుమార్**

నవతెలంగాణ-ఓయూ



ఆదివాసీ స్టూడెంట్స్ యూనియన్ (ఏఎస్‌యూ), రాష్ట్ర కమిటీ సమావేశాల్లో పిలుపు దేశ చరిత్రలో ఆదివాసి ఉద్యమాల్లో విద్యార్థులు కీలకపాత్ర పోషించారని, వారే జాతి రత్నాలు అని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ అన్నారు. శనివారం సాయంత్రం ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ ఆడిటోరియంలో జరిగిన ఆదివాసీ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశం ఆదివాసీ పరిశోధక విద్యార్థి సాగబోయిన పాపారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై పాల్గొని మాట్లా డుతూ భవిష్యత ఆదివాసి ఉద్యమాలకు ఆదివాసి విద్యార్థులు కీలక భూ మిక పోషించారని పిలుపునిచ్చారు. ఆదివాసి ప్రజల ఆత్మగౌరవం, అస్తిత్వ పోరాటాలకు విద్యార్థులు నాయకత్వం వహించి ఆదివాసి హక్కులు చట్టాలను కాపాడాలని కోరారు. ఆదివాసులు చరిత్రను పోరాటాలనున్ని తీసుకుపోవలసిన బాధ్యత విద్యార్థులపై ఉందని గుర్తు చేశారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసి హక్కులను కాపాడాలనికోరారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్, ప్రధాన కార్యదర్శి గుర్రాల రవీందర్, ఏసీయూ రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి, యూనివర్సిటీ పరిశోధక విద్యార్థులు అరుణ్ కుమార్, ప్రవీణ్, వెంకన్న,గణేష్, సతీష్, సుగుణ, కిషన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న టంకుల్ చర్చ్ హైదరాబాద్ బంజారా హిల్స్ పాస్టర్ చమంగ్ తమంగ్ రేవిరెండ్ డాషింగ్ రాజు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేణుగోపాల్ నాయుడు,సెక్రటరీ రాజేష్ యాదవ్,మహిళా సభ్యులు తదితరులు పాల్గొని కాండిల్ లైట్ వెలుగులో కేక్ కటింగ్ భాగస్వాములు అయ్యారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
ఆదివారం | డిసెంబర్ 24, 2023 | www.navatelangana.com

అష్టలక్ష్మి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు



నవ తెలంగాణ - చైతన్యపురి

కొత్తపేటలోని ప్రముఖ అష్టలక్ష్మి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా అష్టలక్ష్మి అమ్మ వారిని దర్శించుకోవడానికి తెల్లవారుజాము నుంచే భక్తు లు బారులు తీరారు. దేవాలయాన్ని పూలమాలలతో ప్రత్యేక అలంకరణతో వైవిధ్యంగా అందంగా అలంకరిం చారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని చర్యలు తీసుకున్నారు. ఎంతో ప్రాచీన దేవాలయమని, ఇక్కడ అమ్మవారికి స్వామివారి కి ఎంతో భక్తిశ్రద్ధలతో మొక్కు కున్న భక్తులు వారు కోరిన కోర్కెలు తీర్చే అష్టలక్ష్మీ దేవాలయం అని ఆలయ అర్చకులు తెలిపారు. వైకుంఠ ఏకాదశి ఒక ప్రాముఖ్యతను ఆలయ ప్రధాన అర్చకులు వెల్లడించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని మరో రెండు రోజులపాటు వైకుంఠ ఏకాదశి దర్శనం భక్తులకు కల్పించడం జరుగుతుందని ఆలయ చైర్మన్ సోమ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చిలుక ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిస్కవరీ ఓక్స్ పాఠశాలలో ప్రథమ వార్షికోత్సవం



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

పెద్ద అంబర్ పేటలోని డిస్కవరీ ఓక్స్ పాఠశాల ప్రథమ వార్షికోత్సవం దినోత్సవం సందర్భంగా 'ఏకార్నియా పరివర్తన్ సంసార్ కా నియమం' వేడుకలు శనివారం పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చలనచిత్ర నటుడు రాజా హేబెల్, విద్యావేత్త, మాజీ ప్రిన్సిపాల్ లక్ష్మీ కృష్ణన్, డైరెక్టర్ నీలిమా,పాఠశాల ప్రిన్సిపల్ సారా అంజామ్ లు హాజరై "శుభం కురుత్వం కల్యాణం" జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఈ విద్యా సంవత్సరంలో ఉన్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ అవార్డులను ప్రధానం చేశారు. విద్యావేత్త లక్ష్మీ కృష్ణన్ " ఇయర్ విత్ ఇన్స్పైర్ టూ డిస్కవరీ " ని ఆవిష్కరించగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

భూములకు సహకార బ్యాంకులు రుణాలు ఇవ్వాలని వినతి



నవతెలంగాణ-తుర్కయంజాల్

ప్రభుత్వం హక్కు పత్రాలు కల్పించిన భూములకు రాష్ట్రం లోని సహకార బ్యాంకు లన్నీ రుణాలు ఇవ్వాలని కోరుతూ నూతనంగా నియమితులైన రంగారెడ్డి జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య కి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ గోగిరెడ్డి లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం శనివారం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర సహకార బ్యాంకు ద్వారా ప్రభు త్వం హక్కులు కల్పించిన భూములపై గత 13 సంవత్సరాలుగా రుణాలు ఇవ్వడం లేదని, ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు హక్కు పత్రాలు పంపిణీ చేసిందని, కాబట్టి అట్టి హక్కు పత్రా లతో రుణాలు పొందే విధంగా అందులో పొందుపరిచారన్నారు. ఇలా పొందుపరిచిన భూములపై జాతీయ బ్యాంకులు ఋణాలు ఇచ్చుచున్నారు.కానీ సహకార బ్యాంకులు ఎలాంటి ఋణాలు ఇవ్వడం లేదు కనుక దీనిపై తగు చర్య తీసుకొని నిరుపేద రైతు కుటుంబాలకు రుణాలు ఇచ్చి తమ సహకారం అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సిమోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బచ్చిగళ్ళ రమేష్, బిజెపి నాయకులు పలుస శ్రావణ్ కుమార్ గౌడ్, తూళ్ళ నర్సింహ గౌడ్, మాధు శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ పరిధిలోని పలు సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ కౌన్సిల్ అత్యవసర సమావేశం పెద్ద అంబర్ పేటలోని తార కన్వెన్షన్ హాల్‌లో 17 ఏజెండా అంశాలతో కూడిన సమావేశం చైర్ పర్సన్ స్వప్న అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై ప్రసంగించారు. మున్సిపల్ పరిధిలోని ప్రజల మౌలిక సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కోరారు. పట్టణ ప్రజలను ప్రధానంగా ఎదుర్కొంటున్న వీధి దీపాలు, రోడ్లపై గుంతలు, పరిశుభ్రత మురుగు కాలువలు మొదలగు సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పట్టణ ప్రజలకు సమస్య గా మారిన డంపింగ్ యార్డ్ కోసం 20 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని తహసీల్దార్ రవీందర్ దత్తు ను కోరారు. అలాగే మున్సిపల్ అభివృద్ధి కోసం హెచ్ఎండిఏ నుంచి 100 కోట్ల నిధులు మంజూరు కై కౌన్సిల్ ముందు సమావేశంలో కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, కమిషనర్ రవీందర్ రెడ్డి కౌన్సిలర్స్, పండుగల జయశ్రీ రాజు,సామ అనూష రోహిత్ రెడ్డి , జోర్క గీత శ్రీరాములు, మల్ రెడ్డి దీపిక, ఓరుగంటి సుజాత, దేవిడి గీతవేణుగోపాల్ రెడ్డి, మోతే మనెమ్మ, పాశం అర్చన , వడ్డేపల్లి విద్యావతి, కందాడ అనుపమ సుప్రసేనారెడ్డి, రోహిణి, గ్యారల శ్రీనివాస్ గౌడ్ పసుల రాజేందర్, పబ్బతి లక్ష్మణ్, మురళీధర్ రెడ్డి, కృష్ణారెడ్డి, పరుశురాం,కో ఆప్షన్ సభ్యులు, మేనేజర్ కిరణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

దేవుని దర్శనానికి అడ్డుగోడలు ఎందుకు







నవతెలంగాణ-బంజారాహిల్స్

దైవదర్శనానికి సంవత్సరంలో పుష్కరానికి పుణ్య సమయానికో ప్రత్యేక కార్యక్రమాలకు ఆధునిక కాలంలో సైతం అందరూ సమానమనే భేదాన్ని ఇప్పటికీ తొలగించలేకపోతున్నామని, సమ సమాజంలో మార్పు ఎప్పటికీ మొదలవుతుందో ఏ ఒక్కరూ స్పష్టంగా చెప్పలేకపోతున్నామని పలువురు సామాజికవేత్తలు, స్వచ్ఛంద సేవకులు వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు. శని వారం వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని హిమాయత్ నగర్ టిటిడి ఆలయంతో మొదలుకొని జూబ్లీహిల్స్ మినీ టీటీడీ, బంజారాహిల్స్ సత్య సాయి నిఘామంలో కొలువైన వెంకటేశ్వర స్వామి ఆలయం,పంజాగుట్ట, చింతల్ బస్తీఅలాగే రోడ్ నెంబర్ 12లోని స్వయంబు నరసింహస్వామి ఆలయంలో రోడ్ నెంబర్ 12 లోని గోల్డెన్ టెంపుల్ పూరి జగన్నాథ్ ఆలయంలో కూడా భక్తులు భారీ సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు. ఇది ఇలా ఉంటే టికెట్లకు, ప్రసాదాలకు ఇచ్చే ప్రాధాన్యత సాధారణ ప్రజలు భక్తులుగా ఇవ్వడం లేదని క్యూ లైన్ లకే పరిమితం అవుతున్నరానీ ఇంకా వీఐపీ,వీవీఐపీ అంటూ సాధారణ భక్తులను గంటల తరబడి క్యూ లైన్ లోనే వేచి ఉండే పరిస్థితి నెలకొనడంపై విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ఆలయాల్లో పనిచేసే అధికారుల నుండి మొదలుకొని ఆలయ కమిటీ చైర్మన్లు కమిటీ సభ్యులు కేవలం వారి ప్రతిపత్తిని చాటుకోవడానికి ఎవరైతే ఎక్కువ మొత్తంలో విరాళాలు దానం గా ఇస్తారు అటువంటి వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ సాధారణ భక్తులు ఎన్ని గంటలు వేచి ఉన్నా తనకేంటి అన్నట్టు వ్యవహరిస్తున్నారు. ఇటువంటి ధోరణి వల్ల ఆలయాలు కిటకిటలాడిన దేవాదాయ శాఖలో ఉన్న ఆలయాలకు మాత్రం భారీగా రావలసిన నగదు హుండీలో కాకుండా కలువురు చేతుల్లోకి వెళ్లిపోతు ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని చెప్పకనే చెబుతున్నారు. ఈ ధోరణితో ఆలయాల్లో ఈ ప్రత్యేక దైవదర్శనాల సమయంలో వసతులు ఏర్పాటు చేసి ఖర్చుగా ప్రభుత్వానికి రాయడం వచ్చిన ఆదాయం మాత్రం ఆ సభ్యుల చేతిలోకి వెళ్లిపోవడం సర్వసాధారణమని అందుకే ఆలయాల అభివృద్ధి కుంటుపడి సాధారణ భక్తులకు వసతులు ఏర్పాటు చేయడంలో అలసత్వం కనిపిస్తుందని ఈ విషయాన్ని గమనించి పటిష్టమైన చర్యలు చేపట్టక పోతే రాబోయే రోజుల్లో భక్తుల ఆగ్రహాలకు గురికావలసిన పరిస్థితి తప్పకుండా ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నారు.

కరోనా పట్ల అప్రమత్తంగా ఉండాలి

- తెలంగాణ ప్రజారోగ్య బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో కొన్ని రోజుల నుంచి కరోనా వైరస్ క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ప్రజారోగ్య బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగన్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కరోనా రాష్ట్ర ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందన్నారు. జలుబు, దగ్గు వంటి నొప్పులు, చలి జ్వరం ఇలాంటి శ్వాసకు సంబంధించిన రోగాలు వాతావరణ మార్పు వల్ల, కరోనా వైరస్ కారణంగా వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గ్రామం, మండలాలు, జిల్లాల్లో ఉన్న ప్రజలందరికీ వచ్చే అవకాశం ఉందని, అందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లక్షణాలున్న వారి దగ్గరికి వెళ్ల కుండా దూరంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఇంట్లో ఎవరికైనా జలుబు, దగ్గు, జ్వరం వస్తే ఇతరులకు దూరంగా ఉండాలన్నారు. ముందుస్తుగా డాక్టర్‌ను సంప్రదించి అది కరోనా వైరసా.. లేక వాతావరణంలో వచ్చిన మార్పులా.. అని తెలుసుకుని, అందుకు సంబంధించిన మందులు వాడేలా చూసుకోవాలన్నారు.



తుర్కయంజాల్ లార్డ్స్ స్కూల్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్‌లోని లార్డ్స్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించిన విద్యార్థులు లార్డ్స్ స్కూల్‌సత్తాను మరోసారి చాటి చెప్పింది. లార్డ్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో కులమతాలకు అతీతంగా రాణించాల్సిన ఆవశ్యకత గురించి విద్యార్థులందరికీ చక్కగా వివరిం చారు. లార్డ్స్ వైస్ చైర్మెన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "అతి చిన్న వయసులోనే విద్యార్థుల మదిలో సర్వమత విలువలు కలిగిన పౌరులుగా తీర్చి దిద్దే విధంగా శిక్షణ ఇవ్వడంలో లార్డ్స్ విద్యాసంస్థలు ఎప్పుడూ ముందు వరుసలో ఉంటాయన్నారు. ప్రిన్సిపాల్ మోహన్ కుమార్, ఇంఛార్జి వెంగల్ రెడ్డి గురువులందరికీ, విద్యార్థిని, విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
ఆదివారం | డిసెంబర్ 24, 2023 | www.navatelangana.com

పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-సంతోష్ నగర్

నారాయణ ఈ టెక్నో పాఠశాలలో క్రిస్ మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు మేరిమాత, దేవదూతలు, శాంతక్లాస్, గొర్రెల కాపరి వేషధారణలో వచ్చి ఆట పాటలతో ఎంతో ఉత్సాహంగా పాల్గొని క్రీస్తు జననం చరిత్రను తెలుసుకున్నారు, ఉపాధ్యాయుల సిబ్బంది విద్యార్థులు కలిసి వేడుకలను విజయ వంతం చేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రోహిణి, ఏజీఎం మెంబర్, ఏడీ మల్లేష్, వైస్ ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, బిందు, ఏవో గీత, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రీ లోక్ అదాలత్‌లో 250 కేసులు పరిష్కారం



నవతెలంగాణ-హాయత్ నగర్

రాజీ కాదలచిన కేసుల్లో అవకాశం అన్నప్పుడు సద్వినియోగం చేసుకుని రాజీ పడితే సమయం,డబ్బు ఆదా అవుతుందని హాయత్ నగర్ కోర్ట్ 14వ అదనపు జడ్జి సల్మా ఫాతిమా,7వ అదనపు జడ్జి సంకేత్ మిత్రలు సూచించారు.శనివారం హాయత్ నగర్ లోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రీ లోక్ అదాలత్ లో హాయత్ నగర్,వనస్థలిపురం,అబ్దుల్లా పూర్ మెట్ పోలీస్ స్టేషన్‌ల పరిధీలలో మొత్తం 250 కేసులు రాజీ అయ్యాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌బీనగర్ జోన్ డీసీపీ సాయి శ్రీ,అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు,ఏపీపీ అరుణోదయ కుమార్,నూతన్,బార్ అధ్యక్షుడు వేణుగోపాల్, వనస్థలిపురం, హాయత్ నగర్, అబ్దుల్లా పూర్ మెట్ ఇన్‌స్పెక్టర్‌లు జలెందర్ రెడ్డి,వెంకటేశ్వర్లు, మన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్సైగా ఎంపికైన నవీన్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ - చైతన్యపురి

ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల వెలువడిన పోలీస్ ఫలితాలలో నందు ఆర్మీ అకాడమీలో ఈవెంట్స్‌లో శిక్షణ తీసుకున్న నవీన్ ఎస్సైగా ఎంపికైన నేపథ్యంలో శనివారం నందు ఆర్మీ అకాడమీ చైర్మెన్ నందులాల్ నాయక్ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నందులాల్ నాయక్ మాట్లాడుతూ నందు ఆర్మీ ఫిజికల్ అకాడమీ తెలంగాణ రాష్ట్రంలోనే కాదు ఆంధ్రప్రదేశ్‌లో కూడా అద్భుతమైన రిజల్ట్ సాధించిందన్నారు. 15 మంది విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉద్యోగాలు సాధించారని తెలిపారు.నందు ఆర్మీ అకాడమీ ఒక ప్రణాళికతో విద్యార్థుల లక్ష్యం వైపు సాధన చేయిస్తూ ముందుకు వెళుతున్నదని తెలిపారు. ఖాకీ డ్రెస్ వేసుకోవాలంటే చదువు ఒక్కటే కాదు గ్రౌండ్ శిక్షణ కూడా అవసరం అన్నారు. రాబోయే నోటిఫికేషన్ దష్టిలో పెట్టుకొని నందు ఆర్మీ అకాడమీ ఎల్లప్పుడూ ముందుంటుందని, విద్యార్థులను మంచి ఉద్యోగం మార్గంలో నడిపించే విధంగా ప్రయత్నం చేస్తుందని తెలిపారు.



అక్షరలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ లోనీ సాగర్ రింగ్ రోడ్ సమీపంలో గల అక్షర పాఠశాలలో క్రిస్మస్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో క్రిస్మస్ ట్రీ , వివిధ క్రీస్తు చరిత్ర పటాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయిని రమణి వారణాసి మాట్లాడుతూ క్రీస్తు రాకడ ప్రపంచానికి ఒక చక్కని శాంతి సందేశం కలిగించిందని, ఏసుక్రీస్తు జన్మించిన రోజును క్రిస్మస్‌గా జరుపుకుంటామని, ఆయన బోధించిన అనేక ఆధ్యాత్మిక విలువలు సమాజానికి మేలుని చేకూరుస్తాయని వివరించారు. తదనంతరం విద్యార్థులతో అనేక రకాల క్రీస్తు జననం, బెత్లహేము రాజ్య వ్యవస్థ వంటి నాటికలను ప్రదర్శింపజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందంతో పాటు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో కార్పొరేటర్ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నాగోల్.



వైకుంఠ ఏకాదశి సందర్భంగా శనివారం నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేంద్ర నాథ్ యాదవ్ డివిజన్ లోని వెంకటేశ్వర ఆలయాన్నివ్ సీతా రామ చంద్ర స్వామి ఆలయాన్ని సందర్శించి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి అని ఈ రోజు మహావిష్ణువు గరుడ వాహనంపై అధిష్టించి మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి దర్శనమిచ్చారని భక్తుల విశ్వాసమని తెలిపారు. అందుకే ఇది ముక్కోటి ఏకాదశిగా ప్రాచుర్యం పొందిందన్నారు. అందుకే వైష్ణవాలయాల్లో ఉత్తరద్వార దర్శనం విధానం అమలు చేస్తారని పేర్కొన్నారు.

అల్మాస్ గూడలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్ గూడ గ్రామంలోని శ్రీ కష్ణ దేవాలయంలో శనివారం సి.వై అర్.కాలనీ అధ్యక్షులు,దేవాలయ కమిటీ చైర్మెన్ దగ్గుల కష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా దగ్గుల కష్ణారెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతీ ఒక్కరు భక్తి భావం దైవ చింతన కలిగి ఉన్నపుడే భక్తుల కోరికలు నెరవేరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి,రవీందర్, కష్ణ మూర్తి, మహిళా నాయకులు లక్ష్మి కల్యాణి,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఉప్పల శ్రీనివాస్ గుప్త దంపతులు

నవతెలంగాణ-నాగోల్

ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని నాగోల్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్ర పర్యాటక అభివద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త సతీ సమేతంగా సందర్శించి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు సుఖ సంతోషాలతో వ్యాపార పరంగా ఉద్యోగ పరంగా అందరూ బాగుండాలని కోరుకున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ నాయకుడు అనంతుల రాజ రెడ్డి , వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మెన్ వంశీ పాల్గొన్నారు. వేద పండితులు ఉప్పల శ్రీనివాస్ గుప్త దంపతులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందించారు.



ఆలయాలను సందర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఎల్బీనగర్

ముక్కోటి ఏకాదశి సందర్భంగా శనివారం ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తన సతీమణి కమల సుధీర్ రెడ్డితో కలసి కుటుంబ సమేతంగా గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని గడ్డిఅన్నావర క్షేత్ర శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం, శ్రీకోదండరాంనగర్ శ్రీ అలర్ మేల్ మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, బిచేనేపల్లి వెంకటేశ్వర రావు, ఆలయ ప్రతినిధులు ఊర నర్సింహ గుప్తా, మార్గం రమేష్,వక్కాలంక శ్రీనివాసరావు, బిచేనేపల్లి లక్ష్మీ నరసింహ రావు, వెంకటేశ్వర్లు, రామేశ్వర్, సూర్యనారాయణ రెడ్డి,జగన్ మోహన్ రెడ్డి,వరద చార్యులు,రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప స్వామి పూజలో ఎమ్మెల్యే..

నవతెలంగాణ-బడంగ్ పేట్

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ గ్రామంలో శనివారం సుధాకర్ అయ్యప్ప నిర్వహించిన అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కో ఆప్షన్ సభ్యులు మర్రి జగన్ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీసి సెల్ అధ్యక్షులు కే.జంగయ్య, స్థానిక నాయకులు, కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



మాజీ ప్రధాని పీవీ వర్ధంతి

నవతెలంగాణ-సంతోష్ నగర్

భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 19వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ ఓల్డ్ మలక్ పేట్ డివిజన్ మాజీ అధ్యక్షులు కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పీవీ ఘాట్ వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప నాయకుడు పి వీ నరసింహారావు అని కొనియాడారు. పీవీకి దేశం పట్ల, ప్రజల పట్ల భక్తిని పలుసార్లు నిరూపించుకుని, బహుభాషా కోవిదుడుగా పేరుగాంచిన ఆయన అడుగుజాడల్లో నేటి యువత ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ ఓబీసీ వైస్ చైర్మెన్ చౌకి రవికుమార్, కాంగ్రెస్ నాయకులు రాజేందర్ యాదవ్, నర్సింగరావు, ప్రకాష్ పండిత్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
ఆదివారం | డిసెంబర్ 24, 2023 | www.navatelangana.com

నారాయణ ఈ- టెక్నో పాఠశాలలో రైతు దినోత్సవం



నవతెలంగాణ-సంతోష్ నగర్

చంపాపేట నారాయణ ఈ- టెక్నో పాఠశాలలో శనివారం రైతు దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు చాలా ఉత్సాహంగా రైతుల వేషధారణలో వచ్చి వ్యవసాయ ప్రాముఖ్యతను రైతుల కష్టాలు, విలువ గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రైతుల గురించి వారి త్యాగం గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రోహిణి, మహేష్, వైస్ ప్రిన్సిపాల్ భార్యలక్ష్మి చిందు, గీత, విద్యార్థులు, ఉపాధ్యాయుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన హైదరాబాద్ టీజీవో నాయకులు

నవతెలంగాణ-సిటీబ్యూరో



హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని టీజీవో హైదరాబాద్ జిల్లా సంఘం అధ్యక్షుడు ఎం.బి. కృష్ణ యాదవ్, కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ఇతర నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. సురేందర్ (జేడీ సీపీఓ), భాను ప్రసాద్ (ఏడీ), వెంకట్ (డీఎంహెచ్ఓ), శ్రీనివాస్, రమేష్ గుప్తా (డీఎస్ఓ'ఎస్) తదితరులు పాల్గొన్నారు.

సీబీఎఫ్‌సీ అడ్వైజరీ ప్యానెల్ మెంబర్‌గా అక్కల సుధాకర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మంచిర్యాల జిల్లాకు చెందిన అక్కల సుధాకర్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ అడ్వైజరీ ప్యానెల్ మెంబర్ గా నియామకం అయ్యారు. హైదరాబాద్ రీజియన్‌లోని సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేయబడిన ఈ నియామక పత్రాన్ని అక్కల సుధాకర్ అందుకున్నారు. రెండు సంవత్సరాల కాలం పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారని ఆ నియామక పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అక్కల సుధాకర్‌ను పలువురు ప్రముఖులు, బంధు మిత్రులు, జర్నలిస్టులు, హైదరాబాద్ తెలంగాణ ఫిలిం ఛాంబర్ కమిటీ సభ్యులు అభినందించారు.

ఎల్ఐసీ ఏఓఐ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ ఏఓఐ) ఆవిర్భవించి 20 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బ్రాంచీలలో ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎల్ఐసీ ఏఓఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు కుమార్ మాట్లాడుతూ ఈ 20 ఏండ్లలో అనేకమైన ఏజెంట్ల హక్కులను సాధించుకున్నామని, అపరిష్కృతంగా ఉన్న మరెన్నో హక్కులపై నిరంతరం పోరాటాలు కొనసాగిస్తున్న దేశవాప్త ఎల్ఐసీ ఏజెంట్ల ఏకైక యూనియన్ ఎల్ఐసీ ఏఓఐ అన్నారు. ఎల్ఐసీ రక్షణ కోసం, కేంద్రం అవలంభిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఐఆర్‌డీఏఐ ధర్నాను విజయవంతంగా నిర్వహించినట్టు తెలిపారు. ఏజెంట్ల హక్కుల కోసం అన్ని జోనల్ ఆఫీసుల ముందు దేశవ్యాప్త ధర్నాలను ఐక్యపోరాటాల ద్వారా నిర్వహించినట్టు చెప్పారు. ముమ్ముందు కూడా సేవ్ ఎల్ఐసీ, ప్రొటెక్ట్ ఏజెంట్స్‌లో అనే నినాదంతో మరోసారి ఎల్ఐసీ రక్షణ కోసం పునరంకితమవుతామని ఏజెంట్లకు, ఉద్యోగులకు, పాలసీదారులకు ఎల్ఐసీ ఏఓఐ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌వీఎన్ రెడ్డి, కార్య నిర్వాహక అధ్యక్షురాలు టి. నాగరత్నమ్మ, కోశాధికారి కే. రామనరసయ్య, సీఐటీయూ నాయకులు , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, అన్ని డివిజన్ల నాయకులు, ఏజెంట్ మిత్రులు పాల్గొన్నారు.



దశమి గ్రాండ్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - హస్తినాపురం

వినియోగదారుల అభిరుచి మేరకు నాణ్యమైన ఫుడ్ ఐటమ్స్‌ను అందిస్తే హొటల్ వ్యాపారంలో సక్సెస్ సాధించవచ్చని ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని జెడ్.పి రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన దశమి గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపార రంగంలో ఎదగాలంటే దడ సంకల్పంతో ఉంటూ తోటి వారికి ఉపాధి కల్పించే విధంగా ఉండాలన్నారు .వినియోగ దారులకు తక్కువ ధరలో నాణ్యమైన ఆహారాన్ని అందించే విధంగా ఉండాలని, వ్యాపార రంగంలో రాణించాలని నిర్వాహకులు మర్రి సురేష్ రెడ్డికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. డివిజన్ మాజీ కార్పొరేటర్ రమావత్ పద్మ శ్రీనివాస్ నాయక్,డివిజన్ అధ్యక్షుడు ఆందోజ్ సత్యం చారి, సరస్వతి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేఘా రెడ్డి, రఘుమా రెడ్డిలతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.



అట్టహాసంగా సాంప్రదాయ కేక్ మిక్స్ వేడుక

నవతెలంగాన-సీటీబ్యూరో

ఆపిల్ హెూమ్ రియల్ నీడ్ ఇండియా ఫౌండేషన్ ఇటీవల నార్సింగిలోని ఓం కన్వెన్షన్ లాన్స్‌లో రెండు రోజుల (22, 23) క్రిస్మస్ కార్నివాల్, మిక్స్, మింగిల్ ఈవెంట్‌ను నిర్వహించింది. సెలబ్రిటీ మీట్ అండ్ గ్రీట్, సాంప్రదాయ కేక్ మిక్స్ వేడుక ఘనంగా నిర్వహించారు. సత్యం రాజేష్, శుభలేఖ సుధాకర్, కోన వెంకట్, బీవీఎస్ రవి, వేగశ్రీ జ్యువెలర్స్ స్పందన తదితరులు పాల్గొన్నారు. యాపిల్ హెూమ్ రియల్ నీడ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నీలిమ ఆర్య రెండు లక్షల మంది ఆడపిల్లలకు ఇన్నర్‌వేర్‌లను అందించడానికి అంకితమైన మిషన్ భద్రతా మద్దతును పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. శుక్రవారం రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రారంభించిన క్రిస్మస్ కార్నివాల్ పలువురు ప్రముఖులు, గౌరవనీయ అతిథులు హాజరయ్యారు. ప్రారంభోత్సవంలో భాగంగా, సుమారు 100 మంది నిరుపేద బాలికలకు వారి మొదటి సెట్ ఇన్నర్‌వేర్‌ను అందించారు. శనివారం జరిగిన ఈవెంట్ అభిజీత్ దేశ్‌పాండే స్టాండ్-అప్ కామెడీ, మహిళా డిజె ఫ్లూజా, డిజె ఎన్ఎడి ప్రత్యక్ష ప్రదర్శనలు, న్యూయార్క్-ప్రేరేపిత క్రిస్మస్ గ్రామం, శాంతా క్లాజ్ ఫోటో బూత్, టాప్ బ్రాండ్‌ల షాపింగ్ స్టాల్స్, ఆకర్షణీయమైన ఆహారం, పానీయాల స్టాల్స్. సాంప్రదాయ కేక్ మిక్స్ వేడుకతో పాటు గ్రాండ్ డిన్నర్‌తో కార్నివాల్ ముగిసింది.

'మల్కాజిగిరి నుంచి పోటీ చేసేందుకు సిద్ధం'

నవతెలంగాణ-హయత్ నగర్



మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి పోటీ చేసేందుకు తాను సిద్ధం అని బీజేపీ అర్బన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి వెల్లడించారు. శనివారం ఎల్.బి నగర్‌లోని జిల్లా కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించి మాట్లాడారు. సుమారు 16 సంవత్సరాల నుంచి రాజకీయ క్షేత్రంలో ప్రజల తరుపున పోరాడుతున్నానని పేర్కొన్నారు. తాను 2019లో బీజేపీ పార్టీలో చేరానని.. పార్టీ అధిష్ఠానం ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నానని, తనకు అధిష్టానం జిల్లా అధ్యక్షుడి పదవి ఇచ్చిందన్నారు.2020లో జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ఎల్.బి నగర్‌లో 11 కు 11 కార్పొరేటర్లు కైవసం చేసు కున్నట్లు గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికలలో ఇతర పార్టీ వాళ్ల మద్యం, డబ్బుల ప్రలోభాలవలన ఓటమిపాలై నప్పటికీ,నైతికంగా గెలిచామ న్నారు. 2018 ఎన్నికలలో 8.81 శాతం ఉన్న బీజేపీ ఓటింగ్ శాతం 2023 లో 30.18 శాతానికి పెరిగిందన్నారు. జక్కిడి ప్రభాకర్ రెడ్డి, అంజన్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

బడి పిల్లల మధ్య 'బడే నా లోకం ' పుస్తకావిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

డా . సమ్మెట విజయ రచించిన బాలల నవల" బడే నా లోకం" ఆవిష్కరణ విభిన్నంగా బడి పిల్లల సమక్షంలో జరిగింది. బడి , పిల్లలు, ఉపాధ్యాయులు నేపథ్యంలో రచించిన రచన కనుక బడిపిల్లలకు పుస్తకావిష్కరణ గురించిన అవగాహన కలిగించాలనే సంకల్పంతో పుస్తకావిష్కరణ బడిలో నిర్వహించానని సమ్మెట విజయ వివరించారు.

పుస్తకావిష్కరణ కు ముఖ్య అతిథిగా డా. వి . ఆర్ .శర్మ ప్రముఖ బాల సాహితీ వేత్త, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, ఆత్మీయ అతిథి గా సమ్మెట ఉమాదేవి ప్రముఖ కథధారచయిత్రి , బాల సాహితీ వేత్త, విశ్రాంత ఉపాధ్యాయిని, నిమ్మగడ్డ కార్తీక్, ఎడిటర్ తపస్వి మనోహరం పబ్లికేషన్స్, డా. ఎం విజయ కుమార్ , గెజిటెడ్ హెడ్మాస్టర్, రైల్వే మిశ్రమోన్నత పాఠశాల, వినోదా , గెజిటెడ్ హెడ్మిస్ట్రెస్, రైల్వే మిశ్రమోన్నత పాఠశాల హాజరయ్యారు. పుస్తక పరిచయం పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు ఆకురాతి రామయ్య చేశారు. పుస్తకం, అతిథులు, పిల్లల సమక్షంలో ఆవిష్కరణ జరిగింది. పుస్తకాన్ని తనకు పాఠశాలలో పిల్లల మధ్య గడిపిన జీవితానికి జ్ఞాపికగా పిల్లలకు అంకితం ఇవ్వాలని నిర్ణయించుకుని రచయిత్రి డా . సమ్మెట విజయ పుస్తకాన్ని బాలబాలికలకు అంకితం ఇచ్చారు.

ప్రారంభోపన్యాసం చేసిన డా. ఎం విజయ కుమార్ 'మా బడిలో పనిచేస్తున్న విజయ నిరంతరం సాహితీ సేవ చేయడం మాకు తెలుసు. ఈ రోజు పిల్లలకు పుస్తకావిష్కరణ చూపిస్తూ మా అందరి మధ్య ఆవిష్కరణ జరుపుకోవాలని నిర్ణయించడం తెలుగు విభాగం ద్వారా చేసినందుకు విజయకు అభినందనలు. పాఠశాల తరపున శుభాభినందనలు' అన్నారు.

ముఖ్య అతిథి డా. వి. ఆర్ . శర్మ మాట్లాడుతూ పుస్తకావిష్కరణ అంటే ఏమిటో చక్కగా వివరించారు. పాఠశాలలో ఆవిష్కరణ చేయడం అది పిల్లలకు అంకితం చేయడం చాలా ఆనందదాయకం. మాట్లాడటం, చదవడం , అవగాహన అనేవి కథలు , రచనల వల్ల వస్తాయి కనుక పుస్తకాలు చదవాలి అని సూచించారు. పిల్లలతో మేకమై పాటలు పాడారు .

ఆత్మీయ అతిథి సమ్మెట ఉమాదేవి మాట్లాడుతూ సమ్మెట విజయ సాహితీ కృషిని వివరిం చారు. కుటుంబం, ఉద్యోగం, సాహిత్యం మూడింటిని సంభాలించుకుంటూ విజయ చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. వివిధ ప్రక్రియలను గురించి వివరించి మంచి పుస్తకాలు చదవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయునికి బడికి కొన్ని పుస్తకాలను ఇచ్చారు. తన గాత్రంతో పాట పాడి అందరినీ అలరించారు.

పుస్తక సమీక్ష పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు ఆకురాతి రామయ్య చేశారు. పుస్తకం అధ్యంతం తనకు అనిపించిన విషయాలను కులంకషంగా పరిశీలించి ఇచ్చిన సమీక్ష పలువురిని ఆకట్టుకుంది. పిల్లల మనస్తత్వాన్ని గమనించి కండ్లకు కట్టినట్లుగా వర్ణించారంటూ అనేక ఉదంతాలను ఉటంకించారు.

పుస్తక ఆవిష్కరణ బడి పిల్లలు అతిథుల మధ్య జరిగింది. పిల్లలకు అంకితమిచ్చి పాఠశాల స్కూల్ పీపుల్ లీడర్ నేహాకు, పదవ తరగతిలో తెలుగులో ప్రథమ స్థానంలో మార్కులు సంపాదించిన విద్యార్థులకు, ప్రథమ భాష తెలుగు చదువుతున్న కొంతమంది పిల్లలకు పుస్తకాలను ఇచ్చి పాఠశాల గ్రంథాలయానికి రెండు పుస్తకాలను రచయిత్రి డాక్టర్ సమ్మెట విజయ అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే వినోద్ కుమారి మాట్లాడుతూ 'మా విజయలో సాహితీ పిపాస ఎప్పుడు చూస్తాం ఈరోజు ఈ కార్యక్రమం మా అందరి మధ్య చేసుకోవాలన్న కోరిక మాకు ఆనందమే. మాకు పుస్తక సమీక్ష ఎలా జరుగుతుందో తెలిసింది.ఇందులో భాగస్వామ్యులం కావడం మాకెంతో గర్వకారణం' అన్నారు. కుటుంబం పక్షాన కోడలు డాక్టర్ శ్రీనిజ మాట్లాడుతూ 'అత్తమ్మ డాక్టర్ సమ్మెట విజయ నిత్యం సాహిత్యంతో మమేకమై ఎంతో సేవ చేశారు అటు కుటుంబం ఇటు పాఠశాల వైపు సాహిత్యంతో అనేక రంగాలలో ఎప్పుడూ కష్టపడి కృషిచేసి ఈ దశకు చేరుకున్నారు మరెన్నో పుస్తకాలు రాయాలి' అని తన అభిలాషని వ్యక్తం చేశారు. అనంతరం అతిథులకు చిరు సత్కారం జరిగింది. తర్వాత రచయిత్రి సమ్మెట విజయను పాఠశాల, కుటుంబ సభ్యులు సత్కరించారు. వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. మొత్తంగా పాఠశాల తెలుగు విభాగం తరఫున పిల్లలందరికీ పుస్తకావిష్కరణ అంటే ఏంటో తెలియ చెబుతూ సమ్మెట విజయ 'బడే నా లోకం' బాలల నవల పుస్తకావిష్కరణ సభ విజయవంతంగా ముగిసింది.